
ఆదివారం
గత వారంలో ప్రతి అంశంపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
16-9-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 229 పేజీలు: 12 వెల: 6.50

రివర్స్ టెండరింగ్ విధానం రద్దు 2లో
6 వందేభారత్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని 5లో

## ఎన్‌హెచ్‌లకు అనుసంధానంగా
# రాష్ట్రంలోని కీలక రోడ్లు
### రహదార్ల పనులపై నలుగురు ఉన్నతాధికారులతో కమిటీ: సిఎం చంద్రబాబు



**విజయవాడ సెప్టెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నూతన జాతీయరహదారులు,వాటికి కీలక అనుసంధానం చేస్తూ రాష్ట్రీయ రహదారులు నిర్మాణ పనులను ప్రణాళికయుతంగా నిర్వహిస్తున్నట్లు సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు."ఎక్స్" వేదికగా సిఎం చంద్రబాబు ఈ విషయాన్ని స్పష్టం చేసారు.రవాణా, వాణిజ్యరంగాల్లో ఎపిని అత్యంత శక్తివంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ఎయిర్ పోర్టులు, పోర్టులు,హర్భరుల నుంచి 30కుపైగా కీలక రహదారులను జాతీయరహదారులను అనుసంధానం చేయాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త జాతీయ రహదారుల నిర్మాణం విస్తరణ ప్రాజెక్టులు గతంలోనే మంజూరు చేసింది.

గత అయిదేళ్లలో నిర్దిష్ట వ్యవధిలో వీటని నిర్దిష్ట వ్యవధిలో పూర్తి చేయడంలో గత ప్రభుత్వం తీవ్ర అలసత్వాన్ని ప్రదర్శించిందనే అప్పట్లో కేంద్ర మంత్రులు సైతం అభియోగాలు చేసారు. భూసేకరణలో జాప్యం, అటవీ భూముల అంశాలు ఏపీ పట్టించుకోలేదు.పరిష్కరించడానికి సులువైన అవకాశాలున్న సమస్యలను సైతం నిర్లక్ష్యం చేసిందని సిఎం చంద్రబాబు అభియోగిం >>2

## నటి జత్వానీ కేసు
## ముగ్గురు ఐపిఎస్‌ల
# సస్పెన్షన్


కాంతి రాణా


పిఎస్ఆర్ ఆంజనేయులు


విశాల్ గున్ని

### రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం, మరికొందరిపై కూడా వేటుపడే అవకాశం

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 15,ప్రభాతవార్త:** ముంబాయి సినీ నటి కాదంబరి జత్వానీ కేసు కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో జత్వానీని వేధింపులకు గురి చేయడమే కాక,అన్యాయంగా ఇరికించారనే ఆరోపణలపై ముగ్గురు ఐపిఎస్ అధికారులు విశాల్‌గున్ని,విజయవాడ మాజీ సిపి క్రాంతి రాణా టాటా,ఇంటలిజెన్స్ మాజీ ఛీఫ్ పిఎస్ఆర్ ఆంజనేయులును సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వ 'పెద్ద'ల ఒత్తిడితో తనపై తప్పుడు కేసు నమోదుచేసి తనను,తన తల్లిదండ్రులను అరెస్ట్ చేసి మానసికంగా వేధించారని,వారిపై చర్యలు తీసుకోమని ముంబయి నటి జత్వానీ ప్రస్తుత విజయవాడ సిపికి ఫిర్యాదు చేసింది. దీనిపై ముగ్గురు ఐపిఎస్ అధికారుల ప్రమేయం ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ కావడంతో పై ముగ్గురిని సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో ఇప్పటికే గతంలో విజయవాడలో ఎసిపిగా పనిచేసిన హనుమంతరావు,సిఐ ఎం.సత్యన్నారాయణలుకూడ శనివారం సస్పెండ్‌కుగురైన విషయం విదితమే. వైఎస్సార్సీ హయాంలో ముంబయికి చెందిన ఒక పారిశ్రామికవేత్తతో కాదంబరి జత్వానికి మధ్య జరిగిన వివాదం పంచాయితీ ఎపిలోని వైఎస్సార్సీ కీలక నేత వద్దకు వచ్చింది. ఆ కీలకనేతకు సదరు పారిశ్రామికవేత్తతో ఉన్న సాన్నిహిత్యం కారణంగా అతనిని కాపాండేందుకు గాను పోలీస్ బాస్‌లను ఉపయోగించారు. పోలీసు అధికారులు జత్వానిపై అక్ర >>2

## 'ప్రకాశం'వద్ద సాగుతున్న
# బోట్ల తొలగింపు చర్యలు
### ఆరు రోజులుగా శ్రమిస్తున్నా కనిపించని పురోగతి


ఆదివారం ప్రకాశం బ్యారేజీ దగ్గర జరుగుతున్న బోట్ల తొలగింపు పనులు

**విజయవాడ సెప్టెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీ వద్ద ఆరో రోజు భారీ పడవల తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది. నిపుణులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అబ్బులు బృందం ఇనుప రోప్‌లు కట్టి పొక్లెయిన్‌తో బోట్లను లాగుతోంది. ఆరు రోజులుగా ప్రయత్నిస్తున్నా బోటు 20 మీటర్లు మాత్రమే కదిలింది. అవి ఇసుకలో ఇరుక్కుపోవడంతో తొలగింపు ప్రక్రియ సంక్లిష్టంగా మారింది. నూతన ఇంజినీరింగ్ పద్ధతుల్లో బోట్లు తొలిగించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.ఈ బోట్లు తొలిగించే క్రమంలో వెల్డర్లు అత్యంత సాహసోపేతంగా పనులు నిర్వహిస్తున్నారు.బోట్లు బరువు టన్నులుగా ఉండటం, నిర్మాణానికి వినియోగించిన స్టీల్ గట్టి సామర్ధ్యం కలిగిందని ఇరిగేషన్ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు.ఈ నేపథ్యంలో బోట్లు తొలిగింపు పనులు కొనసాగుతున్నాయి.ఇంజినీరింగ్ టెక్నిక్‌ల్లో పడవలను తొలిగించే పని సాగిస్తునే, పడవలు తొలిగింపులో నిష్ణాతులైన అబ్బులు టీమ్‌ను ఇక్కడకు పిలిపించే అవకాశం ఉంది.ఇక ఇటీవల ప్రకాశం బ్యారేజీ వద్ద వరదకు ఎగువ నుంచి పడవలు కొట్టుకు వచ్చాయి. అవి 67,68, 69 గేట్లను ఢీకొట్టాయి. దీంతో రెండు గేట్లు దెబ్బతిన్నాయి. రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాలు చేసేందుకు ఉద్దేశపూర్వకంగా వైకాంగ్రెస్ నాయకులు చేశారనే అనుమానాలను పలువురు మంత్రులు వ్యక్తం చేశారు. పోలీసులు ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు.

## 30 రైల్వే స్టేషన్లకు
# ఎన్ఎస్‌జి హోదాలు
### ప్రథమ స్థానంలో విశాఖ, విజయవాడ




### గూంటూరు, తిరుపతి, రేణిగుంట, రాజమండ్రి రెండో స్థానం
### మూడవ మెట్టుపై 24 స్టేషన్లు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయాలంటే ఆయా స్టేషన్లు ఆర్జించిన ఆదాయం మేరకే రైల్వే స్టేషన్ల అభివృద్ధి ఆధారపడి ఉంటుందని రైల్వే వర్గాలు తెలిపాయి. రైల్వే స్టేషన్ల అభివృద్ధి నుంచి ఆయా ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల ద్వారా ఆర్జించిన వార్షిక ఆదాయాన్ని పరిగణలోకి తీసుకుని నాన్ సబర్బన్ గ్రూప్ (ఎన్ఎస్‌జి) హోదాలను రైల్వే బోర్డు ప్రకటించింది. జాతీయ స్థాయిలో రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేసేందుకు రైల్వే శాఖ 2017-18 ఆర్థిక సంవత్సరం నుంచి నూతన విధానాన్ని ప్రవేశపెట్టింది. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఆదాయాన్ని సమీక్షించి, ఆర్జించిన ఆదాయ ప్రాతిపదికన నాన్-సబర్బన్ గ్రూప్ (ఎన్ఎస్‌జి), సబర్బన్ గ్రూప్ (ఎస్‌జి), హోల్డింగ్ గ్రూప్ (హెచ్‌జి) వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. ఈ నూతన సంస్కరణల ప్రధాన ఉద్దేశం రెవెన్యూ ఆదాయం ఆధారంగా రైల్వే స్టేషన్‌లను అభివృద్ధి చేయడం, రిజర్వేషన్, జనరల్ కేటగిరి తరగతుల్లో ప్రయాణించే, ప్రయాణికుల ద్వారా ఆర్జించిన ఆదాయంతో, నిర్ధారించిన హోదాల ప్రాతిపదికన ప్రయాణికుల అవసరాల మేరకు సౌకర్యాలను, మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యం. గత 2023-24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో ప్రయాణికులను వారివారి గమ్యస్థానాలకు చేర్చడం రిజర్వేషన్, అన్-రిజర్వ్ (పిఆర్ఎస్, యుటిఎస్) ద్వారా ఆర్జించిన వార్షిక రెవెన్యూ ఆదాయం మేరకు విశాఖపట్నం రైల్వే స్టేషన్ ఎన్ఎస్‌జి గ్రూప్‌లో ప్రథమ శ్రేణిని కైవసం చేసుకోగా, శ్రీకాళహస్తి చివరి స్థానంలో ఉంది. రాష్ట్రంలో ఎన్ఎస్‌జి ప్రథమ శ్రేణి హోదాలను పొందిన రైల్వే స్టేషన్‌లుగా విశాఖపట్నం, విజయవాడలు కాగా, ద్వితీయ శ్రేణిలో తిరుపతి, రాజమండ్రి, రేణిగుంట, గుంటూరు రైల్వే స్టేషన్‌లు, తృతీయ శ్రేణిలో నెల్లూరు, సామర్లకోట, ఒంగోలు, విజయనగరం, కాకినాడ, గుంతకల్లు, గూడూరు, భీమవరం టౌన్, అనంతపురం, కడప, తెనాలి, శ్రీకాకుళం, ఏలూరు, పలాస, కర్నూలుసిటీ, మంత్రాలయం, గుడివాడ, అనకాపల్లి, తాడేపల్లి గూడెం, ధర్మవరం, చీరాల, నర్సాపూర్, తుని, శ్రీకాళహస్తి మొత్తం 24 రైల్వే స్టేషన్‌లు ఎన్ఎస్‌జి తృతీయ శ్రేణిలో నిలిచాయి.

## ఇచ్ఛాపురం నుండి ముంబాయికి తరలిస్తున్న
# గంజాయి పట్టివేత
### ముగ్గురు అరెస్ట్

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** ఇచ్ఛాపురం నుంచి ముంబయికి గంజాయిని తరలిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు శ్రీకాకుళం జిల్లా క్రైం ఎఎస్‌పి పాత్రుని శ్రీనివాసరావు చెప్పారు. ఆయన ఆదివారం ఇచ్ఛాపురం సర్కిల్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గంజాం జిల్లా మోహన బ్లాక్ నుంచి గంజాయిని తరలిస్తున్న రేష్మనాయక్, సుమతి నాయక్, గజేంద్రనాయక్ అనే ముగ్గురిని రైల్వేస్టేషన్ వద్ద అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వీరి వద్ద రెండు బ్యాగులు, రెండు సూట్‌కేసులలో 32 కిలోల గంజాయిని సీజ్ చేశామని చెప్పారు. బరంపురం, కాశీబుగ్గ ఆర్‌పిఎఫ్, జిఆర్‌పిఎఫ్ స్టేషన్లు ఉండడంతో ఇచ్ఛాపురం, సోంపేటలను అనువుగా ఎంచుకుని రైళ్లలో గంజాయిని తరలిస్తున్నారని, కిలోకు వెయ్యి రూపాయలు తీసుకుని ముంబాయిలో చేరుస్తారని చెప్పారు. పురుషోత్తపురం వద్ద చెక్‌పోస్టు ఏర్పాటు చేసి గంజాయిపై పూర్తి నిఘా ఉంచుతున్నట్లు చెప్పారు. సమావేశంలో సిఐ ఎం.చిన్నంనాయుడు, టౌన్ ఎస్సై చిన్నంనాయుడు పాల్గొన్నారు.

# వారికి కొత్త ఇళ్లు
### వరదల్లో నష్టపోయిన వారికి ప్రభుత్వ సాయం: మంత్రి నారాయణ

**విజయవాడ,సెప్టెంబరు 15,ప్రభాతవార్త ప్రతినిధి:** వరదల్లో నష్టపోయిన వారికి సాయం చేసేందుకు ఎపి ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం ఏర్పాట్లు కూడా చేస్తోందని మంత్రి పి.నారాయణ తెలిపారు. వరదల కారణంగా నష్టపోయిన వారికి ఈ నెల 17 తరువాత సాయం అందించనుంది. ఇప్పటికే వరద నష్టంపై సిఎం చంద్రబాబు మంత్రులు అధికారులతో పలు దఫాలుగా సమీక్షించారు.ఆయన ఆదేశాల మేరకు ఈ నెల17నాటికి నివేదికలు సిద్ధమవుతాయి.తరువాత బాధితులకు సాయం అందిస్తారు., సిఎం చంద్రబాబు. ఇప్పటివరకు లక్ష ఇళ్లలో నష్టం జరిగినట్లు అంచనా వేసింది ప్రభుత్వం. ఇళ్లు దెబ్బతిన్న వారికి కొత్త ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక వరదల వల్ల 2 లక్షల 15 వేల హెక్టార్లలో వ్యవసాయ,ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని అంచనా >>2



పాకాల రైల్వే స్టేషన్‌లో ఇటీవల పర్యటించిన రైల్వే ఉన్నతాధికారుల బృందం

## పాకాల కు రైల్వే
# కోచింగ్ డిపో మంజూరు
### వీల్స్ తయారీ కేంద్రంగా కూడా అవకాశం
### అభివృద్ధి పనులకు నివేదికలు మంజూరు చేయాలని రైల్వే బోర్డ్ ఆదేశం

**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని చిత్తూరు జిల్లా పాకాల రైల్వే జంక్షన్ కేంద్రానికి మహర్ధశ పట్టనుంది. రైల్వే బోర్డు పాకాలలో రైల్వే కోచింగ్ డిపోతో పాటు రైలు వీల్స్ కేంద్రం కూడ ఏర్పాటుచేయనుంది. పాకాలలో కొత్తగా మంజూరైన కేంద్రంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నివేదికలు పంపాలని కేంద్ర రైల్వే బోర్డు ఆదేశించింది. రైల్వే బోర్డు ఆదేశాల మేరకు గుంతకల్ సీనియర్ డిఎంఇ ముఖేష్ కుమార్ నగర్ ఆదివారం వివిధ అభివృద్ధి పనలకు సంబంధించి అంచనాలు రూపొందించి ప్రణాళిక రచించారు. పాకాలలో అభివృద్ధి పనులకు సంబంధించి రైల్వే బోర్డు మార్గదర్శక సూత్రాల మేరకు రైల్వే కోచింగ్ డిపో ఏర్పాటుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నివేదికలు రూపొందించే పనిలో రైల్వే అధికారులు నిమగ్నం అయ్యారు.
తాజాగా గుంతకల్ సీనియర్ డిఎంఇ ఆదేశాలను పరిశీలిస్తే పాకాలలో 8 >>2

## తెలంగాణలో ట్రాఫిక్
# వలంటీర్లుగా ట్రాన్స్‌జెండర్లు!

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివార్లలో ట్రాఫిక్ విభాగంలో వాలింటర్లుగా పనిచేసేందుకు ట్రాన్స్ జెండర్లను ఎంపిక చేయాలని సిఎం రే వంత్ రెడ్డి ఆదేశించడంతో దీనికి సంబంధించిన కసరత్తులను పోలీసు అధికారులు చేబట్టారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధుల్లో ట్రాఫిక్ వాలింటర్లుగా ప నిచేసేందుకు ఆసక్తి వున్న ట్రాన్స్‌జెండర్ల వివరాలను సేకరించే పనిలో పోలీసు అధికారులు నిమగ్నమయ్యారు. వాస్తవానికి సర్కారు గణాంకాల ప్రకారం రాష్ట్రంలో మూడు వేల మంది వరకు ట్రాన్స్‌జెండర్లు వున్నారు. ఇందులో వెయ్యి మంది వరకు జంట నగరాలు, శివార్లలో వున్నారని అంచనా. ట్రాన్స్‌జెండర్ల సమస్యలపై గత ంలో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోలీసు అధికారులు ఓ సమావేశం నిర్వహించారు. సజ్జన్నార్ కమిషనర్‌గా వున్న సమయంలో సైబరాబాద్ కమిషనరేట్ కారా ్యలయంలో ఈ సమావేశం జరిగింది. ట్రాన్స్‌జెండర్ల సమస్యలను అడిగి తెలుసుకుని, అందులో చట్టపరంగా పరిష్కరించే వాటిపై అప్పట్లో పోలీసులు దృష్టి సారించా రు. రాష్ట్ర పోలీసు విభాగాల్లో ట్రాన్స్‌జెండర్ల సమస్యలపై జరిగిన మొదటి చివరి అధికారిక సమావేశం కూడా ఇదే కావడం గమనార్హం. కొనిచోట్ల పోలీసు స్టేషన్ల పరి ధుల్లో కొందరు ఇన్‌స్పెక్టర్లు ట్రాన్స్‌జెండర్ల మధ్య తలెత్తిన గొడవలను పరిష్కరించిన ఘటనలు గతంలో జరిగాయి. ట్రాన్స్‌జెండర్లు పరస్పరం గొడవలకు దిగిన సందరా ్భలలో ఒకరిపై మరొకరు పోలీసు స్టేషన్లలో కేసులు పెట్టుకున్నపుడు వీటిని ఆయా స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు పరిష్కరించిన ఉదంతాలూ వున్నాయి. అయితే ట్రాన్స్‌జెండర్ల స మస్యలపై పోలీసు శాఖ రాష్ట్ర స్థాయిలో సమావేశాలు నిర్వహించిన దాఖలాలు మాత్రం లేవు. అయితే ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ వాలింటర్లుగా నియమించాలని సాక్షాత్ సిఎం ఆదేశించడంతో పోలీసు అధికారులు తొలిసారిగా ఆయా ప్రాంతాల పోలీసుల సహకారంతో వీరి వివరాలను సేకరించసాగారు.
కొన్నిచోట్ల ట్రాన్స్‌జెండర్ల యూనియన్లు వున్నట్లు చెబుతుండడంతో వాటి గురించి కూడా పోలీసులు ఆరా తీయసాగారు. వీరి వివరాలు సేకరించిన తరువాత అందులో ట్రాఫిక్ వాలింటర్లుగా పనిచేసేం దుకు ఆసక్తి కలిగిన వారిని ఎంపిక చేయాలని పోలీసు అధికారులు భావిస్తున్నారు. అనంతరం వీరికి పది లేదా 15 రోజుల పాటు గోషామహల్‌లోని ట్రాఫిక్ శిక్షణా కళాశాలలో ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి శిక్షణ ఇచ్చి ఆ తరువాత ఆయా ప్రాంతాలలోని ట్రాఫిక్ పోలీసులు, హోంగార్డులతో పాటు విధులు నిర్వహించేలా పోలీసు అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. దీంతో పాటు వీరికి ఇచ్చే యూనీఫాం గురించి కూడా నిపుణులతో అధికారులు చర్చిస్తున్నారు. ఇదంతా జరిగేందుకు వారం పది రోజుల సమయం తీసుకునే అవకాశాలున్నాయి. ఆ తరువాత ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ వాలింటర్లుగా నియమించే అంశం ఓ కొలిక్కి వచ్చే వీలుంది.

## సికింద్రాబాద్-నాగపూర్
# వందేభారత్ నేటి నుంచి
### వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని మోడీ



**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** భారతీయ రైల్వేకే ప్రతిష్టాత్మకమైన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సేవలు ఏరోజుకారోజు వివిధ ప్రాంతాలకు విస్తరిస్తున్నాయి. తాజాగా నాగ్‌పూర్-సికింద్రాబాద్ - నాగ్‌పూర్‌ల మధ్య తిరిగే వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేడు అహ్మదాబాద్ నుంచి జరిగే కార్యక్ర మంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగే కార్య క్రమం ద్వారా ప్రారంభించనున్నారు. రెగ్యులర్ సర్వీసులను ఈ నెల 19 నుంచి ప్రారంభం అవుతాయని సంబంధిత ఉన్నతాధికారులు తెలిపారు.
ఈ రైలు నాగ్‌పూర్, సికింద్రాబాద్ మధ్య 585 కిలోమీటర్ల దూరాన్ని 7 గంటల 15 నిమిషాల్లో చేరుకుంటుంది. ఈ రైలులో 2 ఎగ్జిక్యూటివ్ క్లాస్ బోగీలు, 18 చైర్ క ఆర్ బోగీలు ఉండగా మొత్తం 1440 సీట్లు ఉంటాయి.
ఈ రైలులో ప్రయాణికులు నాగ్‌పూర్, బల్హార్షా, ఇతర పట్టణాల నుంచి సికింద్రాబాద్ చేరుకోవడానికి పగటిపూట ప్రయాణించేందుకు అనుకూలంగా ఉంటుందని రైల్వే వర్గాలు అంటున్నాయి. నాగ్‌పూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 20101 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ నాగ్‌పూర్ నుంచి ఉదయం 5:00 గంటలకు బయల్దేరి, సేవాగ్రామ్ 5:43/45, చంద్రాపూర్ 7:03/05, బల్హార్షా 7:20/25, రామగుండం 9:08/10, ఖాజీపేట్ 10:04/06, సికింద్రాబాద్‌కు మధ్యాహ్నం 12:15 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి నాగ్‌పూర్ వెళ్లే నెంబర్ 20102 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాద్ నుంచి మధ్యాహ్నం 1:00 గంటలకు బయల్దేరి, ఖాజీపేట 2:28/30, రామగుండం 3:23/25, బల్హార్షా సాయంత్రం 5:25/30, చంద్రాపూర్ 5:40/42, సేవగ్రామ్ 7:13/15, నాగ్‌పూర్‌కు రాత్రి 8:20 గంటలకు చేరు కుంటుంది.

## భూమిని ఢీకొట్టనున్న భారీ గ్రహశకలం

**బెంగళూరు, సెప్టెంబరు 15:** భూమిదిశగా భారీ గ్రహశకలం దూసుకువస్తోందని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రకటించింది. అపోఫిస్ అనే ఆస్టరాయిడ్ 2029 ఏప్రిల్ 13న భూమికి అతి సమీపంగా రావచ్చని ఇస్రో వెల్లడించింది. అపోఫిస్ అనేది ఈజిప్టు దేవుడిపేరు. భూమికి అతిసమీపంగా వచ్చే గ్రహశకలాల్లో ఇదికూడా ఒకటి ఈఆస్టరాయిడ్ గమనాన్ని ప్లానెటరీ డిఫెన్స్ అనే కొత్త వ్యవస్థ ద్వారా ఇస్రో పర్యవేక్షణ చేస్తోంది. అంతరిక్ష వస్తువులనుంచి భూమినిరక్షించడమే దీనిలక్ష్యం. గ్రహశకలాలు వంటి పలు అంతరిక్ష వస్తువుల నుంచి భూమికి ముప్పు పొంచిఉందని ఖగోళ శాస్త్రవేత్తలు ఆందోళన చెందుతున్నారు. పెద్దగ్రహశకలం దాడి మానవాళి అస్తిత్వానికి ముప్పు. ఇస్రో ఆముప్పు పరంగా అప్రమత్తంగా ఉంది. మా నెట్‌వర్క్‌ఫర్ స్పేస్ ఆబ్జెక్ట్స్ ట్రాకింగ్ అండ్ అనాలిసిస్ (నేత్ర) అపోఫిస్‌ను అతిసమీపంనుంచి పర్యవేక్షిస్తోందని మానవ నివాసానికి భూమి ఒకటే ఉందని, భవిష్యత్తులో వచ్చే ఇతర ముప్పులనివారణకు అన్ని దేశాలతో కలిసి భారత్ సహకరిస్తుందని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ ఎస్ సోమనాథ్ అన్నారు. అపోఫిస్ గ్రహశకలాన్ని మొదటిసారి 2004లో గుర్తించిన ఖగోళ శాస్త్రవేత్తలు భూమికి సమీపంగా వస్తుందని అంచనావేసారు. అప్పటి నుంచే ఈ శకలం గమనం పరిశీలిస్తున్నారు. 2029 ఏప్రిల్ 13న భూమికి దగ్గరగా ప్రయాణిస్తుందని, తిరిగి 2036లో రానున్నదని అంచనా.

## చేతబడి అనుమానంతో
# ఐదుగురి దారుణ హత్య

**చింతూరు సెప్టెంబరు15 ప్రభాతవార్త:** సభ్యసమాజం తలదించుకునే అత్యంత పాశావిక ఘటన ఎపి సరిహద్దుల్లోని ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో సుకుమా జిల్లా కుంట పోలీసు స్టేషన్ పరిధిలోని ఇట్కాల్ గ్రామములో చోటుచేసుకుంది.ఆ గ్రామానికి చెందిన మోసం లచ్చ ఆ గ్రామములో చిన్నచిన్న భూత వైద్యాలు చేస్తూ జీవిస్తున్నాడు.
గ్రామంలో ఇటివల చిన్నారులు అనారోగ్యంతో మృతి చెందటం,కొందరు ఆర్థికంగా నష్టపోవటం వంటి ఘటనలు చోటుచేసుకున్నట్టు సమాచారం.ఈ నేపథ్యంలో ఈఘటనలు జరగటానికి లచ్చ కుటుంబం మంత్రాలే కారణమన్న నేపంతో గుమిగూడిన గ్రామస్తులు ఆ కుటుంబంపై కర్రలు ,రాడ్‌లతో ఏకపక్షంగా దాడిచేసి చితకొట్టి హతమార్చారు.గ్రామస్తుల దాడిలో మోసం కన్న (60),బుచ్చ34,మోసం బిరి 43, అర్జో32, కరక లచ్చి43లు ప్రాణాలు కోల్పోయానరు. అనంతరం గ్రామస్తులంతాకలిసి మంత్రాలు చేస్తున్నారన్న అనుమానంతోనే ఆ కుటుంబం మొత్తాన్ని హతమార్చినట్టు పోలీసుల ఎదుట లొంగిపోయారు.
విషయం తెల్సుకున్న వెంటనే ఉన్నతాధికారులు రంగంలోకి దిగి ఈ ఘటనలో మంత్రాల నేపథ్యమేనా,మావోయిస్టుల ప్రమేయం ఏమైనా ఉందా, గతంలో బాధిత కుటుంబానికి మంత్రాలకు ఏమైనా సంబంధం ఉందా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.ఈ ఘటలో ఇప్పటికే సవలం రాజేష్,సవలం హిడ్మా,కరక సత్యం,కుంజా ముఖేష్, పొడియం ఇంకాలను పోలీసులు అరెస్టు చేశారు.

**వారిలో ముగ్గురు మహిళలు**
**చత్తీస్‌గఢ్‌లో అమానుష చర్య**
**పోలీసుల ఎదుట లొంగిపోయిన నిందితులు**




ఆదివారం న్యూఢిల్లీలో పార్టీ కార్యకర్తల సమావేశంలో కేజ్రీవాల్

# రెండ్రోజుల్లో రాజీనామా

## ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ సంచలన ప్రకటన

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** ఢిల్లీ రాజకీయాల్లో సంచలన పరిణామాలు చోటుచేసుకుంటు న్నాయి. ఆప్ అధినేత ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌మరో రెండురోజుల్లో సిఎం పదవికి రాజీనామాచేస్తానని ప్రకటించారు. ఎన్నికలు జరిగేంతవరకూ వేరొకరు సిఎంగా బాధ్యతలు చేపడతారని ప్రజాకోర్టులో గెలిచిన తర్వాతనే మళ్లీ సిఎం పీఠంపైకి వస్తానని ఆయన ప్రతిజ్ఞ చేసారు. కేజ్రీవాల్ ఈనిర్ణయం తీసుకోవడం వెనక కారణమేంటి. ఢిల్లీరాజకీయాలపై దీని ప్రభావం ఉంటుందా కేజ్రీవాల్ ఏవ్యూహంతో ఈ నిర్ణయాన్ని ప్రకటించారనేది ఆప్‌కేడర్‌కే అంతు బట్టడంలేదు. ఆప్ కార్యాలయంలో ఆదివారం పార్టీ నాయకులు కార్యకర్తలతో జరిగిన సమా వేశంలో ఆయన పాల్గొన్నారు. దేవుడిచ్చిన ధైర్యంతోనే శత్రువులతో పోరాడతామన్నారు. ఆప్ నాయకులు సత్యేందర్‌జైన్ అమానతుల్లా ఖాన్‌లు ఇంకా జైలులోనే ఉన్నారని త్వరలోనే వారు బయటకు వస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొ న్నారు. ఆప్‌లో చీలికలుతెచ్చి ఢిల్లీలో అధికారం లోకి రావాలని బిజెపి కుట్రలుచేసిందని, మా పార్టీని ముక్కలుచేయాలని నన్ను జైలుకు పంపించారని, ఎన్నిఎత్తులు వేసినా పార్టీని విచ్ఛిన్నం చేయలేకపోయిందని అన్నారు. నన్ను జైలులో పెట్టి ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా రాజ్యాంగాన్ని రక్షించాలనే ఇనాళ్లు రాజీనామా చేయలేదని జైలునుంచి ప్రభుత్వాన్ని ఎందుకు నడపకూడదని సుప్రీంకోర్టేప్రశ్నించిందన్నారు. ప్రభుత్వాన్ని నడపవచ్చని వెల్లడించిందన్నారు. ప్రభుత్వాన్ని నడపవచ్చని తెలిపిందని కేజ్రీవాల్ గుర్తుచేసారు. ఫిబ్రవరిలో జరిగే ఢిల్లీ ఎన్నికలను నవంబరులో మహారాష్ట్రతోపాటే నిర్వహించాలని కేజ్రీవాల్ డిమాండ్‌చేసారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అడుగుతానన్నారు. తాను నిర్దోషినని నమ్మితే ప్రజలు ఓటువేయాలనికోరారు. వారే అంతిమ న్యాయనిర్ణేతలని అన్నారు. బిజెపియేతర సిఎంలను గద్దెదించేందుకు కొత్త గేమ్స్ ఆడు తున్నారని, కర్ణాటకలో సిద్ధరామయ్య, కేరళలో పినరయి విజయన్, బెంగాల్‌లో మమతా బెనర్జీ లపై కేసులునమోదుచేసారని, ఈ సిఎంలందరికీ నేను ఒక్కటే చెపుతున్నా. రాజీనామాచేయవద్దని కేసులతోపోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

**ముందస్తు వ్యూహంలో భాగమే...**

పార్టీని ఢిల్లీ ప్రభుత్వాన్ని చీల్చాలనే ఉద్దేశంతోనే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఆప్ నేతలను వివిధకేసుల్లో ఇరికించి అక్రమంగా జైలులో పెట్టిందన్న వాదనను ఆపార్టీ బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని తద్వారా ఓటుబ్యాంకు పెంచుకోవడంతోపాటుమళ్లీ అధికారంలోకి రావచ్చని అంచనావేస్తోంది దీనివల్ల బిజెపి వ్యతిరేక ఓట్లు కూడా తమకు రాబట్టుకోవచ్చని ఆప్ వ్యూహంగా ఉంది. ఫిబ్రవరిలో ఎన్నికలు వస్తే జైల్లో పెడుతున్న వ్యవహారం పెద్ద ప్రభావంచూపించదని గ్రహించే కేజ్రీవాల్ రాజీనామాచేసి ముందస్తు ఎన్నికలను తెరపైకి తెస్తున్నట్లు వివిధ పార్టీల నాయకులే చెపుతున్నారు. ఇదే ఫలిస్తే ఆప్ మరోసారి అధికారంలోకి వచ్చే ఛాన్స్ ఉంది. కేజ్రీవాల్ నిర్ణయంపై ఆప్‌లో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. అలాగే డిప్యూటిసిఎం మనీష్ సిసోడియా కూడా ప్రజాకోర్టులో విజయం సాధించేంతవరకూ సెక్రటేరియట్‌మెట్లు ఎక్కబో నని అన్నారు. తాత్కాలిక ప్రభుత్వ సారథులుగా కేజ్రీవాల్ సిసోడియాలు వైదొలిగినట్లే. అలాగే మరొకరికి పదవి అప్పగించే క్రమంలో పార్టీలో అంతర్గత విభేదాల ముప్పుకూడా ఉంది. ఏమాత్రం అంచనాలు తప్పినా మొదటికే మోసం జరుగుతుంది.



కొత్త వందేభారత్ ప్రారంభం సందర్భంగా ఆదివారం బ్రమ్మాపూర్ స్టేషన్ ప్లాట్‌ఫాంపై ఓ నర్తకి డ్యాన్స్ దృశ్యం

# వారికి కొత్త ఇళ్లు

>> వేసింది ప్రభుత్వం. వీరికి కూడ సాయం అందించనుంది. వరదల కారణంత దెబ్బతిన్న ద్విచక్ర వాహనాలకు సైతం పరిహారం ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. వరద బాధితులకు ఈ నెల 17వ తేదీ లోపు పరిహారం అందిస్తామని సిఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. అలాగే వరదలతో దెబ్బతిన్న వరి పంటకు ఎకరాకు రూ.10వేల చొప్పున పరిహారం ఇస్తామన్నారు. భవిష్యత్తులో ఉప్పుటేరు. ఎర్రకాలువ వరదలను నివారించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వరదలు విజయవాడను విలయవాడగా మార్చింది. ఎన్నడు చూడని విపత్తుతో నగర వాసులు తీవ్రంగా ప్రభావితమయ్యారు. వరద నీరు కాలనీలను ముంచెత్తింది. దీంతో చాలా మంది కట్టుబట్టలతో మిగిలారు. వరదల్లో సర్వస్వం కోల్పోయారు. ముఖ్యంగా సింగ్‌నగర్, వాంబే కాలని, సుందరయ్యనగర్, రాధానగర్, కండ్రిక ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరో వైపు వరద బాధితుల వాహనాలు, ఆస్తులకు సంబంధించిన ఇన్సూరెన్స్ క్లెయిమ్స్ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఎన్టీఆర్ జిల్లా సబ్ కలెక్టర్ ఆఫీసులో 29 కంపెనీలు మునిగిన వాహనాల భీమా క్లెయిమ్స్ కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశాయి. భారీ వరదలతో విజయవాడలోని పలు ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ప్రజల వస్తువులు, సామాన్లు, వాహనాలన్నీ నీటిలో మునిగిపోయాయి. చాలా మంది సామాన్యులు తీవ్రగా నష్టపోయారు. ఇక చిన్న, చిన్న, షాపుల్లో వస్తువులు పూర్తిగా పాడైపోయాయి. ఎంతో మంది ఉపాధి కోల్పోయి రోడ్డునపడే పరిస్థితి వచ్చింది. విజయవాడలో వరదలకు అత్యంత ప్రభావితమైన ప్రాంతం అజిత్‌సింగ్‌నగర్ సెప్టెంబర్ 1న పొందిన బుడమేరు వాగు పలు కాలనీలను ముంచెత్తింది.

# కీలక రోడ్లు

>> చారు. కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ నిధులిచ్చి, పనులు చేయించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికి నిర్మాణ పనులు ముందుకు సాగలేదు. ఇందుకు సంబంధించి ఇటీవల ఢిల్లీ నుంచి వచ్చిన మోర్త్ ఉన్నతాధికారులు ఎన్‌హెచ్ ప్రాజెక్టుల్లోని సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంలో తాము పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేసామని సిఎం చంద్రబాబు తెలిపారు. అంతేకాకుండా ఈ విషయమై నలుగురు ఉన్నతాధి కారులతో కమిటీ ఏర్పాటుకు ఆదేశించారు. భూసేకరణ సమస్యలకు సిసిఎల్ఎ, అటవీ, భూముల అంశాలపై అదనపు పిపిసిఎఫ్‌తోపాటు, ఆర్ అండ్ బి ముఖ్య కార్యదర్శి సిఎంఓ కార్యదర్శితో కమిటీ వేసి వేగంగా సమస్య కాంట్రాక్టర్లకు పనులే అప్పగించలేదు. ముదిరెడ్డిపల్లె నుంచి నెల్లూరు సరిహద్దు వరకు నిర్మిస్తున్న ఎన్‌హెచ్‌లో 7.5 కి.మీ. మేర కడప జిల్లాలో భూ సమస్యఉంది. కత్తిపూడి ఒంగోలు ఎన్‌హెచ్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రాజోలు వద్ద అర కి.మీ బైపాస్ పాసర్లపూడి వద్ద 2.5 కి.మీ మేర బైపాస్ పనులు మూడేళ్లగా నిలిచిపోయాయి. అక్కడి భూములకు ప్రభుత్వం ఇచ్చే పరిహారం సరిపోదని రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.

గత పాలకులు వారితోనూ చర్చించలేదు. పల్నాడు జిల్లాలోని చిలకలూరి పేట నుంచి నకిరేకల్ సెక్షన్‌లో 38 కి.మీ. మేర 4 వరుసల రహదారి నిర్మాణానికి భూసేకరణలో చిక్కులు ఉన్నాయి. మోర్త్‌కు చెందిన 9 ప్రాజెక్టులు అటవీ భూముల సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ఆ శాఖతో చర్చించే యత్నమూ గత ప్రభుత్వం చేయలేదు. భద్రాచలం కుంట ఎన్‌హెచ్‌లో 2 కి.మీ విషయంలో ఎపి తెలంగాణ అటవీశాఖ మధ్య వివాదముంది.

కడప జిల్లాల్లో కమలాపురం సమీపంలో పాపాఘ్ని నదిపై వంతెన నిర్మాణం 74% జరిగాక, అటవీ అదికారులు అభ్యంతరాలు చెప్పడంతో నిర్మాణం ఆగిపోయింది. పల్నాడు ప్రకాశం జిల్లాల్లో ఎన్‌హెచ్ పనులకూ అటవీ శాఖ క్లియరెన్స్ రావాల్సి ఉంది. ఇక ఎపి ప్రభుత్వం వరదలు, ఇతర విపత్తుల నియంత్రణను దృష్టిలో ఉంచుకుని ప్రకాశం బ్యారేజీకి ఎగువన మరో రెండు ఆనకట్టలు నిర్మించే దిశలో ఆలోచన చేస్తోంది. అమరావతి రాజధాని నిర్మాణానికి ఎపి ప్రభుత్వం కీలకంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే జంగిల్ క్లియరెన్స్‌ను పూర్తి చేసిన ప్రభుత్వం అర్ధాంతరంగా ఆగిన భవనాల నిర్మాణానికి సంబంధించి సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తుంది. అక్టోబరు నుంచి ఈ పనులను ముమ్మరం చేసింది. జనవరి నాటికి ఆగిన నిర్మాణాలను అందుబాటులోకి తీసుకుని వచ్చే పనుల్లో పడుతుంది. ఇక రహదారి ప్రమాదాల నివారణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని పెట్టింది. రాష్ట్రంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటుందని సిఎం చంద్రబాబు నాయడు తెలిపారు. గత కొన్నేళ్ళుగా తరచూ ఒకే ప్రాంతంలో పలు ఘోర ప్రమాదాలు జరిగాయి. అలాంటి 47 ప్రధాన బ్లాక్ స్పాట్లను గుర్తించిన అధికారులు వీటి నివారణకు తక్షణమే 2.87 కోట్ల నిధులు ఇవ్వాలని అడిగినా వైఎస్సార్సీ ప్రభుత్వం ఇవ్వలేదు.

కనీసం రోడ్లపై వేసే రంగులకూ నిధులు ఇవ్వని పరిస్థితి. గత ఐదేళ్లలో వైఎస్సార్సీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో గంటకు ఇద్దరు రోజుకు 58 మంది, నెలకు 1700 ఏడాదికి సగటున 20వేలకు పైగానే ప్రమాదాల కారణంగా రోడ్డున పడ్డారు. దారులు రోజూ నెత్తురోడుతున్నా అడ్డుకట్ట వేయడంలో గత ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. వాహనదా రులకు భద్రత భరోసా కల్పించే విధిని విస్మరిం చారు. ప్రభుత్వం నుంచి నిధులు రాక పనులు పూర్తికాక రోడ్లు ప్రమాదాలకు నిలయాలయ్యాయి. దీంతో ఇప్పటికీ రోడ్లపై రక్తపాతం కొనసాగుతూనే ఉంది. కూటమి ప్రభుత్వం రహదారి ప్రమాదాల నివారణపై దృష్టి పెట్టింది. సిఎం చంద్రబాబు రోడ్ సేఫ్టీ కౌన్సిళ్ల బలోపేతానికి నిర్ణయించారు. తరచూ ప్రమాదాలు జరిపే ప్రదేశాలను గుర్తించి భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తనిఖీలు, జరిమానాలు ద్వారా వచ్చే సొమ్ములో 30 శాతాన్ని రోడ్ సేఫ్టీ కౌన్సిల్‌కు నిధిగా కేటాయించాలన్న నిబంధనలు ఉన్నా జగన్ సర్కార్ పట్టించుకోలేద న్నారు. అందుకే ఏటా కనీసం 100 కోట్ల రూపాయలు రోడ్ సేఫ్టీ కౌన్సిల్‌కు జమ చేయాలని తొలి విడతగా 40 కోట్లనిధులు విడుదల చేస్తున్నట్లు సిఎం తెలిపారు. దీంతో రోడ్ సేఫ్టీ కౌన్సిల్ ద్వారా త్వరలోనే బ్లాక్ స్పాట్ల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టమన్నారు. రోడ్లపై అతి వేగంగా వస్తోన్న వాహనాలను గుర్తించేందుకు స్పీడ్ గన్లు, బ్రీత్ ఎనలైజర్లు, డ్యాష్ బోర్డు కెమెరాలు, ట్యాబ్స్ కొనుగోలు కోసం 10.69 కోట్లు ఇవ్వాలని ప్రతిపాదనలు పంపగా గత ప్రభుత్వం మూలన పడేసింది.

వీటికి కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించింది. రహదారులపై వేగంగా వస్తోన్న వాహనాలను గుర్తించి వారికి జరిమానాలు విధించడం సహా తగిన చర్యలు తీసుకునేందుకు నిధులు అవసరం. వాటిని ఇవ్వాలని కోరినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. సిఎం చంద్రబాబు వీటన్నింటికీ తక్షణం నిధులు కేటాయింపులు జరిపి కొనుగోలు చేయాలని ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు.

# సస్పెన్షన్

>> మంగా తప్పుడు కేసు పెట్టి, ఆమెను తల్లిదండ్రులతో పాటు జైలులో పెట్టారు. అనంతరం ఆమెను బెదిరించి సదరు పారిశ్రామికవేత్తపై ముంబయిలో పెట్టిన లైంగికదాడి కేసు ఉపసంహారణ కోసం కాగితాలపై సంతకాలు పెట్టించుకొని సెటిల్ చేశారు. తదనంతర పరిణామంలో వైఎస్సార్సీ ఎపిలో అధికారం కోల్పోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో జత్వానీ కూటమి ప్రభుత్వానికి గతంలో జరిగిన సంఘటనలపై ఫిర్యాదు చేసింది. ఆ ఫిర్యాదు ఆధారంగా ఇక ఆట మొదలైంది. ఫిర్యాదు మేరకు వైఎస్సార్సీ కీలక నేత విద్యాసాగర్ తదితరులపై ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో కుట్ర, మోసం తదితర సెక్షన్ల క్రింద ఇప్పటికే కేసు నమోదైంది. ఈ కేసు దర్యాప్తు నిమిత్తం ఎసిపి స్రవంతిరాయ్‌ని నియమించారు. ఆమె జత్వానీ, ఆమె తల్లిదండ్రుల నుండి ఇప్పటికే స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసుకున్నారు. ఇప్పటికే ఈ ఘటనలో ఎసిపి హనుమంతరావుతో పాటు సిఐ ముత్యాల సత్యన్నారాయణను సస్పెండ్ చేస్తూ డిజిపి శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఇంకా ఈ కేసు దర్యాప్తులో తెర వెనుక ఉన్న రాజకీయ నాయకుల పాత్రపై ఇప్పటికే దర్యాప్తు అధికారులు ఒక కొలిక్కి వచ్చినట్లు తెలియవచ్చింది. మరో రెండు మూడు రోజుల్లో జత్వానీ కేసులో మరి కొన్ని సంచలనాలు వెలుగుచూసే అవకాశం ఉందని సమాచారం.

**సస్పెండ్ చేసిన అధికారులపై చర్యలు?**

ఇప్పటి వరకు ఈ కేసులో 5గురు పోలీసు అధికారులు సస్పెండయ్యారు. వీరిని అరెస్ట్ చేసి ఈ కేసు దర్యాప్తులో వారి నుండి ఇంకా విలువైన సమాచారం రాబట్టాలనే విషయమై ఈ కేసును దర్యాప్తు చేస్తున్న దర్యాప్తు అధికారులు న్యాయశాస్త్ర కోవిదుల సలహాలను తీసుకుంటున్నట్లు సమాచారం. మరో రెండు రోజుల్లో ఈ కేసులో మరిన్ని చిక్కుముడులు వీడే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 15/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 706741
2nd Prize Rs.7000/- 76800
3rd Prize Rs.3500/-
13756 16656 17884 18873 33102
52168 64297 85184 85965 99365
4th Prize Rs.200/-
0757 3069 4403 5160 5178
5696 7545 8069 8985 9788
5th Prize Rs.100/-
0399 0423 1118 1490 2596
2721 2749 2969 4108 7951
6th Prize Rs.50/-
0011 1256 3490 5355 7137 8644
0024 1314 3618 5652 7140 8921
0042 1329 3666 5938 7148 9167
0048 1351 3766 5959 7293 9190
0113 1395 3794 5966 7460 9215
0227 1531 3814 6092 7483 9230
0240 1566 4121 6191 7520 9428
0272 1593 4154 6242 7595 9460
0406 1638 4303 6523 7609 9526
0488 1825 4459 6524 7655 9686
0527 1976 4488 6681 7937 9735
0538 2254 4605 6798 8074 9763
0573 2546 4646 6862 8172 9793
0617 2752 4821 6904 8192 9869
0839 2929 4853 7086 8243 9933
1237 3407 4968 7100 8263
1254 3456 5188 7108 8443

SINGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 313285
2nd Prize Rs.7000/- 09664
3rd Prize Rs.3500/-
00409 23966 35513 54805 58559
67269 68872 80845 84182 94246
4th Prize Rs.200/-
0170 0671 1317 1590 4141
6100 6153 8385 8855 9140
5th Prize Rs.100/-
0825 2926 3947 4970 5317
5399 6817 7353 7843 9278
6th Prize Rs.50/-
0027 1727 2855 4654 6705 8350
0032 1735 3234 4867 6794 8359
0222 1835 3236 4899 7088 8403
0581 1892 3242 4912 7126 8804
0617 2076 3434 4918 7161 8831
0720 2130 3494 4980 7167 8977
0767 2198 3566 5004 7212 9045
1060 2228 3665 5184 7247 9063
1072 2235 3828 5206 7372 9122
1092 2375 4007 5222 7706 9357
1096 2380 4139 5369 7766 9428
1156 2411 4153 5588 7822 9544
1333 2470 4265 5965 7957 9719
1341 2473 4303 6303 7978 9870
1436 2606 4400 6323 8176 9948
1470 2689 4435 6370 8193
1644 2852 4618 6670 8236

KUIL SERIES Dr No:11
1st Prize Rs.100000/- 050045
2nd Prize Rs.7000/- 05839
3rd Prize Rs.3500/-
09154 17769 19350 19990 27421
29587 45113 66060 78399 89432
4th Prize Rs.200/-
1214 3408 3633 3648 4437
6344 6730 8325 9330 9430
5th Prize Rs.100/-
1739 4211 5860 6401 6656
6773 7156 7999 8586 9337
6th Prize Rs.50/-
0064 1449 3010 5437 7070 8659
0140 1665 3135 5443 7148 8690
0208 1669 3198 5865 7255 8732
0313 1732 3310 5946 7290 8922
0336 1880 3371 5959 7473 8945
0437 2112 3448 6000 7610 8954
0641 2151 3754 6040 7700 9112
0717 2179 3909 6240 7768 9113
0726 2293 4048 6342 7845 9198
0783 2404 4323 6349 8178 9264
0922 2410 4449 6694 8293 9655
0931 2411 4514 6780 8335 9745
1090 2455 4562 6847 8348 9900
1151 2665 4637 6888 8439 9970
1238 2838 4924 6913 8489 9994
1278 2848 4978 6987 8494
1331 2855 5432 6999 8654

ROSA SERIES Dr No:11
1st Prize Rs.100000/- 194704
2nd Prize Rs.7000/- 56162
3rd Prize Rs.3500/-
10816 13942 18202 19948 47890
61568 66367 74050 81409 88390
4th Prize Rs.200/-
2594 2607 2813 4293 4885
5086 5133 5550 5574 9476
5th Prize Rs.100/-
0067 1060 2119 2177 2430
3882 5269 6565 7998 9643
6th Prize Rs.50/-
0265 1818 3279 5879 7920 8977
0276 1819 3312 6010 7960 9076
0346 2261 3472 6328 8122 9166
0498 2326 3610 6446 8221 9211
0722 2353 3779 6450 8295 9218
0744 2365 3941 6494 8385 9330
0780 2447 4054 6524 8430 9434
1043 2486 4406 6584 8451 9435
1136 2502 4543 6798 8501 9465
1187 2503 4750 6913 8613 9496
1314 2619 4859 7112 8631 9635
1399 2806 4870 7397 8641 9707
1431 2870 5076 7457 8654 9724
1569 3009 5666 7531 8663 9758
1593 3171 5767 7716 8774 9781
1692 3212 5783 7771 8847
1709 3277 5867 7776 8886

DEAR SERIES Dr No:11
1st Prize Rs.100000/- 665418
2nd Prize Rs.7000/- 52217
3rd Prize Rs.3500/-
05879 41559 42468 50436 55740
61211 69624 78874 81375 97486
4th Prize Rs.200/-
0196 0731 2098 2935 4520
7020 7901 9472 9690 9726
5th Prize Rs.100/-
0110 3151 4478 4948 5805
5945 8304 8561 8670 9606
6th Prize Rs.50/-
0027 2139 4197 5896 8074 9067
0052 2271 4207 6218 8187 9088
0155 2295 4353 6224 8433 9319
0334 2399 4372 6260 8463 9451
0494 2478 4452 6425 8466 9536
0665 2681 4455 6427 8484 9662
0698 2879 4532 6438 8493 9673
1007 2915 4786 6718 8508 9692
1045 3013 4808 6850 8576 9735
1185 3245 5055 7204 8638 9835
1367 3355 5065 7261 8747 9862
1478 3356 5148 7333 8750 9884
1753 3361 5221 7359 8782 9939
1793 3671 5315 7443 8846 9958
1840 3760 5338 7492 8920 9973
2111 3801 5411 7653 8941
2131 3899 5717 7762 9028

THANGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 432223
2nd Prize Rs.7000/- 11802
3rd Prize Rs.3500/-
20629 20968 22479 47276 51498
68252 79281 84712 97067 98911
4th Prize Rs.200/-
1404 1598 2333 2619 3223
3284 3323 3647 7411 9994
5th Prize Rs.100/-
1731 2078 2689 4219 4733
6399 6646 8814 8901 9434
6th Prize Rs.50/-
0103 1726 3486 5577 7040 8634
0254 1764 3501 5629 7237 8655
0286 2000 3842 5664 7261 8735
0294 2022 3858 5699 7532 8839
0361 2028 3870 5713 7576 8877
0408 2118 3972 6065 7613 8970
0475 2319 4035 6077 7625 9110
0580 2320 4130 6084 7755 9138
0788 2510 4234 6098 7763 9512
0829 2624 4284 6164 7781 9617
0880 2824 4550 6473 7810 9648
0933 2830 4590 6548 7974 9793
1009 2878 4657 6597 8022 9798
1045 3187 4911 6617 8152 9937
1210 3257 5077 6733 8339 9942
1465 3261 5127 6969 8423
1589 3395 5330 7016 8628

THE GOVERNMENT OF BODOLAND
Results of 15/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 957609
2nd Prize Rs.7000/- 85160
3rd Prize Rs.3500/-
02359 03142 08194 50092 55794
74960 93738 95068 95473 99560
4th Prize Rs.200/-
0269 1725 2191 3161 3918
4468 4927 6435 7236 8739
5th Prize Rs.100/-
2259 3929 4043 4803 5309
5779 6158 6739 6860 7700
6th Prize Rs.50/-
0012 2687 3832 5810 7403 8639
0095 2715 3954 5868 7410 8686
0193 2764 4189 6055 7450 8718
0244 2993 4196 6238 7454 8789
0301 3006 4359 6283 7493 8883
0770 3031 4442 6333 7528 9017
1117 3038 4498 6391 7531 9027
1155 3088 4561 6406 7715 9294
1412 3151 4757 6607 7718 9505
1672 3215 4852 6653 7742 9510
1734 3275 5181 6802 7914 9534
1874 3290 5233 6809 7930 9595
1881 3302 5255 6832 8286 9654
1891 3365 5613 6908 8294 9881
2214 3403 5739 7124 8421 9969
2339 3722 5756 7232 8498
2548 3795 5780 7296 8505

NALLANERAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 375104
2nd Prize Rs.7000/- 20702
3rd Prize Rs.3500/-
01954 06781 08676 22103 34664
45173 77595 80972 86352 99128
4th Prize Rs.200/-
0654 2062 2768 2854 3263
3699 3811 7270 9674 9736
5th Prize Rs.100/-
0847 0942 1737 2313 5984
6214 7668 8799 9432 9742
6th Prize Rs.50/-
0015 1727 3481 4962 6814 8630
0137 1966 3738 5001 6833 8764
0153 2021 3840 5026 7174 8866
0266 2070 3905 5063 7417 8998
0323 2082 3973 5475 7461 9086
0353 2180 4125 5519 7516 9132
0556 2314 4178 5537 7547 9218
0601 2317 4210 5899 7593 9263
0686 2530 4363 5910 7602 9328
0726 2655 4474 6185 7640 9388
0880 2685 4569 6295 7737 9519
0958 2741 4589 6330 7833 9568
1003 2767 4604 6393 7862 9656
1041 2801 4625 6394 7919 9845
1152 2813 4668 6405 8007 9936
1202 3209 4793 6443 8241
1263 3434 4879 6800 8554

KUMARAN SERIES Dr No:11
1st Prize Rs.100000/- 373832
2nd Prize Rs.7000/- 24386
3rd Prize Rs.3500/-
02434 13903 39989 40139 43234
65682 71149 73962 85718 97318
4th Prize Rs.200/-
0924 1206 1691 2454 4713
5941 6086 6676 7045 9625
5th Prize Rs.100/-
0134 0237 1188 2599 3352
3374 3916 7128 7963 9345
6th Prize Rs.50/-
0014 1681 2883 5116 6773 8553
0070 1768 3141 5239 6976 8594
0122 2041 3174 5479 6996 8832
0172 2068 3280 5485 7039 8836
0525 2169 3365 5505 7077 8995
0530 2190 3457 5541 7175 9001
0561 2363 3520 5756 7421 9054
0618 2438 3652 5836 7514 9230
0820 2473 3742 5992 7791 9369
1094 2506 4058 6019 7856 9423
1127 2562 4163 6070 7952 9715
1241 2621 4284 6165 8125 9834
1324 2651 4563 6264 8153 9976
1331 2661 4680 6265 8274 9981
1332 2711 4957 6319 8413 9999
1466 2732 5039 6505 8450
1665 2775 5091 6733 8467

VISHNU SERIES Dr No:11
1st Prize Rs.100000/- 985591
2nd Prize Rs.7000/- 64194
3rd Prize Rs.3500/-
01976 02452 09363 21907 27638
38020 47060 51967 68375 83296
4th Prize Rs.200/-
0413 0828 1949 2214 2967
3976 4036 4571 7046 9262
5th Prize Rs.100/-
0248 0504 0803 2437 2764
3402 4182 7525 7862 9557
6th Prize Rs.50/-
0221 2158 4187 6074 7383 8591
0363 2238 4335 6205 7456 8818
0547 2273 4488 6294 7492 8867
0625 2466 4654 6298 7534 8872
0682 2526 4958 6365 7738 8995
0771 2550 5035 6387 7752 9354
0812 2741 5087 6583 7871 9470
1116 2991 5172 6647 7964 9521
1127 3018 5252 6667 7996 9718
1171 3061 5299 6727 8032 9745
1259 3175 5583 6812 8089 9769
1298 3406 5596 6884 8267 9780
1410 3497 5672 7016 8330 9798
1679 3644 5859 7042 8450 9823
1806 3668 6000 7256 8457 9885
1977 3697 6059 7329 8524
2007 3698 6061 7359 8573

SWARNALAXMI SERIES Dr No:11
1st Prize Rs.100000/- 527998
2nd Prize Rs.7000/- 49313
3rd Prize Rs.3500/-
16816 27522 38859 49745 51312
51655 62608 73776 84969 95857
4th Prize Rs.200/-
0876 1194 1441 1835 2719
3685 5558 6813 7100 7218
5th Prize Rs.100/-
0196 0407 3566 4096 4114
7932 8432 8973 9295 9536
6th Prize Rs.50/-
0151 1220 4001 5233 6900 8579
0424 1246 4136 5495 7069 8670
0429 1284 4192 5569 7217 8819
0475 1319 4239 5712 7241 8832
0591 1326 4287 5989 7333 8835
0635 1338 4392 6020 7599 8840
0762 1745 4406 6083 7679 9010
0808 2006 4431 6094 7824 9061
0871 2376 4514 6204 7880 9104
0874 2541 4742 6355 8035 9134
0991 2699 4846 6419 8123 9139
0997 2749 4910 6520 8208 9363
1046 2901 4992 6656 8274 9634
1057 3371 5001 6729 8391 9674
1089 3413 5029 6854 8502 9913
1117 3545 5091 6868 8506
1178 3709 5194 6876 8567

LION SERIES Dr No:11
1st Prize Rs.100000/- 237355
2nd Prize Rs.7000/- 83166
3rd Prize Rs.3500/-
15603 26362 26797 37824 48487
48884 59151 59801 61252 72208
4th Prize Rs.200/-
2125 3426 3502 4366 4714
7021 7223 9089 9330 9520
5th Prize Rs.100/-
0183 0584 2084 2209 3005
3300 5837 6782 7550 8544
6th Prize Rs.50/-
0096 1263 3432 4677 6764 8644
0245 1398 3531 4741 6821 8736
0287 1571 3548 4756 7112 8826
0299 1586 3552 4826 7504 9032
0439 1853 3587 4857 7659 9107
0562 2149 3621 4933 7679 9341
0618 2196 3696 5000 7877 9499
0741 2571 3698 5056 7934 9511
0764 2598 3874 5223 8037 9528
0883 2647 4044 5384 8080 9685
0954 2699 4177 5387 8092 9688
0993 2727 4199 5471 8120 9757
1012 2735 4277 5506 8171 9758
1042 2959 4394 6181 8212 9783
1069 2962 4545 6355 8516 9840
1087 3250 4568 6388 8599
1254 3301 4620 6415 8620

# రివర్స్ టెండరింగ్ విధానం రద్దు

**విజయవాడ, సెప్టెంబరు15, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. గత వైకాంగ్రెస్ ప్రభుత్వ హయంలో రివర్స్ టెండరింగ్ విధానాన్ని అమలులోకి తీసుకుని వచ్చింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న సిఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎన్‌డిఎ ప్రభుత్వం ఈ విధానాన్ని రద్దు చేసింది. ఆ మేరకు ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ ఉత్తర్వులను అనుసరించి సంప్ర దాయ టెండరింగ్ విధానం వెంటనే అమలుల్లో వచ్చింది. రివర్స్ టెండరింగ్ విధానంతో గత ప్రభుత్వం పొలవరంతో సహా అనేక సాగునీటి పథకాల నిర్మాణంలో జాప్యానికి కారణమైందని అధికార ఎన్‌డిఎ కూటమి పార్టీలు ఆరోపణలు చేసారు. ఈక్రమంలో రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేస్తామని సిఎం చంద్రబాబు ప్రకటించారు. ఆయన ఆదేశాలను అనుసరించి రివర్స్ టెండరింగ్‌ను ప్రభుత్వం రద్దు చేసింది.

# తెలంగాణలో రేపే గణేశ నిమజ్జనం

**హైదరాబాద్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** ప్రతియేటా మాదిరిగానే ఈయేడు కూడా సామూహిక గణేష్ నిమజ్జనం అనంత చతుర్ధశి రోజునే నిమజ్జనం చేయాలని నిర్ణయించినట్లు భాగ్యనగర్ గణేశఉత్సవ సమితి నిర్వహించారు. ఈమేరకు ఆదివారం రాత్రి ఎగ్జిబిషన్ సొసైటి ఆవరణలో ఏర్పాటు చేసిన నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్‌తోరాచకొండ కమీషన్ సుధీర్‌బాబు, సైబర్‌బాద్ జాయింట్ కమీషనర్ జోయల్‌డేవిడ్, జిహెచ్‌ఎంసి జోనల్ కమీషనర్లు రఘుప్రసాద్, రవికిరణ్, వెంకన్నలతో పాటు వివిధ విభాగాల అధికారుల సమావేశంలో ఉత్సవ సమితి అధ్యక్షులు జి.రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డి, కార్యదర్శి రవి నూతల శశిధర్, కరోడిమల్, మాజీకార్పొరేటర్ మెట్టు వైకుంఠం, శ్రీరామ్ వ్యాస్, గోవింద్‌రాఠి, మహేందర్‌లు కలిసి మాట్లాడుతూ 17 వ తేదిన ట్యాంక్‌బండ్‌లోనే వినాయక నిమజ్జనం కొనసా గుతుందన్నారు.

ప్రభుత్వ అన్ని విభాగాల అధికారులు, ఉత్సవ సమితి సమన్వయంతో ముందుకు వెళ్తుతం దన్నారు. నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్ మాట్లాడుతూ ప్రశాంత వాతావ రణంలో నిమజ్జనం కొనసాగుతుం దన్నారు. 25వేల మంది పోలీసు బందో బస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సామూహిక వినాయక నిమజ్జనోత్సవం పోలీసు లకు మహాయజ్ఞం లాంటిదని అందుకు ప్రశాం తంగా నిర్వహించేందుకుగాను అన్ని వర్గాల వారు

# కోచింగ్ డిపో మంజూరు

>> లైన్లు, ఐఒహెచ్ షెడ్, హెవీ రిపేర్‌లకు వీబి, షంటింగ్ కోసం 750మీటర్ల పొడవున యార్డ్, సిక్ లైన్, కోచింగ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ఫెసిలిటీస్ ఏర్పాటుకు అంచనాలు రూపొందించాలని పేర్కొన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఈ పనులన్ని చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు. ఇంజనీరింగ్ విభాగ అధిపతులు పాకాలలో కోచింగ్ డిపో ఏర్పాటుకు లే అవుట్ సిద్ధం చేయాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. అంతేకాకుండా సర్వీసింగ్ సెంటర్ కూడ ఏర్పాటుచేస్తారు. ప్లాట్ ఫాం అభివృద్ధి చేస్తారు. 8 స్టాబ్లింగ్ లైన్ల షెడ్డు ఏర్పాటుచేస్తారు. వర్క్ షాప్ రిపేరు కూడ ఇక్కడే జరుగుతుంది. అంతేకాకుండా షెడ్లు, బ్యాటరీ రిపేర్లు, కంప్రెషర్, ప్లంబింగ్, ఆర్‌ఎంపీయూ రిపేర్లు తదితర పనులు చేపట్టేందుకు ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న పాకాల రైల్వే స్థలం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించడంతో పాటు సెక్యూరిటి ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తారు. రైళ్ల వాషింగ్ లైన్ ఏర్పాటుకు 620మీటర్ల పొడవున అప్రాన్ ఏర్పాటుచేస్తారు. సిసి టివిలు మొత్తం ఏర్పాటు చేయాల్సి ఉంది. పరిపాలన పరమైన భవనాన్ని నిర్మిస్తారు. మెకానికల్ స్టోర్స్ విభాగం ప్రత్యేకంగా ఏర్పాటుచేస్తారు. అందులో ఆక్సీజన్, నైట్రోజన్ సిలిండర్ల నిల్వతో పాటు అందుకు అవసరమైన ఎంఅండ్‌పి సిద్ధం చేయాల్సి ఉంది. అంతేకాకుండా ప్రధానంగా ఆటోమేటిక్ కోచ్ వాషింగ్ ప్లాంట్ ఏర్పాటుచేస్తారు. అంతేకాకుండా వీల్ డయోగ్నోస్టిక్ సిస్టం ఏర్పాటుకు ప్రత్యేకంగా షెడ్‌ను ఏర్పాటుచేయాలని అందులో పేర్కొన్నారు. అంతేకాకుండా నాలుగు లక్షల లీటర్ల నీరు నిల్వకు రెండు కనెక్షన్లు ఏర్పాటుచేయాల్సి ఉంది. అగ్నిమాపక వ్యవస్థను కూడ ఏర్పాటుచేస్తారు. అంతేకాకుండా స్టాఫ్ క్యాంటీన్, స్క్రాప్ యార్డ్, వెహికల్ గ్యారేజ్, స్టాఫ్ క్వార్టర్స్‌ల నిర్మాణం, అప్రోచ్ రోడ్డు మొత్తం కలిపి 36పనులు చేపట్టేందుకు సిద్ధం చేయాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. ఇకపోతే అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నందలూరు రైల్వే కేంద్రంలో అన్ని వసతులు ఉన్న మొండిచేయి లభించింది. ఎన్డీఏ హయాంలో రెండవ సారి నందలూరుకు తీవ్ర అన్యాయం జరిగింది. గతంలో జగన్ సర్కార్ హయాంలో కేంద్రంలో వైఎస్సార్సీ హవా ఉన్న ఎటువంటి అభివృద్ధికి నోచుకోని నందలూరు తాజాగా మరోసారి అన్యాయం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాకాల అభివృద్ధిపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే పాకాల రైల్వే జంక్షన్‌ను రైల్వే ఉన్నతాధికారుల బృందం పరిశీలించి వెళ్లినట్లు తెలుస్తోంది. మౌళిక సదుపాయాల ఏర్పాటుకు సంబంధించి ఇప్పటికే నివేదిక సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

## వారం - వర్జ్యం

తేది : 16-09-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
త్రయోదశి మ.3.10
ధనిష్ఠ సా.4.32
వర్జ్యం : రా.10.56-12.22
దు.మ.12.35-1.24 (2) మ.3.02-3.51
శుభసమయం : ఉ.9.00-10.40
(2) సా.5.30-6.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం. బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

**వృషభం :** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. వస్త్రలాభం.

**మిథునం:** ఊహించని విధంగా ఆహ్వానాలు పొందుతారు. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**కర్కాటకం :** తండ్రి నుండి కీలక సమాచారం అందుకొంటారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**సింహం:** కుటుంబ సమస్యలు తీరిమానసిక ప్రశాంతత లభిస్తుంది. సంఘంలో గౌరవంపొందుతారు.

**కన్య :** జీవితభాగస్వామ్య సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. ధనలాభం.

**తుల :** పూర్వపు మిత్రుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. స్థలాల కొనుగోలు.

**వృశ్చికం:** సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. మీలోని ప్రతిభా పాటవాలకు గుర్తింపు లభిస్తుంది.

**ధనుస్సు:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అనుకోని ఆహ్వానాలు అందుతాయి.

**మకరం:** రచన, వ్యాసంగాల పట్ల అధిక ఆసక్తి చూపుతారు. పండితులు, ప్రముఖులను కలుస్తారు.

**కుంభం:** గృహ నిర్మాణ ఆలోచనలు ఫలిస్తాయి. వృత్తి-వ్యాపారాలలో అనుకూలంగా వుంటుంది.

**మీనం :** పారిశ్రామిక, రాజకీయ, కళారంగాలలోని వారికి సన్మానాల యోగం ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## రైల్వే డిఎస్‌పి బదలీ..

# మరో 46 మందికి బదలీలు.. పోస్టింగ్‌లు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** గుంతకల్లు రైల్వే పోలీసు జిల్లాలో, గుంతకల్లు రైల్వే డిఎస్పిగా పని చేస్తున్న షేక్ అబ్దుల్ అజీజ్ బదిలీ అయ్యారు. ఆదివారం జరిగిన పోలీసు ఎస్టాబ్లిష్‌మెంట్ బోర్డు సమావేశంలో 47 మంది డిఎస్‌పిలలో పలువురికి బదిలీలు చేయడంతోపాటు, పోస్టింగ్‌ల కోసం ఎదురు చూస్తున్న మరికొందరికి పోస్టింగ్‌లు కల్పిస్తు డిజిపిసిహెచ్ ద్వారకా తిరుమలరావు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం గుంతకల్లులో రైల్వే డిఎస్‌పిగా పని చేస్తున్న షేక్ అబ్దుల్ అజీజ్‌ను గుంటూరు ఈస్ట్ డిఎస్‌పిగా నియమించారు.

# పవిత్రోత్సవాల నిర్వహణ పూర్వ జన్మసుకృతం

### ఇఓ ఎన్‌వియస్‌ఎన్ మూర్తి

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీ శ్వరాలయంలో నిర్వహిస్తున్న పవిత్రోత్స వాల్లో



పవిత్రోత్సవాలలో పాల్గొన్న ఇఓ ఎన్‌వియస్‌ఎన్ మూర్తి

భాగంగా ఆదివారం స్వామి అమ్మవార్లతోపాటు పరివార దేవతలకు సమర్పించే పవిత్రాలు, పట్టు వస్త్రాలను ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భక్తి శ్రద్ధలతో కార్యనిర్వహాణాధి కారి ఎన్‌వియస్‌ఎన్ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ముక్కంటీశుడు ఇక్కడ పని చేసే అవకాశం కల్పించారన్నారు. తాను పనిచేసిన స్వల్ప కాలంలో పట్టణంలో భక్తులతో సంబంధం ఉన్న ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్స వాలు, సుబ్రమ ణ్యం స్వామి మహోత్స వాలతో పాటు వినాయక చవితి ఉత్స వాలను నిర్వహించామన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో పలు సంస్కరణలు అమలు చేసే అవకాశం లభించిందన్నారు. హుండీ ఆదాయాలు గణనీయంగా పెరిగా యన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏటా నిర్వహించే పవిత్రోత్స వాలకు సంబంధించి ఏడాదిలో తెలిసి తెలియక జరిగిన పొరబాట్లకు నివృత్తిగా నిర్వహిస్తారని ఆ అవకాశం ముక్కం టీశుడు తనకు కల్పించారని ఇఓ మూర్తి అభిప్రా యపడ్డారు. ఇక్కడ ప్రతి ఉత్స వంఓ ప్రత్యేకతే అని ఆయన వివరించారు.

**పవిత్రాల ఊరేగింపు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఐదురోజుల పాటు నిర్వహిస్తున్న పవిత్రోత్స వాల్లో భాగంగా ఆదివారం మూడో రోజు ఉత్స వాలలో ఆలయ ఇఓ ఎన్‌వియస్‌ఎన్ మూర్తి హాజరయ్యారు. ఆలయంలోని అలంకార మండపం నుంచి పట్టు వస్త్రాలును పూజలకు తరలించారు. ఆలయంలో వాటిని ఊరేగింపుగా భక్తులకు దర్శన మిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఇఓ మూర్తి, ఆలయ ప్రదాన దీక్షా గురుకుల్ డాక్టర్ స్వామినాధన్, ప్రధానార్చకులు సంబంధంగు రుకుల్, కరుణాకర్ గురుకుల్, ఎస్ఎంకె పరశురాం గురుకుల్ (అచ్చితా) అలంకార గురుకుల్ సూరిగురుకుల్, పొరోహితులు అర్ధగిరి స్వామి, తేవారం గురుకుల్ ముత్తుకుమార్ స్వామి, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, లోకేష్‌రెడ్డి, హరియాదవ్, సుదర్శనంలు వెంటరాగా పవిత్రాలను ఊరేగిం చారు. వీటిని యాగశాలకు తరలించారు. అక్కడ డాక్టర్ స్వామినాధన్ పూజలు నిర్వహించారు. హారతులిచ్చారు.

## తిరుమల సమాచారం



### శాస్త్రోక్తంగా ముగిసిన గణపతినవరాత్రులు

**తిరుమల,సెప్టెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరు మలలోని ధర్మగిరి వేదపాఠశాలలో గణపతి నవరాత్రులు పూజాకైంకర్యాలు ఆదివారం ముగి శాయి. తొమ్మిదిరోజులు ప్రతి రోజూ వినాయ కుడిని వేర్వేరు అలంకారలతో పలు రకాల వాహనాలపై వేంచేపు చేసి పూజించారు. ప్రతి రోజూ వాహనసేవకు ముందు వేదపండితులు, వేద విద్యార్థులు అంకురార్పణం, పుణ్యాహ వచనం, ధ్వజారోహణం, అగ్నిప్రతిష్టాపన, వరసిద్ధివినాయకస్వామిపూజ, సూర్యపూజ, సోమనాథపూజ, ద్వారపూజ, గణపతిహోమం, విష్ణుసహస్రనామ పారాయణం అనేక క్రతువులు నిర్వహించారు. తొలిరోజు వరసిద్ధివినాయక స్వామిగా కొలువుదీర్చి ప్రత్యేక పూజలు, నివేదనలు సమర్పించారు. చివరిరోజు ఆదివారం సిద్ధిబుద్ధిగణపతి మూషికవాహనంపై అనుగ్రహిం చారు. ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ కెఎస్ఎస్ అవధాని ఆధ్వర్యంలో వేదవిద్యార్థులు గణేశవిగ్రహాన్ని తయారుచేసి పూజలు చేశారు. ఆదివారం సాయంత్రం ధ్వజావరోహణం నిర్వ హించారు. నేటి ఉదయం వినాయకుడి విగ్రహం నిమజ్జనం జరుగుతుంది.

### 18న మొగలిచెర్ల దత్తాత్రేయ మందిరంలో లక్ష్మీగణపతిహోమం

**తిరుపతి,సెప్టెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** భాద్ర పదమాసం పౌర్ణమి ఘడియల్లో నెల్లూరుజిల్లా మొగలిచెర్లలోని దత్తాత్రేయస్వామి మందిరంలో లక్ష్మీగణపతిహోమం నిర్వహిస్తున్నట్లు వ్యవసా పక ధర్మకర్త పవనినాగేంద్రప్రసాద్ తెలిపారు. 18వతేదీ బుధవారం ఉదయం 9గంటలకు మం దిరం ప్రాంగణంలో హోమం ప్రారంభమవు తుంది. ఎంతో విశిష్టత ఉన్న ఈ హోమంలో భక్తులు ప్రత్యక్షంగా, వర్చువల్‌ద్వారాకూడా పాల్గొనవచ్చని తెలిపారు. దత్తాత్రేయమందిరం లో జరిగే ఈ లక్ష్మీగణపతిహోమంలో పాల్గొన దలచిన భక్తులు 9908973699, 9948742865 నంబర్లకు సంప్రదించి వివరాలు తెలు సుకోవచ్చని నాగేంద్రప్రసాద్ కోరారు. వర్చు



వల్‌గా పాల్గొనే భక్తులు తమ గోత్రనామాలను, వారివారి పేర్లను తెలియజేయాలని చెప్పారు.

# ఖైరతాబాద్ గణేశ దర్శనానికి భక్తుల వరద

### చివరి రోజు ఆదివారం రావడంతో అసంఖ్యాకంగా రాక

### రాత్రి పొద్దుపోయేదాకా క్యూలైన్లు

### నేడు దర్శనం బంద్

**హైదరాబాద్ (పంజగుట్ట), సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** ఖైరతాబాద్ మహా గణపతి దర్శనానికి చివరిరోజైన ఆదివారం భక్తులు సునామీలా తరలివచ్చారు, ఖైరతాబాద్, లక్డీకపూల్ పరిసర ప్రాంతాలలో ఎక్కడ చూసినా జన సందోహమే. చిన్నారులు, వృద్ధులు అనే తేడా లేకుండా తండోపతండాలుగా దేవ దేవుడి దర్శనానికి ఉరు కులు, పరుగులతో వచ్చి తమ ఇష్టదైవాన్ని కనులారా వీక్షించి భక్తి పారవశ్యంతో మునిగి పోయారు. ఖైరతాబాద్‌కు నలు వైపుల నుండి లక్షల సంఖ్యలో తరలిరావడంతో నిర్వాహకులు, అధికారులు, పోలీసులు అతికష్టం మీద అందరికీ




దర్శన భాగ్యం కల్పించారు. మరోవైపు ఖైరతాబాద్ గణేష్ సన్నిధిలో శ్రీనివాస కళ్యాణం వైభోపేతంగా జరిగింది. బడా గణేశ్ దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఖైరతాబాద్ పరిసర ప్రాంతాలలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఖైరతాబాద్, లక్డీకపూల్ మెట్రో స్టేషన్‌లు భక్తులతో కిటకిటలాడి పోయాయి. ఖైరతాబాద్ రైల్వే ట్రాక్, ఐమాక్స్, లక్డీకపూల్ మార్గాల్లో గణేషుని దర్శించుకు నేందుకు భక్తులు తరలివచ్చారు. ఉదయం నుంచి క్యూలైన్‌లలో 30 నిమిషాల నుంచి సమయం పట్టగా సాయంత్రం గంటకు పైగానే క్యూలైన్‌లలో భక్తులు వేచి ఉండవలసి వచ్చింది. ఒకవైపు తండోపతండాలుగా జనం మరోవైపు వీఐపీల తాకిడితో నిర్వాహకులు, పోలీసులు రాత్రి వరకు విపరీతంగా శ్రమించాల్సి వచ్చింది. లక్షల మంది భక్తులు వచ్చినా ఎలాంటి అవాంతరాలు లేకుండా నగర వాసులకు దర్శన భాగ్యం కల్పించినందుకు సంతోషంగా ఉందని నిర్వాహకులు ప్రకటించారు. ఇదే విధంగా నిమజ్జన కార్యక్రమం కూడా ఒక యజ్ఞంలా భావించి విజయవంతంగా పూర్తి చేయున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నేడు దర్శనం లేదని భక్తులు ఎవరూ ఇక్కడకు రావద్దని నిర్వాహకులు కోరారు.

#### గణేశ్‌ను దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం : మాజీమంత్రి హరీశ్‌రావు

భిన్నత్వంలో ఏకత్వం మన భారత జాతి సంస్కృతి అని అవసరమైనపుడు అంద రం ఒక్కటవుతామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆదివారం ఖైరతాబాద్ మహా గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ఖైరతాబాద్ గణేశ్ మహారాజ్‌ను దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

# ట్యాంక్‌బండ్ నుంచే నిమజ్జనాలు!

### పట్టుబట్టిన భాగ్యనగర్ ఉత్సవ సమితి నేతలు

### దిగివచ్చిన ప్రభుత్వం, వినాయక్‌సాగర్‌లో నిమజ్జనాలకు అనుమతి

### 12 క్రేన్‌లు, పోలీసు బలగాల బందోబస్తుతో ఏర్పాట్లు పూర్తి

**ముషీరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** ప్రతి సంవత్సరం లాగానే ఈ యేడాది కూడా ట్యాం క్‌బండ్‌పై నిమజ్జనాలకు అనుమతి లేదంటూ ప్రభుత్వం ప్రకటించి నప్పటికీ ఎట్టి పరిస్థితుల్లో వినాయక్‌సాగర్‌లోనే నిమజ్జనాలు జరిపి తీరుతా మంటూ భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి



నేతలు పట్టుపట్టటంతో చివరకు ప్రభు త్వం దిగివచ్చింది. ఆదివారం ఉదయం ట్యాంక్ బండ్‌పై వినాయక్‌సాగర్‌లోనే నిమజ్జనాలు జరగాలంటూ భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి నేతలు అక్కడ నిమజ్జ నాలు లేవంటూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను, బారికేడ్లను తొలగించి, గణేశ విగ్రహాల నిమజ్జనం ప్రారంభించారు. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ వారు ప్రజల విశ్వాసాలపై నిషేధం విధించే హక్కు ప్రభుత్వానికి లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ట్యాంక్‌బండ్‌పై అనేక సంవత్స రాలుగా వినాయక నిమజ్జనాలు జరుగుతూ ఉంటే తెలంగాణ ప్రభుత్వం, పోలీసులు కొత్త రూల్స్ తీసుకువచ్చి గణేశ ఉత్సవ సమితి భక్తుల మనోభావాలను దెబ్బ తీస్తున్నారని ఆరో పించారు. 2022, 23 సంవత్స రాల్లోనూ ఇదేవిధంగా అన్నారు కానీ చివరకు ట్యాంక్‌బండ్‌లోనే నిమజ్జనాలు జరిగాయని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా ప్రభుత్వం తక్షణమే స్పందించి, ట్యాంక్‌బండ్‌పై గణేశ నిమజ్జన ఏర్పాట్లు మధ్యాహ్నంలోగా చేయాలని, లేనిపక్షం నగరంలో ఉన్న అన్ని వినాయక మండపాల నిర్వాహకులతో కలిసి రేపు నగరవ్యాప్తంగా ఆందోళన చేసి, నగరాన్ని స్తంభింపచేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర గణేశ ఉత్సవ సమితి నాయకులు శశిధర్, ఆలె భాస్కర్, ఏ.వినయ్ కుమార్, బుచ్చిరెడ్డి, శక్తిసింగ్, మహేందర్, శ్రీరాంవ్యాస్, తదితరులు పాల్గొన్నారు.

**నిమజ్జనాలకు అనుమతి**

ఉత్సవ సమితి నేతల పట్టుబట్టటంతో దిగివచ్చిన ప్రభుత్వం ఎట్టకేలకు ట్యాంక్ బండ్‌పై నిమజ్జనాలకు అనుమతి ఇచ్చింది. మధ్యాహ్నం నుండి నిమజ్జనాలకు ఏర్పాట్లు మొదలు పెట్టారు. 12 క్రేన్‌లతో, పోలీస్ బందోబస్తు నడుమ నిమజ్జనాలు భక్తులు గణేశ నిమజ్జనాలు జరుపుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

# 19న ఆన్‌లైన్‌లో ఆర్జితసేవా టిక్కెట్లు

### డిసెంబర్ నెల కోటా ఎలక్ట్రానిక్ డిప్, 22న వర్చువల్ ఆర్జితసేవా టిక్కెట్లు



**తిరుమల,సెప్టెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేం కటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరు మల తిరుపతి దేవస్థానం రానున్న డిసెం బర్‌నెలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శ నాలు, ఆర్జితసేవలకు సంబంధించిన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. ఆర్జిత సేవా టిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్‌లో 19వతేదీ గురు వారం ఉదయం 10గంటలకు విడుదల చేస్తుం డగా 21వతేదీ వరకు బుక్‌చేసుకునే సదుపాయం ఉంది. ఇక ఆర్జితసేవా కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్స వం, సహస్రదీపాలంకరణ సేవ ల టిక్కెట్లు వర్చువల్ కోటా తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 22వతేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తోంది. ఇక ఆర్జితసేవల టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో, కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. అంగప్రదక్షణ టోకెన్లను 23వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు కోటా 24వతేదీ ఉదయం 10గంటలకు, వసతి కల్పన అదేరోజు విడుదల చేస్తారు. ఇదిలా ఉండగా శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 23వతేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తారు. వృద్ధులు దివ్యాంగులకు సంబంధించిన దర్శనాల కోటాను 23వతేదీ సాయంత్రం 3గంటలకు విడుదల చేస్తోంది. 27న శ్రీవారి సేవ కోటా విడుదలవుతుంది. భక్తులు "టిటిదేవస్థానమ్స్. ఎపి.జివొవి.ఇన్" వెబ్‌సైట్ ద్వారా బుక్‌చేసుకోవాలి.

# ప్రజాపాలన వేడుకల్లో భాగస్వామిని కాలేను

### తెలంగాణ విమోచన దినోత్సవంగా గుర్తిస్తారని బలంగా విశ్వసిస్తున్నా సిఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సెప్టెంబరు 17వ ప్రతిపాదిత ప్రజాపాలన దినోత్స వానికి ఆహ్వానించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దన్యవాదాలను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దన్యవాదాలు తెలిపారు. అయితే వాస్తవ, ఘనమైన తెలంగాణ చరిత్రను ప్రజల స్మృతిపథం నుంచి తుడిచివేసేందుకు జరుగుతున్న ప్రయ త్నంలో తాను భాగస్వామిని కాలేకపోతున్నాయని అన్నారు. ఈమేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. నిజాం నవాబు, ప్రైవేటు సైన్యమైన రజాకార్ల కిరాతక పాలన నుంచి హైదరాబాద్ సంస్థానం స్వాతంత్ర్యం పొందేందుకు ఏళ్ల తరబడి పోరాడిన విధానం, రజాకార్ల హింసకు వేలాది మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి ఈ గడ్డపై పుట్టిన బిడ్డగా మీకు తెలుసునన్నారు. వారందరి వీరోచిత పోరాటం, నిస్వార్థ త్యాగం, హృదయ విదారక పరిస్థితులను ఎదుర్కొనడం, బలిదానం కావడం ఇదే మన తెలంగాణ చరిత్ర అన్నారు. అందుకే సెప్టెంబరు 17నాడు ఆ వీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రస్తుత తరానికి మన పెద్దల ధైర్య సహాసాలను తెలి యజేసి జాతీయ భావన కల్పించాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. విమోచన చరిత్రను వారికి అందజేయాల్సి న బాధ్యత మనపై ఉందన్నారు. ఇంతటి పవిత్రమైన, స్ఫూర్తిదాయకమైన రోజును, వేలాది మంది త్యాగాల ఫలితమైన విమోచన దినోత్స వానికి పేరు మార్చి చరిత్రలో ఏమీ జరగలేదనట్లుగా, పరిపాలన నియంతరాజు నుంచి ప్రజాస్వామ్యానికి మారడం మాత్రమే జరిగిందన్నట్లుగా చెప్పడం, ప్రజల దృష్టిని మరల్చడేమనని అర్ధమవుతుం దన్నారు. దీంతో పాటు తుష్టీకరణ రాజకీయాలను ప్రోత్స హిం చినట్లు అవుతుందన్నారు. దీనికి భిన్నంగా ప్రధా నమంత్రి నరేంద్రమోడి గత కొన్ని సంవత్స రాలుగా సెప్టెంబరు17న రోజుల తెలంగాణ వీరు ల త్యాగాలను స్మరించుకునేలా, వారికి ఘనంగా నివాళులు అర్పించేలా, తెలంగాణ విమోచన దినోత్స వాన్ని ఘనంగా అధికారికంగా నిర్వహిస్తు న్నామన్నారు. అందుకే వాస్తవ, ఘన మైన తెలంగాణ చరిత్రను ప్రజల స్మృతిపథం నుంచి తుడిచివేసేందుకు జరుగుతున్న ప్రయత్నంలో తాను భాగస్వామ్యంకావడంలేదని పేర్కొన్నారు. సెప్టెంబరు 17వతేది అత్యంత ప్రాధా న్యత కలి గిన రోజులగా మీరు గుర్తించి కార్యక్ర మాన్ని నిర్వహించాలనుకోవడం సంతోషకరమన్నారు.

# నిమజ్జనం వరకు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి

### పోలీసు అధికారులతో విడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ కొత్వాల్ దిశానిర్దేశం

**హైదరాబాద్ (పంజగుట్ట,) సెప్టెంబరు 15 ప్రభా తవార్త:** నగరంలలో బందోబస్తు, ట్రాఫిక్ క్రమ బద్ధీకరణ, నిఘా వ్యవస్థను పటిష్టం చేయడం, అసాంఘిక శక్తుల కదలికలను కనిపెట్టడం తదితర అనేక సవాళ్ళను ఎదుర్కొని గణేష్ నిమజ్జనం విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నగర పోలీసు కమీషనర్ సివి ఆనంద్ వివరించారు. ఆదివారం నగరంలోని అన్ని జోనల్ డీసీపీలు, ఎస్‌హెచ్‌వోలు, పెట్రోలింగ్, బ్లూకోర్ట్స్ సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బందోబస్తు ప్రణాళికను సిద్ధం చేసుకునేటపుడు పాటిం చాల్సి న కాలక అంశాలను నొక్కి చెప్పారు. ఆదివారం రాత్రి నుంచే భద్రతా చర్యలు, నిఘా సేకరణ వంటి విషయంలో మరింత జూగురూకతతో వ్యవహరించాలన్నారు. బ్లూకోర్ట్స్, పెట్రోలింగ్ బృందాలు లేన్‌లు, బైలైన్‌లు, మిక్సిడ్ కమ్యూనిటీ ప్రాంతాలలో పెట్రోలింగ్‌ను పెంచాలని ఆదేశించారు. గత సంవత్స రం లోపాలను ప్రస్తావిస్తూ బషీర్‌భాగ్, ఎంజే మార్కెట్ వంటి క్లిష్టమైన జంక్షన్‌లు, క్రాస్ ఓవర్ పాయింట్‌ల వద్ద పటిష్టమైన ట్రాఫిక్ ఎనిర్వహణ ఆవశ్యకతను ఆయన అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వివిధ జంక్షన్‌ల నుంచి క్రిటికల్ జంక్షన్‌ల వద్దకు వచ్చే వాహనాలను దామాషా ప్రకారం నిర్వహించాలని ఆయన సూచించారు. ఆలస్యం చేయకుండా విగ్రహాలు తరలించేలా నిర్వాహకులను ప్రోత్స హిం చాలని, అవసరమైన అన్ని బందోబస్తులు అందించాలని డీసీపీలను ఆదేశించారు. బలగాల వసతి, బాహ్యాశక్తుల బ్రీఫింగ్, కమ్యూనికేషన్ వ్యవస్థలు, విధ్వంసక నిరోధక తనిఖీలు, సోషల్



మీడియా పర్యవేక్షణ, షీటీమ్స్, కెమరా మౌంటెడ్ వాహనాల విస్తరణ అలాగే అదనపు ప్లాటూన్‌ల వ్యూహాత్మక విస్తరణకు సంబంధించి కీలకంగా వ్యవహరిం చాలని ఆయన కోరారు. అదేవిధంగా 19 వ తేదీన జరిగే మిలాద్ ఉన్ నబీ ఊరేగింపు ఏర్పాట్లు, ఇతర కార్యాచరణ అంశాలపై కూడా ప్రత్యేకంగా దృష్టిపెట్టాలన్నారు. సమావేశంలో అదనపు కమీషనర్ విక్రమ్ సింగ్‌మాన్, నగర ట్రాఫిక్ అదనపు కమిషనర్ విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### కొండకు వస్తే..క్యూఆర్‌స్కాన్‌తో

# గమ్యస్థానాల సమాచారం

**తిరుమల,సెప్టెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** సహ జంగానే కలియుగవైకుంఠమ్ తిరుమలకు వచ్చిన భక్తులు తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రం దాటుకుని తిరుమలకొండపై జిఎన్‌సి టోల్‌గేట్ వస్తే అక్కడ నుంచి ఎటువెళ్ళాలో తెలియని ఆయోమయంలో ఉంటారు. అలాంటి భక్తులకు సులువుగా శ్రీవారి ఆలయం, పద్మావతి విచారణ కార్యాలయం, సిఆర్‌ఓ, రాంభగీచా అతిదిగృ హాలు, వరాహస్వామి విశ్రాంతి భవనాలు, కల్యా ణవేదిక తదితర ప్రాంతాలకు చేరుకునేందుకు ఇబ్బందులు పడుతుంటారు. ఇప్పుడు అలాంటి అయోమయం, తికమక లేకుండా భక్తులకు సౌలభ్యంగా భక్తుల అరచేతిలో తిరుమల "మార్గదర్శిని"పేరుతో టిటిడి క్యూఆర్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. దేశవిదేశాల నుండి తిరుమలకు చేరుకున్న భక్తులు ఆండ్రా యిడ్ ఫోన్ చేతిలో ఉంటేచాలు....కొండపై ఎవ రినీ అడగకుండా ఒక చోటనుంచి మరోచోటుకు సులువుగా చేరుకునేలా సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించింది. తిరుమలలో టిటిడికి సంబం ధించిన అతిది గృహాలు, వసతిసముదాయాలు, వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లు, లడ్డూకౌంటర్లు, ఆస్పత్రి, పోలీసుస్టేషన్లు, విజిలెన్స్ కార్యాల యాలు ఇలా భక్తులకు అవసరమైన దాదాపు 40 విభాగాల సమాచారాన్ని టిటిడి క్యూఆర్ కోడ్‌లోనిక్షిప్తం చేసింది. భక్తులు బస్టాండ్‌లో దిగి సిఆర్‌ఓ, అదనపు ఇఓ కార్యాలయం, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ ఇలా ఎక్కడకు అవసరమైతే అక్కడకు చేరుకునేలా టిటిడి వివిధ ప్రాంతాల్లో అందుబాటులో ఉంచిన క్యూఆర్‌కోడ్‌ను తమ మొబైల్‌ఫోన్‌లో స్కాన్‌చేస్తే వారికి విభాగాల వారీగా పేర్లు కనిపిస్తాయి. టిటిడి ఇంజనీరింగ్, ప్రజాసంబంధాల విభాగం తయారుచేసిన ఈ విధానం యాత్రికులకు సులువుగా మారింది.

pnb Housing Finance Limited
Ghar Ki Baat

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22, కె.జి. మార్గ్, న్యూఢిల్లీ-110001.
ఫోన్లు : 011-23357171, 23357172, 23705414, వెబ్‌సైట్: www.pnbhousing.com

విశాఖపట్నం బ్రాంచి : PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, సవిత ఎడిఫైస్, 2వ అంతస్తు, సంపత్ వినాయక ఆలయం రోడ్డు, అలెన్‌సోలీ షోరూం పైన, విశాఖపట్నం- 530003.

**తేదీనాటికి సవరించిన విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క ఛాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన**

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (ఇటుపై చట్టంగా రిఫర్ చేయబడును) యొక్క ఛాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("PNBHFL" గా ఇటుపై రిఫర్ చేయబడును) డిమాండు నోటీసును జారీ చేసినారు. ఇన్‌స్టాల్‌మెంట్లు/వడ్డీ తిరిగి చెల్లించని కారణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/నేషనల్ హౌసింగ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం మీ అకౌంట్ నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడిన కారణంగా, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహరుణ గ్రహీతలు/హామీదారులందరికీ మా అధీకృత అధికారి ద్వారా సదరు డిమాండు నోటీసు జారీ చేయబడినది. అసలు, వడ్డీ వగైరాల యొక్క ఇన్‌స్టాల్‌మెంట్ల చెల్లింపులో మీరు విఫలమైనారు. రావలసిన బకాయి మొత్తం దిగువ పేర్కొనబడినది. తదుపరి కారణాల వలన మేము భావించునది ఏమనగా, డిమాండు నోటీసులను స్వీకరించేందుకు నిరాకరించినారు. మరియు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద అవసరమైన విధంగా ఈ డిమాండు నోటీసు ప్రచురించబడినది. అప్ టు డేట్ వడ్డీ మరియు ఛార్జీలతో పాటు పైన తెలిపిన మొత్తం ఈ డిమాండు నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా PNB HFL కు చెల్లించవలెనని మీకు ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది, లేనిచో రుణగ్రహీతలు మరియు హామీదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనం చేసుకొనుటతో పాటు సెక్యూర్డ్ ఆస్తులు అన్ని లేదా ఏదైనా ఒకటి లేదా అంతకు మించి దానిపై సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) యొక్క ఏర్పాట్లు అన్ని లేదా ఏదైనా దాని క్రింద PNBHFL ద్వారా తగు విధమైన చర్యలు తీసుకొనబడును. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యొక్క విభాగం 13 ఉప విభాగం (8) నిర్దేశాల ప్రకారం మీరు గమనించవలసినది ఏమనగా, ఇట్టి ప్రకటన ప్రచురణ తేదీ నాటికి PNB HFLకి బకాయిపడ్డ మొత్తాన్ని అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతోపాటుగా వాపసు/చెల్లించవచ్చును. లేనిచో తనఖా పెట్టబడిన ఆస్తులను బహిరంగ వేలం, కొటేషన్ల ఆహ్వానము, ప్రజానీకం నుండి టెండరు లేదా ప్రైవేటు ఒప్పందం ద్వారా విక్రయించబడును. తదుపరి గమనించవలసినది ఏమనగా, ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా PNB HFL ద్వారా వెచ్చించబడిన ఛార్జీలు, వ్యయాలు మరియు ఖర్చులతో కూడిన పూర్తి మొత్తాన్ని తనఖా పెట్టబడిన ఆస్తులను బహిరంగ వేలము, కొటేషన్ల ఆహ్వానము, ప్రజానీకం నుండి టెండర్లు లేదా ప్రైవేటు ఒప్పందానికి మునుపు చెల్లించని పక్షంలో సదరు ఆస్తులను తిరిగి పొందలేరు మరియు తదుపరి మీరు తెలుపబడిన చట్టము యొక్క 13(13) ప్రకారం పైన పేర్కొన్న తనఖా ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఏదేని ఇతర రూపంలో బదలాయింపు నుండి నిషేధింపబడతారు.

| క్ర సం. | రుణ అకౌంట్ నంబరు(లు) | రుణగ్రహీత & సహరుణగ్రహీత పేరు/చిరునామా | హామీదారు (లు) పేరు | తనఖా పెట్టిన ఆస్తి(లు) | డిమాండు నోటీసు తేదీ | డిమాండు నోటీసు తేది నాటికి O/s మొత్తం |
|---|---|---|---|---|---|---|
| 1. | HOU/VSKP/1221/942675, B.O. విశాఖపట్నం | శ్రీ సునిల్ కుమార్ బుడుమూరు S/o బుడుమూరు వీరాటరావు పట్నాయిక్. ఇం.నం.94010 ఫ్లాట్ నం 301 బ్యాంక్ ఆఫ్ బరోడా బిల్డింగ్, మద్దిలపాలెం, రత్నాని మిల్క్ ఫుడ్స్ ఎదుట, పిఠాపురం కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530013. వద్ద కూడా అందుబాటులో : సూర్య తేజ హెల్త్ కేర్ & ఫార్మాస్యూటికల్స్, ఇం.నం.54 6 263 సాయి నిలయం, గ్రౌండ్ ఫ్లోర్ 1, రామాలయం వీధి దగ్గర, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ 530003. శ్రీమతి సుజాత బుడుమూరు సునిల్ కుమార్ W/o సునిల్ కుమార్ బుడుమూరు, ఇం.నం. 94010 ఫ్లాట్ నం. 301, బ్యాంక్ ఆఫ్ బరోడా బిల్డింగ్, మద్దిలపాలెం, రత్నాని మిల్క్‌ఫుడ్స్ ఎదుట, పిఠాపురం కాలనీ, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్-530013. ఇద్దరూ వద్ద కూడా అందుబాటులో: ఫ్లాట్ నం. TF 3, 3వ అంతస్తు, ఇం.నం.: 9 8 1 12, శ్రీ సూర్యా రెసిడెన్సీ, మధురవాడ, గ్రామం, శ్రీవల్లీనగర్, UBI బ్యాంక్ దగ్గర, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530048. M/s సూర్యతేజ హెల్త్ కేర్ ఫార్మాస్యూటికల్స్ దాని ఏకైక యజమానిచే ప్రాతినిధ్యం సునిల్ కుమార్ బుడుమూరు, ఇం.నం.54 6 263 సాయి నిలయం గ్రౌండ్ ఫ్లోర్ 1, రామాలయం వీధి దగ్గర, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్- 530003. | NA | మధురవాడ రిజిస్ట్రేషన్ ఉప జిల్లా మరియు గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని మధురవాడ గ్రామం యొక్క సర్వే నం. 15/4A పార్టుచే కవర్డ్ శ్రీవల్లీ నగర్ ప్రాంతం వద్ద వున్న "శ్రీ సూర్య రెసిడెన్సీ" యొక్క స్టిల్ట్ ఫ్లోర్‌లో 70చ. అడుగుల కొలత ఒక కార్ పార్కింగ్ మరియు నం. 116515 M0/5008883 విద్యుత్ సర్వీస్ కనక్షన్, ఆస్తి పన్ను అసెస్‌మెంట్ నం. 1086547554, TF-3, ఇం.నం.9-8/1/12 కలిగిన 3వ అంతస్తులో (కామన్ ఏరియాలు కలుపుకొని) 1916 చ.అడుగుల కొలత ఫ్లాట్ నం. TF-3తో కలిపి 612 చ.గజాల మొత్తం విస్తీర్ణంలో అవిభాజ్యమైన వాటా మరియు అవిభాజ్యమైన 70చ.గజాలు లేదా 58.529 చ.మీటర్ల కొలత మొత్తం ఆ స్థలం అంతా. మొత్తం ఆస్తిసరిహద్దులు ఈ విధంగా: తూర్పు: యం.వెంకట కృష్ణ మరియు ఇతరులకు చెందిన ఆస్తి. దక్షిణం : 12 అడుగుల వెడల్పు రోడ్. పడమర : బొత్త పైడితల్లికి చెందిన ఆస్తి. ఉత్తరం: అచ్యుతరావుకు చెందిన ఆస్తి. | 06-09-2024 | రూ.37,10,631.62/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల పదివేల ఆరు వందల మరియు ముప్పై ఒకటి మరియు అరవై రెండు పైసా మాత్రమే) 04.09.2024 నాటికి |

ప్రదేశము: విశాఖపట్నం, తేదీ: 15.09.2024 సం/-. అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

16-9Pg6exHMNWJQE.qxd OK:16-9Pg6exHMNWJQE.qxd 1/1/02 7:31 AM Page 1





వరద బాధితుల కోసం రూ.రెండు కోట్లు విరాళం అందిస్తున్న కాంటినెంటల్ కాఫీ ప్రతినిధులు

## వరద బాధితులకుకోసం పలువురు విరాళాలు అందజేత

**విజయవాడ సెప్టెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** వరద బాదితుల కోసం పలువురు దాతలు సీఎం వరద సహాయక నిధికి భారీగా విరాళాలు అందించారు. సీఎం చంద్రబాబును హైదరాబాద్ లో ఆదివారం కలిసి సీఎం సహాయ నిదికి చెక్కులు అందించారు. వీరికి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపి, అభినందించారు. విరాళాలు అందించిన వారిలో జివేకే ఫౌండేషన్ చైర్మన్ జీవేకే రెడ్డి, జీవీ సంజయ్ రెడ్డి రూ.5 కోట్లు. కాంటినెంటల్ కాఫీ తరపున చల్లా శ్రీశాంత్ రూ.1 కోటి 11 లక్షలు. చల్లా రాజేంద్రప్రసాద్ ఫ్యామిలీ ఫౌండేషన్ తరపున చల్లా అజిత రూ.1 కోటి. కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ చైర్మన్ అరుణ్ అలగప్ప, ఎండీ శంకర్ సుబ్రహ్మణ్యం రూ.1కోటి 50 లక్షలు. ట్రైజియా టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ వేములపల్లి అశోక్, రోహిత్ వేములపల్లి రూ.1 కోటి. లారస్ ల్యాబ్స్ ఫౌండర్ సీఈఓ డాక్టర్ సత్యనారాయణ చావా, నాగరాణి చావ రూ.1 కోటి, చలసాని చాముండేశ్వరి శ్రీరామ్ రూ. 25 లక్షలు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ రూ.2 లక్షలు. నరసింహారావు రూ.2 లక్షలు అందించారు.

## డిప్యూటీ సీఎం పవన్ పిలుపుతో వరద బాధితులకు ఉచితంగా మందులు

**విజయవాడ సెప్టెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు ముందుకురావాలని ఉప ముఖ్య మంత్రి పవన్‌కల్యాణ్ పిలుపును ఇచ్చారు. దీంతో వివిధ ప్రజాసంఘాలు, ప్రముఖులు, వ్యాపారవేత్తలు సానుకూలంగా స్పందిస్తున్నారు. మేము సైతం అంటూ సేవా కార్యక్రమాలు చేపడు తున్నారు. విజయవాడకు చెందిన డి.డి. రెమిడీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.40 లక్షలు విలువ చేసే అత్యవసర మందుల కిట్లను పంపిణీ చేసేందుకు ముందుకొచ్చింది. మందులతో కూడిన వాహనాన్ని జనసేనపార్టీ కేంద్ర కార్యాలయం వద్ద ఆపార్టీ ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. విజయ వాడలోని వైద్యశిబిరాల్లో ఈకిట్లను అందుబాటులో ఉంచనున్నట్లు డి.డి. రెమిడీస్‌సంస్థ ప్రతినిధి తెలిపారు.

## 17 నుంచి అక్టోబరు 2 వరకు స్వచ్ఛతా హీ సేవా..

**విజయవాడ సెప్టెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** స్వచ్ఛభారత్ దినోత్సవం సందర్భంగా ఈ నెల 17 నుంచి అక్టోబరు 2 వరకు స్వచ్ఛతా హీ సేవా 2024 కార్యక్రమం నిర్వహిస్తామని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండీ గంధం చంద్రుడు తెలిపారు. విజయవాడలో రాష్ట్రస్థాయి భాగస్వామ్య సంస్థలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. స్వభావ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత ఇతివృత్తంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి పురపాలక పట్టణాభివృద్ధి శాఖల సమన్వయంతో 15 రోజులపాటు రోజుకో శుభ్రతా కార్యక్రమం చేపడతాం. అక్టోబరు 2న గాంధీ జయంతి సందర్భంగా ముగింపు వేడుకలు జరుపుతాం అని తెలిపారు. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పరిశుభ్రత సంబంధించిన కార్యకలాపాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

## వైఎస్సార్సీలో యాంకర్ శ్యామలకు కీలక పదవి..

**విజయవాడ సెప్టెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రఖ్యాత తెలుగు బుల్లి తెర యాంకర్ శ్యామలకు వైకాంగ్రెస్ పార్టీలో కీలక పదవి లభించింది. ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో ఘోర ఓటమి, ఆ తర్వాత కీలక నేతలు పార్టీని వీడుతుండడంతో వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి కేంద్రకరించారు. అందులో భాగంగా మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు పార్టీలో కీలక బాధ్యతలను అప్పగించడం చేస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే కొన్ని జిల్లాలకు కొత్త అధ్యక్షులను కూడా నియమించారు. నియోజకవర్గాన ఇన్‌ఛార్జీలకూ స్థానచలనం కల్పించారు. తాజాగా పార్టీకి నలుగురు కొత్త అధికార ప్రతినిధులను నియమించారు. మాజీ మంత్రి ఆర్‌కే రోజా, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, జూపూడి ప్రభాకర్ రావులను అదికార ప్రతినిధులుగా అపాయింట్ చేశారు. ఇదే జాబితాలో ప్రముఖ యాంకర్ శ్యామలకు కూడా చోటు దక్కడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కాగా, మొన్నటి ఎన్నికల్లో



వైసీపీ తరపున శ్యామలప్రచారం చేసిన విషయం తెలిసిందే. పిఠాపురం వేదికగా జనసేనాని పవన్ కల్యాణ్ ను విమర్శించిన శ్యామలపై జనసేన టీడీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులు తీవ్ర స్థాయిలో ట్రోల్స్ చేశారు. అప్పటికే ఆమె పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తోన్నప్పటికీ పార్టీపరంగా ఎలాంటి హోదా కూడా ఉండేది కాదు. ఇప్పుడు ఆమెకు పార్టీ అధికార ప్రతినిధిగా హోదా లభించింది. దాంతో యాంకర్ శ్యామల ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రవేశించారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పాతపద్ధతులు రద్దు

**విజయవాడ సెప్టెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పాత పద్దతులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రద్దు చేసింది. న్యాయస్థానాల్లో జడ్జిలు తరహాలో సబ్ రిజిస్ట్రార్లు కూర్చునే విధానానికి స్టాంపులు రిజిస్ట్రేషన్‌ల శాఖ ఇక అనుసరించకూడదని నిర్ణయించింది. ఇందుకు సంబంధించి రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ సిసోడియా ప్రత్యేక అధ్యయనం చేసారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు రూపు రేఖలు మార్చే అంశంపై ప్రభుత్వానికి రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ సిసోడియా మంత్రి అనగని సత్య ప్రసాద్ ప్రతిపాదనలు పంపారు. క్షేత్రస్థాయి పర్యటనలు నేపథ్యంలో తాము గమనించిన ఆఫీస్ సెటప్‌లో మార్పులు తీసుకురావాలని నిర్ణయం తీసుకుని అమలు చేసేందుకు ఉత్తర్వులు జారీ చేశారు. అన్ని ప్రభుత్వ ఆఫీసుల్లో ఉన్నట్టుగానే సబ్ రిజిస్ట్రార్ల సీటింగ్ ఆరేంజ్మెంట్ ఉండేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ పేర్కొనింది. ఇక, సబ్ రిజిస్ట్రార్లు కూడా సామాన్యులేననే భావన కలిగేలా రెవెన్యూ శాఖ కసరత్తు చేస్తోంది. సబ్ రిజిస్ట్రార్ కు ఉన్న ఎత్తైన పోడియం సీటింగ్ చుట్టూ వున్న రెడ్ క్లాత్ తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. సబ్ రిజిస్ట్రార్ చైర్ కూడా ఫ్లోర్ హైట్‌లో ఉండాలని ఆయన చుట్టూ ఎలాంటి పార్టిషన్ ఉండకూడదని ఆదేశాలు ఇచ్చింది. భూములు రిజిస్ట్రేషన్‌ల ద్వారా ప్రభుత్వానికి ఆదాయ వచ్చేలా చేసే సామాన్య ప్రజలకు ఆఫీస్‌లో అత్యధిక గౌరవం ఉండాలని అని వెల్లడించింది.

రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యే వరకు వచ్చినవారు నిలబడి వుండే విధానానికి స్వస్తి పలికారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆలస్యం అయితే వారికి టీ, మంచినీరు ఆఫర్ చేసి గౌరవించాలని ఈ మేరకు రెవెన్యూ స్పెషల్ ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు.

## ఎన్నికలు జరిగే 5 రాష్ట్రాల్లో ఓట్ ఫర్ ఓపీఎస్

### 26న జిల్లా కేంద్రాల్లో ఎన్‌పీఎస్‌కి వ్యతిరేకంగా ప్రదర్శనలు

### ఎన్‌ఎంఓపీఎస్ సెక్రటరీ జనరల్ స్థితప్రజ్ఞ

**హైదరాబాద్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** దేశంలో జరగనున్న 5 రాష్ట్రాల ఎన్నికల్లో ఓట్ ఫర్ ఓపీఎస్ విధానాన్ని కొనసాగించాలని నేషనల్ మూవ్‌మెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్(ఎన్ఎంఓపీఎస్) తీర్మానించింది. ఆదివారం న్యూఢిల్లీలోని సుర్జీత్ భవన్‌లో ఎన్ఎంఓపీఎస్ నేషనల్ ఎగ్జిక్యూటివ్ సమావేశం జరిగింది. సమావేశంలో సంఘం జాతీయ అధ్యక్షులు విజె బంధు, సెక్రటరీ జనరల్ స్థితప్రజ్ఞ పాల్గొన్నారు. సమావేశంలో చేసిన తీర్మానాలను ఎన్ఎంఓపీఎస్ సెక్రటరీ జనరల్ స్థితప్రజ్ఞ మీడియాకి తెలిపారు. దేశంలో ఎన్నికలు జరగనున్న మహారాష్ట్ర, హర్యానా, జమ్ము కాశ్మీర్, ఝార్ఖండ్, ఢిల్లీలో ఓట్ ఫర్ ఓపీఎస్‌ను కొనసాగించాలని తీర్మానించినట్టుతెలిపారు. సమావేశంలో 22 రాష్ట్రాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారని తెలిపారు. అందరూ కూడా ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించినట్టు ఆయన తెలిపారు. యూపీఎస్ విధానం వ్యతిరేకిస్తూ తీర్మానించారని.. దేశ వ్యాప్తంగా ఎన్‌పీఎస్‌ను రద్దు చేసి.. పాత పెన్షన్‌ను అమలు చేయాలన్నారు. ఈ నెల 26న దేశంలోనిన అన్ని జిల్లా కేంద్రాల్లో యూపీఎస్, ఎన్‌పీఎస్‌కి వ్యతిరేకంగా ప్రదర్శనలు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు.

ఎన్ఎంఓపీఎస్ జాతీయ కన్వెన్షన్‌ను డిసెంబర్ 15న నిర్వహిం చాలని నిర్ణయించినట్టు స్థితప్రజ్ఞ తెలిపారు. ఇటీవల కేంద్రం ప్రవేశ పెట్టిన పెన్షన్ సంస్క రణలో కూడా 99,77,165 మంది ఉద్యో గుల నుంచి వసూలు చేసిన రూ. 10,53,850 కోట్ల పెన్షన్ నిధులు కూడా కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్లనున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

# విద్యారంగాన్ని తీర్చిదిద్దుతాం

### విద్యాశాఖ మంత్రి లోకేశ్

**విజయవాడ సెప్టెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఉన్నత విద్యారంగాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతామని రాష్ట్ర మానవవనరుల శాఖ గత ప్రభుత్వం ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్యవరకు నిర్వీర్యం చేసినట్లు ఆరోపించారు. ఉన్నతవిద్యారంగాన్ని ఒక దారిలో పెట్టడానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు విద్యాశాఖ మంత్రి లోకేశ్ తెలిపారు. "ఎక్స్" వేదికగా ఆయన తన ఖాతాల్లో చేసిన పోస్టులోకుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయం సిబ్బందికి ఏడాది నుంచి జీతాలు నిలిపివేసి వైకాపా పాలకులు రాక్షసానందం పొందారు. ఈ విషయాన్ని అక్కడి ఉద్యోగులు నా దృష్టికి తెచ్చిన వెంటనే పెండింగ్ జీతాలు రై.2.86 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చాం అని వెల్లడించారు. రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునీక విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేసామన్నారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలను ఆహ్వానిస్తామన్నారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు చరణ్‌నాయక్‌కు మంత్రి నారా లోకేశ్ రూ.3 లక్షల సాయం అందజేశారు. ఈ మొత్తాన్ని ఫ్రెడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త బద్దయ్య చరణ్‌నాయక్‌ల ద్వారా



అందజేసినట్లు తెలిపారు. విద్యతో పాటు క్రీడా రంగంలోను ప్రభుత్వం సహకారం అందిస్తాం దన్నారు. గత ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తామంటూ వందల కోట్లు రూపాయలు అక్రమాలకు పాల్పడిందన్నారు.

## ఇ-క్రాప్ నమోదుకు గడువు పెంపు

**విజయవాడ సెప్టెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో ఖరీఫ్ పంటలకు ఈ-క్రాప్ నమోదుకు గడువును ప్రభుత్వం పొడిగించింది. తొలుత ఈనెల 15 వరకు గడువు విధించగా తాజాగా ఈనెల 30 వరకు పెంచింది. ఈ క్రాప్ నమోదు చేస్తేనే పంటల బీమా అమలు అవుతుందని ఏవో కాత్యాయని ఆదివాంర ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే ఆ విషయాన్ని స్పష్టం చేసింది. పిఎంఎఫ్‌బివై వాతావరణ ఆధారిత పంటల బీమాను ప్రభుత్వం అమలు చేస్తోంది. ఖరీఫ్ కాలానికి ఎంపిక చేసిన పంటలకు ఉచితంగా బీమా కల్పిస్తుండగా, రబీకి రైతులు బీమా ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని ఏవో రైతులకు సూచించారు.

# దసరాకు ముస్తాబవుతున్న ఇంద్రకీలాద్రి: 18న గిరిప్రదక్షణ

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** దుర్గమ్మ ఆలయం దసరా ఉత్సవాలకు ముస్తాబవుతోంది. ఆలయ సిబ్బంది, అధికారులు అంతా ఉత్సవ ఏర్పాట్లలో తలమునకలయ్యారు. క్యూలైన్ల నిర్మాణం జరుగుతోంది. ఆలయానికి చూడముచ్చటైన రంగులతో హంగులద్దుతున్నారు. ఇఓ కెఎస్ రామారావు దసరా ఉత్సవాల ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పలు సూచనలు చేస్తూ పనులను వేగవంతం చేస్తున్నారు.

**ఈనెల 18న గిరిప్రదక్షణ:** ప్రతి పౌర్ణమి పర్వదినాన నిర్వహించే గిరి ప్రదక్షణ బుధవారం నిర్వహిస్తామని ఆలయ ఇఓ కెఎస్ రామారావు వెల్లడించారు. ఉదయం 5.55లకు ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షణ ప్రారంభానికి ముందుగా గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాతకు పూజలాచరించి ప్రారంభిస్తామన్నారు. విద్యాధరపురం, కుమ్మరిపాలెం, నాలుగుస్తంబాల సెంటర్, సితార, కబేళా, పాలఫ్యాక్టరీ, బ్రాహ్మణవీధి గుండా శ్రీ అమ్మవారి ఆలయం వరకు గిరి ప్రదక్షణను నిర్వహిస్తామన్నారు. భక్తులు ఈ గిరి ప్రదక్షణలో పాల్గొని శ్రీ అమ్మవారి కృపకు పాత్రులుకావాలన్నారు.

**లోకరక్షణార్థం సూర్యోపాసన సేవ:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం నాడు అర్చకస్వాములు లోకసంరక్షణార్థం సూర్యోపాసన సేవను వేదోక్తంగా నిర్వహించారు. ఆదిత్యహృదయం, అరుణపారాయణ, సూర్యాష్టకం, సూర్యస్తుతి,



రంగులతో ఆలయాన్ని ముచ్చటగా సిద్ధంచేస్తున్న దృశ్యం, సిద్ధం చేస్తున్న క్యూలైన్లు

తదితర మంత్రపఠనాల నడుమ ద్వాదశాదిత్యులను ఆహ్వానించి చందన, తాంబూలాది సేవలందించిన అనంతరం ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు.

**దుర్గమ్మ ఆలయం రద్దీ:** ఆదివారం సందర్భంగా దుర్గమ్మ దర్శనానికి పెద్దఎత్తున భక్తులు దర్శించుకున్నారు. వారికి త్వరితంగా దర్శనమయ్యేలా ఇఓ కెఎస్ రామారావు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉదయాస్తమాన సేవలైన సుప్రభాతం, లక్ష కుంకుమార్చన, శాంతికళ్యాణం, చండీహోమం, సంధ్యాహారతుల లో భక్తులు పాల్గొన్నారు.

దుర్గమ్మను శనివారం ఏపి ముఖ్యమంత్రి కార్యదర్శి పిఎస్ ప్రద్యుమ్న దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి దర్శనానంతరం ఇఓ కెఎస్ రామారావు శ్రీ అమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలనందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**ఆలయాభివృద్ధికి లక్ష విరాళం:** దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివారి ఆలయాభివృద్ధికి ఆలయ ప్రధానార్చకులు ఎల్‌వీఎస్ బద్రీనాథ్‌బాబు కుటుంబసభ్యులు రు.1లక్ష విరాళాన్ని శనివారం ఆలయాధికారులకు అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి అనంతరం శ్రీ అమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలనందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**ఆకట్టుకున్న హారికథాగానం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే ధర్మపథంలో భాగంగా శనివారం హారికథాభాగవతార్ నెమ్మలూరు చంద్రశేఖర్ ప్రదర్శించిన హరికథాగానం భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా భక్తులు భక్తితన్మయాలతో హారికథాగానాన్ని ఆద్యంతం వీక్షించి హర్షాతిరేకాలను వెల్లడించారు. ఇటువంటి కళా ప్రదర్శనలను అందించడానికి ఇఓ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ సందర్భంగా ఈఓ చంద్రశేఖర్‌ను సన్మానించి దుర్గమ్మవారి ప్రసాదం అందించారు. అనంతరం మాట్లాడుతూ కళాకారులను కళలను భక్తులకు చేరువ చేయడానికి శ్రీ అమ్మవారి కళావేదికపై ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ హారికథాగానానికి తబలా తో లక్ష్మీనారాయణ , హార్మోనియంతో వై అప్పారావు లు సహకరించారు.

**దుర్గమ్మకు నృత్యనీరాజనం**

దుర్గమ్మకు ఆదివారం కళావేదికపై కళాకారులు నృత్యనీరాజనాలర్పించారు. భక్తజనం ఈ నాట్యవిన్యాసాలను తిలకించి భక్తిపారవశ్యంతో హర్షామోదాలు తెలిపారు.

## తెలుగురాష్ట్రాల వరద బాధితులకు 'దివీస్' రూ.15 కోట్ల విరాళం

**విజయవాడ,సెప్టెంబరు 15,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇటీవల తెలుగు రాష్ట్రాలలో సంభవించిన వరదల నేపథ్యంలో ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రజలను ఆదుకునేందుకు సామాజిక భాధ్యతగా విరాళాలు అందించాలని ఇచ్చిన పిలుపు మేరకు దివీస్ లేబరరేటరీస్ యాజమాన్యం ఉభయ తెలుగు రాష్ట్రాలకు రూ.15 కోట్ల విరాళం అందించినట్లు దివీస్ లేబొరేటరీ మేనేజింగ్ డైరెక్టర్ దివి మురళి తెలిపారు. ఆ మేరకు ఆదివారం మీడియాకు ప్రకటన విడుదల చేసారు. వరద ముంపు వార్త వినగానే రూ.5 కోట్లు వరద భాధితులకు తక్షణ సహాయంగా విజయవాడ నగరం, పరిసర ప్రాంతాల్లో వరద ముంపుకు గురైన ప్రాంతాలలో భాధితులకు ఆహారం అందించేందుకు సైతం 16 లక్షల ఆహార పొట్లాల పంపిణీ నిమిత్తం అక్షయ పాత్ర ఫౌండేషన్‌కు రూ.5 కోట్ల రూపాయలను ఫౌండేషన్‌కు ఇవ్వడం జరిగిందని, మరో రూ.5 కోట్ల విరాళం చెక్కునుదివీస్ సంస్థ సిఇఓ డాక్టర్ కిరణ్ ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు హైదరాబాదు లోని స్వగృహంలో అందచేశారు. ఈ సందర్భంగా దివి మురళి మాట్లాడుతూ దివీస్ లేబరోటరీ యాజమాన్యం తెలుగు రాష్ట్రాల్లో ప్రకృతి విపత్తులు సంభవించిన ప్రతి సందర్భ లోను స్వచ్ఛంధంగా విరాళాలు అందచేసిందని గుర్తు చేశారు. అటువంటి ఆందోళనకర విపత్తులు సంభవించిన సందర్భంలో ప్రతి ఒక్కరూ మానవతా ధృక్పథంతో సాయం అందించాలని ఆకాంక్షించారు. వరద భాధితులు వీలైనంత వేగంగా సాధారణ జీవితం గడిపేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న చర్యలు అభినందనీయమన్నారు. మరింత మంది మానవతావాదులు కష్టకాలంలో ఉన్న భాధితులను ఆదుకునేందుకు వారి వారి ఆర్థిక సహాయం ప్రభుత్వానికి అందించేందుకు అదే సరైన సమయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సైతం రూ.5 కోట్ల విరాళాన్ని ప్రకటించి సంబంధిత చెక్కును సిఇఓ డాక్టర్ దివి కిరణ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందించినట్లు తెలిపారు.



## తెలంగాణ ముఖ్యమంత్రి ఇంటి సమీపంలో అనుమానాస్పద బ్యాగ్ కలకలం

### అప్రమత్తమైన చీఫ్ సెక్యూరిటీ వింగ్ అధికారులు

### భద్రత మరింత కట్టుదిట్టం చేయాలని ఆదేశం

**హైదరాబాద్ (పంజగుట్ట), సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్‌లోని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఇంటి సమీపంలో ఓ అనుమానాస్పదంగా గుర్తుతెలియని వ్యక్తులు బ్యాగ్‌ను వదిలివెళ్లడం కలకలం రేపింది. సీఎం ఇంటి సమీపంలో ఆదివారం ఉదయం ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు బ్యాగ్‌ను వదిలి వెళ్లడాన్ని పోలీసులు కనుగొన్నారు. వెంటనే విషయాన్ని సీఎం సెక్యూరిటీ వింగ్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంతో వారు బ్యాగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో సీఎం ఇంటివద్ద మరింత పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. అనుమానాస్పద బ్యాగ్ విషయాన్ని స్థానిక పోలీసులు పరిశీలిస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపిన డిజి స్థాయి అధికారుల సస్పెన్షన్

## నిన్న అంజనీకుమార్.. నేడు పిఎస్ఆర్ ఆంజనేయులు

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపిలో సీనియర్ ఐపిఎస్ అధికారిగా పనిచేసి డిజి హోదాలో వుండి ప్రస్తుతం ఎపి కేడర్‌లో కొనసాగుతున్న పిఎస్ ఆర్ ఆంజనేయులుపై ఎపి సర్కారు సస్పెన్షన్ వేటు వేయడం సంచలనం రేపింది. ఎపిలో డిజి హోదాలో వున్న ఓ సీనియర్ ఐపిఎస్ అధికారిపై వేటు వేయడం ఇదే తొలిసారి కాగా అంతకు ముందు తెలంగాణలో ఎన్నికల ఫలితాల వేళ డిజిపిగా వున్న అంజనీ కుమార్ కాంగ్రెస్ పార్టీ నూతన సర్కారు ఏర్పాటు చేయనుందని తెలిసిన అనంతరం పిసిసి అధ్యక్షుడుగా రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు చెప్పడం తెలిసిందే. ఎన్నికల కోడ్ అమల్లో వున్న సమయంలో డిజిపిగా వున్న అంజనీ కుమార్ ఇలా చేయడం నిబంధనలను ఉల్లంఘించడమేనని భావించిన ఎన్నికల సంఘం ఆయనను వున్న పళంగా సస్పెండ్ చేసి మరో అధికారి రవి గుప్తాను డిజిపిగా నియమి ంచింది. దీని తరువాత వారం రోజుల అనంతరం అంజనీ కుమార్‌పై వున్న సస్పెన్షన్‌ను ఎన్నికల సంఘం తొలగించాక కొత్త సర్కారు ఆయనను రోడ్ సేఫ్టీ డిజిగా ని యమించింది. కాగా తాజా విషయానికి వస్తే ఆదివారం నాడు ఎపి సర్కారు వెయిటింగ్‌లో వున్న ఎపి నిఘా విభాగం మాజీ డిజి పిఎస్ఆర్ ఆంజనేయులును సస్పెండ్‌చేసింది. ముంబాయికి చెందిన నటి నత్వాని విషయంలో నిబంధనలు పాటించకుండా అడ్డగోలుగా వ్యవహరించినందుకు పిఎస్ఆర్ ఆంజనేయులు సహా నాటి విజయవాడ కమిషనర్ కాంతి రాణా తాతా, డిఐజి విశాల్ గున్నిలపైనా ఎపి సర్కారు వేటు వేసింది. వీరిద్దరిపై వేటు వేయడం ఎలా వున్నా డిజి స్థాయిలోవున్న ఐపిఎస్ అధికారిపై వేటు పడడం ఎపిలో ఇదే తొలిసారి. పిఎస్ఆర్ ఆంజనేయులు 1992బ్యాచ్ కాగా అంజనీ కుమార్ 1990 బ్యాచ్ ఐపిఎస్ అధికారి. ఉమ్మడి ఎపిలో వీరిద్దరు అటు తెలంగాణ, ఇటు ఎపిలో పలుచోట్ల పనిచేశారు.

## సింగరేణి ఉద్యోగులకు ట్రాన్స్‌ఫర్ పాలసీ

### గనుల్లో మహిళల సేవలకు రక్షణ విధానం: సంస్థ సిఎండి బలరాం

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** సింగరేణి ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ఒక ప్రత్యేక ట్రాన్స్ఫర్ పాలసీని త్వరలో రూపొందించనున్నట్లు ఆ సంస్థ సిఎండి ఎన్ బలరాం అన్నారు. ఇందుకు గాను ఆన్ లైన్లో ఉద్యోగుల బదిలీలు, విజ్ఞప్తుల స్వీకరణ నిమిత్తం యాప్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో జరిగిన సమావేశంలో బలరాం మాట్లడుతూ మహిళా ఉద్యోగుల సేవలను గనుల్లో వినియోగించుకునేందుకు వీలుగా రక్షణ విధానాలను (ఎస్వోపీ) రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రెండు నెలలో సింగరేణిలో ఈ ఆఫీసుతో పాటు, గనుల డిజిటలీకరణ చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా సింగరేని పరిధిలోని 39 గనుల్లో కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు వీలుగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. సింగరేణిలో పనిచేస్తున్న అధికారుల బదిలీల విషయంలో ఇప్పటికే ప్రత్యేక పాలసీ ఉందని, అయితే సంస్థలో పనిచేస్తున్న 40 వేల మంది కార్మికుల కోసం ఇప్పటి వరకూ ఎటువంటి బదిలీ విధానం లేదని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉం చుకుని ఉద్యోగుల బదిలీ పాలసీని పారదర్శకంగా, పకడ్బందీగా ఉండేలా రూపొందించాలన్నారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలకు సమస్యలు ఏర్పడకుండా ఏడాదిలో నిర్ణీత నెలల్లోనే ఈ బదిలీల ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మరోపక్క సంస్థలో బదిలీల ప్రక్రియ సజావుగా, పారదర్శ కంగా ఉండేందుకు ఆన్ లైన్‌లో ఉద్యోగులు విజ్ఞప్తులు, ఇతర వినతులను స్వీకరించేందుకు వీలుగా ప్రత్యేక అప్లికేషన్‌ను ప్రిపేర్ చేయాలని ఐటీ విభాగం అధికారులను ఆదేశించారు. కాగా కొత్తగా ఉద్యోగాల్లో చేరిన బదిలీ వర్కర్లు విధులకు ఎక్కువగా గైర్హాజర వుతున్నారని, దీనిపై దృష్టిసారించాలన్నారు. ఈ సమావేశంలో డైరక్టర్లు సత్యనారాయణరావు, వెంకటేశ్వరెడ్డి, జీఎంలు ఎస్‌డిఎం సుభానీ, రవి ప్రసాద్, శామ్యూల్ సుధాకర్ పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన ఉత్సవాలు నిర్వహించడం రాజ్యాంగబద్ధమైంది కాదు

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన అని ఉత్సవాలను నిర్వహించడం రాజ్యాంగబద్ధమైందని కాదని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ విమోచన దినోత్సవం జరపాలని బిజెపి అనేక పోరాటాలు చేసిందని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి అధికారికంగా విమోచన దినాన్ని నిర్వహించాలని కోరిందన్నారు. అయితే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రెండు సార్లు జాతీయ సమైక్యత దినంగా నిర్వహించారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించిందని, అయితే ప్రజాపాలన ఉత్సవాలను నిర్వహించడం రాజ్యాంగబద్దమైన కాదని అన్నారు. ఎంఐఎంఉకు భయపడి బిఆర్ఎసన, కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ విమోచనంలో జరిగిన పోరాటాన్ని తక్కువ చేసి చూపిస్తున్నాన్నారు. రజాకార్లు అందరూ ముస్లింలే అని కానీ ముస్లింలందరూ రాజకార్లు కాదని గుర్తుంచుకోవాల న్నారు. సెప్టెంబరు 17 ముమ్మాటికి తెలంగాణ విమోచన దినోత్సవమే అన్నారు. కానీ ప్రజాపాలన పేరుతో ప్రజలను మాయచేయవద్దన్నారు. రాష్ట్ర కార్యదర్శి డా.ఎస్.ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ కేవలం ఒక వర్గం ఓట్ల కోసం అధికార యావత్ కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా విమోచన దినోత్సవంపై వక్రభాష్యం చెప్తున్నారన్నారు. సెప్టెంబరు 17న చరిత్రను పుణ్యదినంగా భావితరాలకు చాటి చెప్పేలా, ఆ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకునేలా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోందన్నారు.

16-9Pg5exB.qxd:16-9Pg5exB.qxd 1/1/02 6:18 AM Page 1



# ఆరు వందేభారత్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని మోడీ



**రాంచి, సెప్టెంబరు 15:** వందేభారత్‌రైళ్లనుప్రధాని నరేంద్రమోడీ ఆదివారం వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైళ్లు టాటానగర్ పాట్నా, బ్రమ్మపూర్ టాటానగర్, రూర్కెలా హౌరా, దేవ్‌ఘర్ వారణాసి, భాగల్పూర్ హౌరా, గయా హౌరా వంటి ఆరు కొత్తమార్గాల్లో ప్రయాణీకులకు సేవలు అందిస్తాయి. ఈ వందేభారత్‌రైళ్లు గంటకు 160 కిలోమీటర్ల వేగంతోప్రయాణిస్తాయని రైల్వే మంత్రిత్వశాఖ తెలిపింది. 24 రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో నిత్యం 120 ట్రిప్పులతో ఇవి ప్రయాణీకులకు సేవలందిస్తున్నాయని తెలిపింది. ఈక్రమంలో వివిధ రైల్వే ప్రాజెక్టులకు మోడీ శంకుస్థాపనచేసి జాతికి అంకితంచేసారు. జార్ఖండ్‌లోని టాటా నగర్‌లో 20వేల మంది ప్రధాన్‌మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ లబ్దిదారులకు 660 కోట్లు మంజూరుచేస్తున్నట్లుప్రకటించారు. కొత్తరైళ్లు అందుబాటులోకి రావడంతోప్రయాణీకులు జార్ఖండ్‌లోని దేవ్‌ఘర్, బైద్యనాథ్‌ధామ్, యుపిలోని వార ణాసి, కాశీ విశ్వ నాథ్ ఆలయం, కాళీ ఘాట్, బెం గాల్ లోని బేలూర్ మఠం పుణ్యక్షేత్రా లకు సులువుగా ప్రయాణించవచ్చని రైల్వే మంత్రి తెలిపారు. అలాగే ధన్‌బాద్‌లోని బొగ్గు, గనులపరిశ్రమలు, కోల్‌కత్తాలోని జూట్‌పరిశ్రమలు, దుర్గాపూర్‌లో ఇనుము ఉక్కు అనుబంధ రంగాలకు ఇవి ప్రోత్సా హకరంగా ఉంటాయన్నారు. ఈ రైళ్లను ప్రారంభించడానికి మోడీ జార్ఖండ్‌కువెళ్లాల్సి ఉంది. కానీ ప్రతికూల వాతావరణపరిస్థితుల కారణంగా ప్రయాణం రద్దుచేసుకోవడంతో ఈకార్యక్రమం వర్చువల్‌గా ప్రారంభించారు. కొత్తరైళ్లలో తెలుగురాష్ట్రాలకు కూడా రెండు వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌రైళ్లు అందుబాటులోకి వస్తాయి. ఈనెల 16న అహ్మదాబాద్‌నుంచి ప్రధానిమోడీ వర్చువల్‌గా ప్రారంభిస్తారు. రెండురైళ్లలో ఒకటి తెలంగాణ లోని హైదరాబాద్ నుంచి మహారాష్ట్రలోని నాగ్‌పూర్, మరోటి ఏపిలోని విశాఖపట్టణం నుంచి ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్‌మధ్య రాకపోకలు సాగిస్తాయి.



# మహిళా న్యాయమూర్తులు కఠినంగా వ్యవహరించాలి

## రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ హిమా కోహ్లీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** మహిళా న్యాయమూర్తులు మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదవీ విరమణచేసిన జస్టిస్ హిమా కోహ్లీ అన్నారు. మహిళా న్యాయమూర్తులు సైతం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. కుటుంబ న్యాయస్థానాలకు, శిశుసంక్షేమం మొదలైన వాటికి మహిళా న్యాయమూర్తులే ఎందుకు నడపాలని ఆమె ప్రశ్నించారు. అన్ని విభాగాల్లో వారు కొనసాగేటట్లు చూసుకోవాలన్నారు. బెంచ్ ఏర్పాటులో లింగ వివక్ష హేయమైనదని అన్నారు. తొలితరం న్యాయమూర్తులకు కార్యాలయాలు, వనరులు మౌలిక వసతులు సైతం లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారన్నారు. ఒక మహిళ న్యాయవాద వృత్తిని ఎంచుకోవడమే సవాళ్లతో కూడిన పనిగా జస్టిస్ హిమాకోహ్లీ అన్నారు. జ్యుడిషియల్ ఆఫీసర్‌గా బెంచ్‌కు వెళ్లడం సులభమేనని కానీ బార్‌నుంచి బెంచ్‌కి వెళ్లడం కష్టమన్నారు. తన న్యాయవాద వృత్తిలో తోటి ఉద్యోగులతో ఎప్పుడూ ఇబ్బంది రాలేదన్నారు. న్యాయమూర్తులు మనస్సాక్షిని మాత్రమే వింటారని ప్రజలు సర్వోన్నత న్యాయస్థానంపై నమ్మకం ఉంచాలని కోరారు. వర్చువల్ హియరింగ్ ద్వారా కేసులు వినడంతో న్యాయం నేరుగా సామాన్యులకు చేరుతుందని ఈసందర్భంగా ఆమె ప్రశంసించారు. ఇక జస్టిస్ హిమా కోహ్లీ ఢిల్లీ హైకోర్టులో తొలి మహిళా న్యాయమూర్తిగా విధులు నిర్వర్తించారు. సుప్రీంకోర్టులో తొమ్మిదవ మహిళా న్యాయమూర్తిగా కొనసాగారు. సెప్టెంబరు ఒకటవ తేదీ ఆమె పదవీ విరమణ చేసారు.



# చనిపోయిన అధికారికి ప్రధాని బందోబస్తు డ్యూటీ!

## ఒడిశాలో అధికారుల వింత నిర్వాకం

**భువనేశ్వర్, సెప్టెంబరు 15:** ఒడిశాలో ఒక పోలీస్ ఉన్నతాధికారి తీవ్ర అనారోగ్యంతో గత ఏడాదే కన్నుమూసారు. అయితే తాజాగా ప్రభుత్వం ఆయనకుఒక విధినిర్వహణను అప్పగించింది. ప్రధాని పర్యటన సందర్భంగా జనాలను నియంత్రించేందుకు ఏర్పాటుచేసినఅ ధికారుల బృందంలో ఆయన పేరును చేర్చింది. ఒడిశా ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల కాపీ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. దీనిపై ఒడిశా విపక్ష నేతలు మండిపడుతున్నారు. పాపం చనిపోయిన ఆకూడా సదరు అధికారిని ఈ డబుల్ ఇంజిన్ సర్కారు వదలడంలేదని బిజూ జనతాదళ్ సోషల్‌మీడియా హెడ్‌ప్రకాశ్ మొహాపాత్ర వ్యంగ్యంగా ట్వీట్‌చేసారు. ఈనెల 17న ప్రధాని నరేంద్రమోడీ ఒడిశాలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో క్రౌడ్‌మేనేజింగ్ కోసం ఒడిశా సర్కారు ఉన్నతాధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసింది. 50 మంది అధికారులకు ఒడిశా కంప్యూటర్ అప్లికేషన్ సెంటర్ ఒసిఎసిలో డ్యూటీవేసింది. ఇందులో ప్రభోద్ కుమార్ రౌత్ అనే ఓఎఎస్ అధికారిపేరు ఉండటం విమర్శలకు తావిచ్చింది. ఈప్రభోత్‌కుమార్ గత ఏడాది అనారోగ్యంతో చనిపోవడమే దీనికి కారణం. ఓ చనిపోయిన అధికారికి డ్యూటీ వేయడమేంటని ప్రతిపక్ష బిజూ జనతాదళ్‌నేతలు తీవ్రంగా విమర్శించారు. డబుల్ ఇంజిన్ గవర్నమెంట్‌లో అధికారులు చనిపోయినా కూడా డ్యూటీ చేయాల్సిందే అంటూ వ్యంగ్యంగా పోస్టులు పెడుతున్నారు. ఒడిశా సర్కారు వెంటనే మేలుకుని తప్పు సరిచేసింది. ప్రభోద్‌కుమార్ స్థానంలో సుబ్రత్‌కుమార్ జెనా అనే అధికారి పేరును చేర్చి మరో ఉత్తర్వుల కాపీ విడుదల చేసింది.




# ప్రిన్సిపల్ డైరెక్షన్‌లోనే హత్యాచారం కేసులో పోలీస్ దర్యాప్తు

## కోర్టుకు నివేదించిన సిబిఐ

**కోల్‌కత్తా, సెప్టెంబరు 15:** కోల్‌కత్తా హత్యాచారం కేసులో ఆర్జీకర్ వైద్యకళాశాల మాజీ ప్రిన్సిపల్ సందీప్‌ఘోష్‌తోపాటు తాలా పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి అభిజిత్ మోండల్‌ను సిబిఐ అరెస్టుచేసి ఆదివారం స్థానిక కోర్టులో హాజరుపరిచారు. ఘటన వెలుగుచూసిన అనంతరం ఇద్దరూ ఒకరితో ఒకరు టచ్‌లో ఉన్నారని, ఈకేసులో ఎలా ముందుకెళ్లాలో మండల్‌కు సందీప్ సూచనలు చేసినట్లు కోర్టులో సిబిఐ తెలిపింది. ఆగస్టు 9 ఉదయం పదిగంటలప్రాంతంలో వైద్యురాలి మృతిగురించి పోలీస్ అధికారికి సమాచారం అందింది. అయితే రాత్రి 11 గంటలసమయంలో ఎఫ్ఐఆర్‌నమోదుచేసారు. ఘోష్ మండల్‌లు కలిసి నేరాన్ని తక్కువచేసి చూపడంతోపాటు దాన్ని కప్పిపుచ్చేందుకు యత్నించారు. హత్యాచారం కేసు కాబట్టి దీన్ని పోలీసులు సుమోటోగా పరిగణించాల్సి ఉందని కోర్టులో సిబిఐ తెలిపింది. ఇద్దరినీ మూడు రోజులు పోలీసు కస్టడీకి కోరతామని అధికారి ఒకరు తెలిపారు. ఆర్థిక అవకతవకలపై ఇప్పటికే సందీప్ ఘోష్‌ను సిబిఐ అరెస్టుచేసింది. ప్రస్తుతం ఆయన జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు. తాజాగా సాక్ష్యాలను తారుమారు చేసారన్నఅభియోగాలు ఆయనపై నమోద య్యాయి. హత్యాచార ఘటనకు సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదులో జాప్యం విచారణలో సరైన సమాధానాలు చెప్పకపోవడం వంటి కార ణాలతో మండల్‌ను అరెస్టుచేసినట్లు తెలిపారు. ఈకేసులో ఇప్పటి వరకూ ప్రధాన నిందితుడు సంజయ్‌తోపాటు ప్రిన్సిపల్, ఎస్‌హెచ్‌ఒలు ముగ్గురిని సిబిఐ అరెస్టు చేసింది.

# భార్యకు సిఎం కుర్చీకోసమే కేజ్రీవాల్ డ్రామా..

## బిజెపి నేతలు మంజీందర్‌సింగ్ షిర్సా, ప్రదీప్‌భండారీల ధ్వజం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** రెండురోజుల్లో సీఎం పదవికి రాజీనామాచేస్తానని ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్ ప్రకటించడంపై భారతీయ జనతాపార్టీ స్పందించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వుల కారణంగా కేజ్రీవాల్ పదవికి రాజీనామా చేయాల్సి వచ్చిందని, తన భార్య సునీతా కేజ్రీవాల్‌ను సీఎం కుర్చీలో కూర్చోబెట్టేందుకే కేజ్రీవాల్ ఈ డ్రామాలు ఆడుతున్నారని బిజెపి నాయకుడు మంజీందర్‌సింగ్ షిర్సా అన్నారు. పార్టీనేతలను ఒప్పించేందుకు కేజ్రీవాల్ రెండు రోజులు సమయం అడిగారని మంజీందర్ అన్నారు. ఇవన్నీ కేజ్రీవాల్‌డ్రామాలేనన్నారు. రెండురోజుల తర్వాత రాజీనామాచేసి ప్రజల తీర్పురాగానే మళ్లీ సీఎం అవుతానని అరవింద్ కేజ్రీవాల్ చేసిన ప్రకటన త్యాగం కాదని, సీఎం స్థానంలో ఎటువంటి అధికారికఫైళ్లపై సంతకాలుచేయకూడదని సుప్రీం ఉత్తర్వుల్లో ఉందని అందుకే ఆయన రాజీనామాచేయాల్సి వస్తోందని ఎద్దేవాచేసారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేజ్రీవాల్ జైలు లేదా బెయిలు అని ప్రజల్లోకి వెళ్తే వారు మొత్తం అన్ని లోక్‌సభ స్థానాల్లో ఓడించి జైలుకు పంపించారని గుర్తుచేసారు. ఢిల్లీప్రజలకు తన అవినీతిగురించి తెలిసి పోయిందని గ్రహించిన కేజ్రీవాల్ ఇపుడు రాజీనామా స్టంట్లుచేస్తున్నారని బిజెపి అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి పేర్కొన్నారు. ప్రజల మద్దతు కూడగట్టుకోవడానికి ఆయన పీఆర్ స్టంట్ చేస్తున్నారని అన్నారు. ఆప్ అంటేనే అవినీతి పార్టీ అని తేలిపోయిందని ఢిల్లీ ఎన్నికల్లో తనకు ఓట్లువేయరని తెలుసుకుని కేజ్రీవాల్ ఆయనస్థానంలో మరొకరిని కూర్చోబెట్టి తెరవెనుక పాలనకు కసరత్తులుచేస్తున్నారని ప్రదీప్ మండిపడ్డారు. ఆప్‌సీనియర్ నాయకుడు రాఘవ్‌చద్దా స్పందిస్తూ కేజ్రీవాల్ తన నిజాయితీని నిరూపించుకోడానికి అగ్నిపరీక్షను ఎదుర్కొనేందుకు సిద్ధం అయ్యారని అన్నారు. ఢిల్లీప్రజలు ఆప్‌కు ఓటువేసి ఆయనలోని నిజాయితీని రుజువుచేస్తారని ఆయన ఆకాంక్షించారు.

# సెక్యూరిటీని దాటుకుని సిఎం సిద్దరామయ్యను కలిసేందుకు యువకుడి యత్నం

## వెంటనే అప్రమత్తం అయి పోలీసులకు అప్పగించిన భద్రతాధికారులు



**బెంగళూరు, సెప్టెంబరు 15:** అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న సీఎంవద్దకు గ్యాలరీలోనుంచి ఒక యువకుడు దూసుకురావడాన్ని గమనించిన సీఎం సెక్యూరిటీ వెంటనే అప్రమత్తం అయి ఆ యువకుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ముఖ్యమంత్రిని కలుస్తాడని భావిస్తున్న తరుణంలోనే హటాత్తుగా పోలీసులు లంఘించి పట్టుకున్నారు. కనక్‌పుర ప్రాంతంలోని తాల్లగ్‌పురా ప్రాంతానికి చెందిన మహాదేవగా పోలీసులు గుర్తించారు. సిద్ధరామయ్యకు విపరీతమైన అభిమాని అని, తన అభిమాననాయకుడికి ఒక శాలువాను బహూకరించేందుకు తాను స్వయంగా ఇవ్వాలన్న ఆశతో ఈ దుందుడుకు చర్యకు పాల్పడినట్లు తేలింది. పోలీసులు మహదేవను కస్టడీలోకి తీసుకుని ఆతని వివరాలను ఆరాతీస్తున్నారు. ఇదే వేదికపై ముఖ్యమంత్రి సిద్దరామయ్య మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తుందని, కానీ నేటి తరుణంలో ప్రజాస్వామ్య విలువలకు ముప్పు ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తంచేసారు. అందరం సమిష్టిగా కలిసి కర్ణాటక ఒక శాంతియుత రాష్ట్రంగా దేశప్రజలు భావించేలా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 31 జిల్లాలను కలుపుతూ 2500 కిలోమీటర్ల పొడవైన మానవహారం నిర్మించారు. ప్రపంచంలోనే అతిపెద్ద పొడవైన మానవహారంగా గుర్తింపువచ్చింది. ఈ మానవహారం సమానత్వం, సమైక్యత, సోదరసమానత్వానికి ప్రతీక అని ముఖ్యమంత్రి ప్రకటించారు. విధాన సౌధ ఎదుట ముఖ్యమంత్రి సిద్దరామయ్యతోపాటు సీనియర్ మంత్రులు కూడా ఈ మానవహారంలో పాల్గొన్నారు.

# అధికారంలోకి వచ్చిన గంటలోపే మద్య నిషేధాన్ని ఎత్తేస్తాం

## జన్‌సురాజ్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ కిశోర్



**పాట్నా,సెప్టెంబరు 15:** బీహార్‌లో తమ పార్టీ అధికారంలోకి వస్తే మద్యనిషేధాన్ని రద్దుచేస్తామని జన్‌సురాజ్ పార్టీ చీఫ్‌ప్రశాంత్‌కిశోర్ హామీ ఇచ్చారు. అక్టోబరు రెండున తమ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఏర్పాట్లు వివరిస్తూ ఈ అంశం ప్రకటించారు. జన్‌సురాజ్‌ప్రభుత్వం ఏర్పడితే అధికారంలోకి వచ్చిన గంటలోపే బీహార్‌లో ఉన్న మద్యపాన నిషేధాన్ని ఎత్తేస్తామని ఇందుకోసం రెండు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నామని తెలిపారు. రాష్ట్రీయ జనతాదళ్ నాయకుడు తేజస్వి యాదవ్ రాష్ట్రంలో చేపట్టినయాత్రపై మాట్లాడుతూ కనీసం ఆతడు ఇప్పటికైనా ఇంటినుంచి బయటకు వచ్చిప్రజల మధ్యకు వెళ్లడం మంచి పరిణామమే అని అన్నారు. ఈనేపథ్యంలోఎ న్డీయేలోచేరినందుకు ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ తనకు చేతులు జోడించి క్షమాపణలు చెప్పారని, ఇటీవల తేజస్విచేసిన వ్యాఖ్యలపై స్పందించారు. వారిద్దరివల్ల రాష్ట్రానికి నష్టం తప్ప ప్రయోజనం ఏమీ లేదని వ్యాఖ్యానించారు. బీహార్‌ప్రజలు 30 ఏళ్లుగా వారిని భరిస్తున్నారని అన్నారు. ఇకనైనా వారు బీహార్‌ను విడిచిపెట్టాలని తాము కోరుకుంటున్నట్లు చెప్పారు. బీహార్‌లో డబుల్ ఇంజన్‌ప్రభుత్వం ఉన్నా కూడా అభివృద్ధి సూచీల్లో వెనకబడి ఉందని తేజస్వి చేసిన వ్యాఖ్యలను దుయ్యబట్టారు. ఆయన రాజకీయ నాయకుడు కావడానికి ఏకైక కారణం మాజీ సీఎం లాలూప్రసాద్‌కుమారుడు కావడమేనని అన్నారు. బీహార్‌లో మద్యం వినియోగం విక్రయాలపై 2016 ఏప్రిల్‌లోనే పూర్తిగా నిషేధం విధించారు. అప్పటినుంచి కొన్ని ప్రాంతాల్లో కల్తీమద్యం విక్రయాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. దీనితో మద్యపాన నిషేధం ఎత్తేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

# 17న మోడీ 3.0శతదినోత్సవం

## అదేరోజు ప్రధాని పుట్టిన రోజు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తికావస్తోంది. సెప్టెంబరు 17 నాటికి ప్రధానిగా నరేంద్రమోడీ పాలన పగ్గాలుచేపట్టి వందరోజులవుతుంది. అదేరోజు మోడీ జన్మదినం కూడా కావడం విశేషం. రాజకీయ పరిణామాలు వివిధ పార్టీలు కూటమిలోభాగమైనా అన్ని పార్టీలను సమన్వయం చేసుకుంటూ మోడీ 3.0 ప్రభుత్వం ముందుకుపోతోంది. ఈ నేపథ్యంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానిమోడీ ప్రభుత్వం కీలకనిర్ణయాలు తీసుకుంది. మూడు లక్షలకోట్ల విలువైనప్రాజెక్టులకు కేంద్రం అనుమతులిచ్చింది. ఉద్యోగ కల్పనకోసం రూ.11.11 లక్షలకోట్లు వ్యయంచేసింది. వ్యవసాయ రంగానికి పెద్దపీటవేస్తూ ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్‌నిధికి 17వ విడతగా రూ.20వేల కోట్ల మొత్తాన్ని 9.3కోట్లమంది రైతులకు విడుదల చేసింది. ఇప్పటివరకూ 12.33 కోట్ల మంది రైతులకు మూడు లక్షలకోట్లరూపాయల ఆర్థికసాయం అందించింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఖరీఫ్ పెట్టుబడులకోసం సుమారు 12కోట్లమంది రైతుల ఖాతాల్లోరూ.2 లక్షలకోట్లు జమచేసింది. ఏపిలోని పోలవరం ప్రాజెక్టుకు రూ.12,100 కోట్లు కేటాయించింది. డిజిటల్ అగ్రికల్చర్‌కి సంబంధించిన ఏడు పథకాలకు రూ.14,200కోట్లు మంజూరు చేసింది. అంతరిక్షరంగంలో స్టార్టప్‌లకోసం రూ.1000 కోట్లతో వెంచర్‌కేపిటల్ ఫండ్ ఏర్పాటు వీటిలోభాగమే. ఇన్నొవేషన్‌రంగంలో స్టార్టప్‌లకు విరివిగా అనుమతులిచ్చింది. వచ్చే ఐదేళ్లలో 41 మిలియన్లమంది యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ కల్పనకోసం పిఎం ప్యాకేజికింద రూ.2 లక్షల కోట్లు కేటాయించింది.మహిళా సాధికారతకు మోడీ 3.0 ప్రభుత్వం ప్రాధాన్యతను పెంచింది. మహిళల ఉపాధికోంస కోటిమందికిపైగా స్వయం సహాయక సంఘాల మహిళలు ఏడాదికి సుమారు లక్షసంపాదిస్తున్నారు. చిన్నతరహా వ్యాపారాల కోసం ఇచ్చే ముద్రలోన్ పరిమితిని రూ.10 లక్షలనుంచి రూ.20 లక్షలకు పెంచింది. గిరిజన గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా 63 వేల గిరిజన గ్రామాలను అభివృద్ధిచేసేందుకు కేంద్రం నడుం బిగించింది. తద్వారా ఐదుకోట్లమంది ఆదివాసీల ఆర్థికస్థితిని మెరుగుపరిచేందుకు ముందుకు వచ్చింది. 75వేల వైద్యసీట్లు అదనంగా తెచ్చింది. పూర్వోదయ పథకం కింద బీహార్, ఒడిశా, ఝార్ఖండ్, పశ్చిమబెంగాల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను అభివృద్ధికి నిర్ణయిం చింది. అర్బన్ ఫ్లడ్‌మేనేజ్‌మెంట్, గేసియల్ లేక్ ఔట్ బరస్ట్‌ఫ్లడ్‌రిస్క్ మిటిగేషన్‌ప్రాజెక్టులకు రూ.63560 కోట్లు కేటాయించింది. లడక్‌లో ఐదు కొత్తజిల్లాలను ఏర్పాటుచేసింది. లేహ్, కార్గిల్‌తోకలిసి ఇపుడు మొత్తం ఏడు జిల్లాలున్నాయి. 35 ఏళ్ల సంఘర్షణకు తెరదించుతూ ఈనెల 4న త్రిపురలోని ఎన్ఎల్ఎఫ్‌టి, ఎటిటిఎఫ్‌తో ఒప్పందం చేసుకుంది. దీనితో 328 మంది సాయుధ కార్యకర్తలు హింసను విడిచి జనజీవన స్రవంతిలో కలిసారు.



# పూంఛ్ జిల్లాలో టాప్ కమాండర్‌ను చుట్టుముట్టిన కమాండోలు

**జమ్ము, సెప్టెంబరు 15:** జమ్ముకాశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో ఆదివారం తెల్లవారుజామున భద్రతా దళాలు ఒక టెర్రర్‌గ్రూప్ టాప్ కమాండర్‌ను చుట్టుముట్టాయి. ఆతడితోపాటు మరో ఇద్దరు ఉగ్రవాదులున్నట్లు తెలుస్తోంది. తొలుత ఉగ్రవాదులు ఇక్కడే నక్కి ఉన్నారన్న సమాచారంతో భద్రతా దళాలు గాలింపు చేపట్టాయి. మెందహార్‌లోని పథనాతీర్‌వద్దభద్రతా దళాలపై కాల్పులు మొదలుపెట్టారు. ముగ్గురు ఉగ్రవాదులను బారాముల్లాలో మట్టుబెట్టిన మర్నాడే ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ప్రధాని నరేంద్రమోడీ ముందురోజు జమ్ముకాశ్మీర్ పర్యటన క్రమంలో వరుస ఎన్‌కౌంటర్లు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఇద్దరు, శనివారం ముగ్గురు కరుడుగట్టిన ఉగ్రవాదులు హతమయ్యారు. 24 గంటల వ్యవధిలోనే మూడుచోట్ల ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఆపరేషన్‌లో ఇద్దరు జవాన్లు కూడా అమరులయ్యారు. కిష్త్‌వాడ్, ఉధంపూర్; పూంఛ్; రాజౌరి జిల్లాల్లో ఉగ్రవాద వ్యతిరేకాపరేషన్లను మరింతపెంచినట్లు భద్రతా బలగాలు వెల్లడించాయి. గత 42 ఏళ్లలో భారతప్రధాని జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికల ప్రచారానికి వెళ్లడం ఇదే తొలిసారి.

# హైతీలో పేలిన పెట్రోల్ ట్యాంకర్

## 25 మంది మృతి, పలువురికి తీవ్రగాయాలు

**పోర్ట్ ఓ ప్రిన్స్, సెప్టెంబరు 15:** హైతీలో ఇంధన ట్యాంకర్ పేలడంతో 25 మంది మృతి చెందారు. పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. శనివారం ఉదయం ఈ ఘటన జరిగినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. పెట్రోల్ ట్యాంకర్ అదుపుతప్పి పల్టీలు కొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు తెలిపారు. హైతీ తాత్కాలిక ప్రధాని గ్యారీ కొనిల్ ఘటనాస్థలిని సందర్శించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. 'ఇది భయంకరమైన ఘటన. ఘటనలో తీవ్రంగా గాయపడిన వారి ప్రాణాలను రక్షించడానికి అత్యవసర బృందాలు పనిచేస్తున్నాయి' అని పేర్కొన్నారు. హైతీ రాజధాని పోర్ట్ ఓ ప్రిన్స్ ప్రస్తుతం క్రిమినల్ గ్యాంగుల అదుపులో ఉన్న విషయం తెలిసిందే. ముఠాల వ్యాప్తితో దేశంలో స్థానికులు ఇళ్లను వదిలి వెళ్లిపోవడంతోపాటు ఆకలి సంక్షోభం, లైంగిక హింస వంటివి పెరిగిపోయాయి. దేశంలో ప్రస్తుతం అత్యవసర పరిస్థితి అమలులో ఉంది. సాయుధ బలగాల ఒత్తిడితో దేశ ప్రధాని అరియల్ హెన్రీ రాజీనామా చేయడంతో గ్యారీ కొనల్ తాత్కాలిక ప్రధానిగా ఉన్నారు.





# సంపద సృష్టిపైనే ఎంతో కృషిచేశా: మైక్రోసాఫ్ట్ బిల్‌గేట్స్

**వాషింగ్టన్,సెప్టెంబరు 15:** ప్రపంచంలోని అత్యంత సంపన్నుల్లో ఒకరైన మైక్రోసాఫ్ట్ సహవ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ తన కంపెనీ విజయరహస్యం వెల్లడించారు. ఒక ఆంగ్ల టివికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్‌కు సంబంధించిన రహస్యాలు వెల్లడించారు. కళాశాల విద్యనుమధ్యలోనే ఆపేసినట్లు బిల్‌గేట్స్ తెలిపారు. ప్రతి ఇంట్లో డెస్క్‌పై పర్సనల్ కంప్యూటర్ ఉండాలన్న ధృక్పథంతోనే మైక్రోసాఫ్ట్‌ను ప్రారంభించి విజయం సాధించినట్లు ఆయన తెలిపారు. హార్వర్డ్‌యూనివర్సిటీని వీడినపుడు బిలియనీర్ అవుతానని ఊహించలేదన్నారు. ఆయన చెప్పారు. డబ్బు, కీర్తికంటే గొప్ప ఉత్పత్తిని సృష్టించడంపై తనదృష్టి ఉండేదన్నారు. సాఫ్ట్‌వేర్‌పై నిబద్ధత కంప్యూటింగ్‌లు అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే ఆలోచన బిల్‌గేట్స్ ఆలోచన ఫలించిందని అన్నారు. కళాశాల విద్యను మధ్యలోనే నిలిపివేసి విజయవంతమైన వ్యాపారవేత్తల్లో బిల్‌గేట్స్ కూడా ఉన్నారు. ఈజాబితాలో గ్లోబల్ టెక్ దిగ్గజం ఆపిల్ అధినేత స్టీవ్‌జాబ్స్, మెటా అధినేత మార్క్ జుకర్‌బెర్గ్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌లు కూడా ఉన్నారు. వీరంతా సాఫ్ట్‌వేర్ రంగంలోనిబద్ధతతో పనిచేసారు. కంప్యూటింగ్ అందరికీ అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. ఈ దిశగా చాలావరకూ సక్సెస్ అయ్యారనే చెప్పాలి. బిల్‌గేట్స్ స్నేహితుడు పాల్‌అలెన్‌తోకలిసి 1970లో కంప్యూటర్‌లను యూజర్ ఫ్రెండ్లీగా సామాన్యులకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషిచేసారు. గేట్స్, అలెన్ తరచూ దీనిపై అధ్యయనంచేస్తారు.మైక్రోసాఫ్ట్ ప్రస్తుత మార్కెట్ విలువలు సుమారు మూడు లక్షలకోట్ల డాలర్లుగా ఉంది.

# వెనెజులా సర్కారు అస్థిరతకు కుట్ర..

## ఆరుగురు విదేశీయుల అరెస్టు



**కారకస్, సెప్టెంబరు 15:** దక్షిణ అమెరికా దేశం వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను హతమార్చి.. ప్రభుత్వాన్ని అస్థిరపర్చేందుకు కుట్ర పన్నారనే అనుమానంతో ఆరుగురు విదేశీయులను అదుపులోకి తీకున్నట్లు ఆ దేశాధికారులు తెలిపారు. నిందితుల్లో ముగ్గురు అమెరికన్లు, ఇద్దరు స్పెయిన్ వాసులు, ఒక చెక్ పౌరుడు ఉన్నట్లు వెల్లడించారు. 'దేశంలో హింసాత్మక చర్యలకు కుట్ర జరిగింది. అధ్యక్షుడిని హతమార్చి ప్రభుత్వాన్ని అస్థిర పర్చేందుకు విపక్షాలు ఆపరేషన్ నిర్వహించాయి. కుట్రకు పాల్పడిన ముగ్గురు అమెరికన్లు, ఇద్దరు స్పెయిన్ వాసులు, ఒక చెక్ పౌరుడిని అదుపులోకి తీసుకున్నాం. కుట్రలో భాగంగా వారు ఇప్పటికే కిరాయి సైనికులకు సంప్రదించారు. అమెరికాకు చెందిన సిఐఎ, స్పెయిన్‌లోని సిఎన్ఐ కనుసన్నల్లో ఇది జరిగింది. నిందితుల వద్ద నుంచి యుఎస్‌కు చెందిన 400కుపైగా రైఫిళ్లను స్వాధీనం చేసుకున్నాం' అని వెనెజువెలా అంతర్గత మంత్రి డియోస్డాడో కాబెల్లో పేర్కొన్నారు. నిందితులకు వెనెజువెలా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాడోతో సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోందని ఆరోపించారు.

జూలై 28న జరిగిన వెనెజువెలా అధ్యక్ష ఎన్నికల్లో 51.20 శాతం ఓట్లతో నికోలస్ మదురో విజయం సాధించారు. ఆయన ప్రధాన ప్రత్యర్థి ఎడ్మండో గొంజాలెజ్‌కు 44.02 శాతం లభించాయి. అయితే దేశవ్యాప్తంగా ఉన్న 30 వలే పోలింగ్ కేంద్రాల వారీగా ఫలితాలను అధికారులు నాడు వెంటనే ప్రకటించకపోవడంతో భారీగా అవకతవకలు జరిగాయంటూ విపక్షాలు ఆరోపించాయి.వీటిని అమెరికా, చిలీ, అర్జెంటీనా సహా పలుదేశాలు సమర్థించగా, రష్యా, చైనాలు తోసిపుచ్చాయి.దీంతో ఫలి తాలపై దేశవ్యాప్తంగా నిరసనలు చెలరేగాయి. మదురో పదవి నుంచి తప్పుకుని, గొంజాలెజ్‌కు అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలని ఆందోళనలు నిర్వహించారు.

# మయన్మార్‌ను ముంచెత్తిన వరదలు..74కు పెరిగిన మృతుల సంఖ్య



**నైపిడావ్, సెప్టెంబరు 15:** మయన్మార్‌ను భారీ వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. టైఫూన్ యాగీ తుపానుతో భారీ వరదలు పోటెత్తాయి. దీంతో మృతుల సంఖ్య 74కు చేరింది. వరదలకు లక్షలాది మంది ప్రజలు తమ ఇళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. రాజధాని నేపిడావ్ ప్రాంతం వదలకు తీవ్రంగా ప్రభావితమైంది.

ఆపదలో ఉన్న తమ దేశాన్ని ఆదుకోవాలని అక్కడి సైనిక పాలక వర్గం జుంటా విదేశీ సాయాన్ని అభ్యర్థించినట్లు స్థానిక మీడియలో కథనాలు వచ్చాయి.

## ఏపీఐఐసీ ప్రత్యేక గ్రీవెన్స్ నక్కపల్లిలో ఏర్పాటు చేయాలి : రైతులు డిమాండ్



నక్కపల్లి, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త

ఏపీఐఐసి ఇండస్ట్రియల్ కారిడార్ కోసం చేసే భూసేకరణలో భాగంగా నిర్వాసితుల నుంచి వినతలు స్వీకరించే కార్యక్రమాన్ని విశాఖ కలెక్టరేట్లో కాకుండా నక్కపల్లిలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజు లు డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం ఏపీఐఐసీ అధికారులు తాసిల్దారు లతోపాటు పలువురు పోలీస్ అధికారులు సమక్షంలో చందనాడ గ్రామంలో జరిగిన ఆందోళన విషయంలో నక్కపల్లి లోనే నిర్వాసితులు సమక్షంలో సమస్యలపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని ,ఆ చర్చ కూడా రాష్ట్ర మంత్రి జిల్లా కలెక్టర్ ల సమక్షంలో ఏర్పాటు చేస్తామని చెప్పారని, వారి మాట ప్రకారం వెనక్కి తగ్గడం జరిగిందని వారన్నారు. ప్రస్తుతం చూస్తే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్డిసి సమక్షంలో వినతులు స్వీకరిస్తామని ,అది 17వ తారీఖున జరుగుతుందని చెప్పడం ఆవేదనకు గురి చేసిందని వారు అన్నారు. నిర్వాసిత రైతులందరూ నక్కపల్లిలో ఉన్న ఏపీఐఐసీ కార్యాలయంలో చర్చిస్తారని అనుకుంటే ఈ విధంగా ప్రకటన చేయడం అది కూడా గ్రీవెన్స్ అని చెప్పడం సరైనది కాదని వారు అన్నారు. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో నిర్వాసితుల నుండి వివిధ రూపాల్లో స్వీకరించిన వినతులు ఈనాటికీ పరిష్కారం చూపలేదని అవి ఏమయ్యాయో తెలియదని వారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయిలో నిర్వాసితుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసే ప్రత్యేక గ్రీవెన్స్ నక్కపల్లి ఏపీఐఐసీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేస్తే మంచిదని రామకృష్ణ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేస్తానన్న గ్రీవెన్స్ కు ఇక్కడి నుంచి కలెక్టరేట్ కు వెళ్లాలంటే ఇబ్బందులు ఎదురవుతాయని అది కూడా వింతలు మాత్రమే స్వీకరిస్తామని చెప్పడం భావ్యం కాదని, మాకు చెప్పినది నిర్వాసితుల వివిధ సమస్యలపై మంత్రి సమక్షంలో చర్చిస్తామని చెప్పారని, అదే ఆశతో ఎదురుచూస్తున్నామని, ఆ విధంగా నక్కపల్లి లోనే ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, సర్పంచ్ తల్లా భార్గవ్, ఎంపీటీసీ గంట తిరుపతిరావు, వైఎస్ఆర్సిపి జిల్లా నాయకులు సూరకాసులు గోవిందు, మాజీ సర్పంచ్ తల్లా అప్పలస్వామి, సిపిఎం మండల నాయకులు రాజేష్ తోపాటు వంక కృష్ణ తదితరులు ఉన్నారు.

## ముంబై లాల్ బాగ్ గణేశుడుని దర్శించుకున్న కేంద్ర మంత్రి రామ్ మోహన్ నాయుడు,అనకాపల్లి ఎంపీ సీ.ఎం రమేష్.

అనకాపల్లి,సెప్టెంబర్, 15, ప్రభాతవార్త

మహారాష్ట్ర సెంట్రల్ ముంబైలోని లాల్బాగ్ మార్కెట్ సమీపంలో ఏర్పాటు చేసిన లాల్బాగ్చా రాజా గణపతి ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడు గారితో కలిసి అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు శ్రీ సి.యం. రమేష్ గారు వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సీ.ఎం రమేష్ గారు మాట్లాడుతూ లాల్బాగ్లో నిర్వహించే 10 రోజుల గణేశ ఉత్సవంలో ప్రతిరోజూ లక్షల మంది భక్తులు కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాలవారు ఇక్కడి గణపతి బప్పాను దర్శించుకుని, ఆశీస్సులు పొందుతారు అని ఈరోజు స్వామి వారిని కేంద్ర మంత్రి వర్యులు రామ్ మోహన్ నాయుడు గారితో కలసి దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నాం అని తెలిపారు.89 ఏళ్లుగా ఈ అందమైన బప్పా విగ్రహాన్ని రూపొందించే కాంబ్లీ కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా ప్రశంశించారు.అనంతరం స్వామి వారి ఉత్సవ కమిటీ సభ్యులుకు ధన్యవాదములు తెలియజేసారు.

## శ్రీకాశ్యప్ డిగ్రీ కళాశాల నూతన విద్యార్థులకు ఆహ్వానం



విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

రామాటాకీస్ దరి శ్రీకాశ్యప్ డిగ్రీ కళాశాల విద్యార్థులు శనివారం విజ్ఞాన కేంద్రంలో ఫ్రెషర్స్ డే ని జరుపుకున్నారు. నూతన విద్యార్ధిని విద్యార్థుల పరిచయం, అనంతరం వినోద సంగీ కార్యక్రమాలు ఆహుతులను అకట్టుకున్నాయి. కళాశాల కరస్పాండెంట్ టిఆర్ఎస్ వర్మ మాట్లాడుతూ మా కళాశాలలో అత్యుత్తమ అద్యాపకులు మౌళిక సదుపాయాలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిదుద్ధతామన్నారు. విద్యార్థులు కళాశాలలో అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లితండ్రులకు చదువుకున్న కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తెస్తారని ఆశాభావం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యస్ నారాయణమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ ఎల్ జ్యోత్స్నరెడ్డి, అధిక సంఖ్యలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఛానల్ సేవలను విస్తరించిన సామ్‌సంగ్ టీవీ ప్లస్

విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

భారతదేశంలో సామ్‌సంగ్ ఉచిత యాడ్ సపోర్టెడ్‌స్ట్రీమింగ్ టీవీ సర్వీస్ అయిన సామ్‌సంగ్ టీవీ ప్లస్ తన పోర్ట్‌ఫోలియోలో నాలుగు కొత్త ఛానెల్‌లను ప్రారంభించడానికి ఇండియా టీవీ గ్రూప్‌తో జతకట్టింది ఈ భాగస్వామ్యంలో భాగంగా ఇండియా టీవీ గ్రూప్ కనెక్టెడ్ టీవీ ప్రత్యేక ఛానెల్‌లు ఇండియా టీవీ ఆప్ కి అదాలత్ ఇండియా టీవీ యోగా ఇప్పుడు సామ్‌సంగ్ టీవీ ప్లస్ ప్లాట్‌ఫామ్ లో అందుబాటులో ఉన్నాయి. ఇప్పుడు వార్తలు కరెంట్ అఫైర్స్ ఫిట్‌నెస్ వినోదంలలో విస్తృతమైన అధికనాణ్యత కంటెంట్ ఆఫర్ లను సులభంగా వీక్షించి ఆస్వాదించవచ్చు. సామ్‌సంగ్ టీవీ ప్లస్ అనేది సామ్‌సంగ్ స్మార్ట్ టీవీలలో ముందే ఇన్‌స్టాల్ చేయబడిన ఉచిత స్ట్రీమింగ్ సేవ, ఎంపిక చేసిన దేశాలలో వార్తలు క్రీడలు వినోదం మరిన్నింటితో సహా అనేక రకాల ఛానెల్‌లను అందిస్తోంది. భారతదేశంలో సామ్‌సంగ్ టీవీ ప్లస్ ప్రస్తుతం 100కంటే ఎక్కువ లైవ్ టీవీ ఛానెల్‌లు వేలకొద్దీ చలనచిత్రాలు షోలను లైవ్, ఆన్ డిమాండ్ రెండింటికీ యాక్సెస్ కల్పిస్తోంది. సామ్‌సంగ్ టీవీ ప్లస్ ద్వారా అధిక నాణ్యత కంటెంట్‌ను అందించడంలో ముందంజలో ఉందని సామ్‌సంగ్ టీవీ ప్లస్ ఇండియా భాగస్వామ్య హెడ్ కునాల్ మెహతా ఈ సందర్భంగా చెప్పారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపిణి

విశాఖపట్నం,సెప్టెంబర్, 15, ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం అరబుపాలెం, మునగపాక శెట్టిబలిజ కాలనీ, మునగపాక మద్దిరెడ్డి జూనియర్ హైస్కూల్ యూత్,యాదవ్ కాలనీ, పేటకట్ల గ్రామ సంఘం వారి ఆధ్వర్యంలో జరిగిన గణేష్ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ గ్రామ కార్యదర్శులు కర్రి సాంబశివ గారు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్, అరబుపాలెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి బుజ్జి, అరబుపాలెం యూత్, మునగపాక గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ మూర్తి, విల్లూరి సోమూరు తదితరులు పాల్గొన్నారు.

## నడి సముద్రంలో ఫిషింగ్ బోటు దగ్ధం...

### ఐదుగురు మత్స్యకారులు సురక్షితం.

విశాఖపట్నం,సెప్టెంబర్, 15, ప్రభాతవార్త

విశాఖపట్నంకు తీరం నడి సముద్రంలో ఫిషింగ్ బోటు అగ్నికి ఆహుతైంది. ఐదుగురు మత్స్యకారులు సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఐదుగురు మత్స్యకారులతో ఆదివారం ఐ.ఎన్.డి.ఏపీ వి 5 ఎం ఎం 495 నెంబర్ గల వాసుపల్లి అప్పయ్యమ్మకు చెందిన మెకైజ్డ్ బోటు వేటకు వెళ్ళింది. మధ్యాహ్నం 12గంటల సమయంలో బోటు ఇంజన్లో ప్రమాద వశాత్తు అగ్ని మంటలు చెలరేగడంతో బోటు పూర్తిగా దహనమైంది. ప్రాణభయంతో మత్స్యకారులు బోటు నుండి సముద్రంలో దూకేసి తమకు సమీపంలో ఉన్న ఎరుపల్లి ధనరాజుకు చెందిన ఐఎన్డి ఏపీ వి 5ఎంఎం 894 బోటులో ఆదివారం సాయంత్రం సురక్షితంగా హార్బర్ కు చేరుకొన్నారు. ఒడ్డుకు చేరుకున్న మత్స్యకారుల్లో వి.గురుమూర్తి,ఆర్. నర్సింహులు, గణగ్గ రాము, ఉమ్మడి సత్తయ్య,సురపతి అప్పన్న ఉన్నారు, ఈ ఘటన తెలియగానే మత్స్య శాఖ ఇంచార్జి జాయింట్ డైరెక్టర్ జి.విజయ ఫిషింగ్ హార్బర్ కు చేరుకొని మత్స్యకారుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకొన్నారు.జరిగిన ప్రమాదంపై నివేదికను ప్రభుత్వంకు పంపుతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మెకైన్జ్ ఫిషింగ్ బోటు ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మైలపల్లి లక్ష్మణరావు మాట్లాడుతూ సముద్రంలో బోటు కాలిపోవడం దురదృష్టకరమని మత్స్యకారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఒడ్డుకు చేరుకున్నారని చెప్పారు. బోటు పూర్తిగా కాలిపోయి సముద్రంలో మునిగిపోయిందని రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు తగు పరిహారం చెల్లించాలని కోరారు. బోటు ఇంజన్లో మంటలు చెలరేగడంతో ఈ ఘటన జరిగిందని ఈ ఏడాది జూన్ 15న వేట ప్రారంభమైనప్పట్నుంచి ఇంతవరకు ఆరు బోట్లు ప్రమాదాలకు గురయ్యాయని వాటిలో రెండు అగ్ని ప్రమాదం బారిన పడ్డాయని చెప్పారు.రైతుల మాదిరిగానే మత్స్యకారులకు ఎప్పటికప్పుడు పరిహారం చెల్లించాలని అప్పుడే మత్స్య పరిశ్రమ కోలుకుంటుందని పేర్కొన్నారు.ఆదివారం నాటి బోటు కాలిపోయిన దుర్ఘటనను విశాఖపట్నం లోక్‌సభ సభ్యులు ఎం శ్రీ భరత్ కు తెలియజేశామని ఆయన వెంటనే స్పందించి ఈ విషయంపై ప్రభుత్వంతో మాట్లాడుతానని హామీ ఇచ్చినట్లు మైలపల్లి లక్ష్మణరావుచెప్పారు. ఈ కార్యక్రమంలో సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్న మత్స్యకారులతో పాటు రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలా గురువులు,అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సురపతి నర్సింగరావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ గనగల్ల రాజేష్, ఉపాధ్యక్షులు మట్టా రాజు,సెక్రెటరీ మున్నం బాలాజీ, జాయింట్ క్యాషియర్ బడే అనీల్,డిప్యూటీ ట్రాఫిక్ మేనేజర్ బి.కె.పట్నాయక్ డాక్ ఇన్స్పెక్టర్ లీలాప్రసాద్ మరియు చీకటి రమేష్, గరికిన రవి,మెరైన్ సీఐ పల్లా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఈపిడిసిఎల్ లో 'మోక్షగుండం' జయంతి వేడుకలు

విశాఖపట్నం,సెప్టెంబర్, 15, ప్రభాతవార్త

భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి ని పురస్కరించుకొని ఆ మహనీయునికి ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఘనంగా నివాళులర్పించింది. ఇంజనీర్స్ డే సందర్బంగా ఆదివారం ఉదయం సంస్థ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్లు వి.విజయలలిత, బి.రామచంద్రప్రసాద్, డి.సుమన్ కళ్యాణి, టి.వి.ఎస్.ఎన్.మూర్తి, బి.అశోక్ కుమార్, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ రంగంలో చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. ఏపీఈపిడిసిఎల్ ఇంజనీర్లు గా ప్రతిభ చూపుతూ విశిష్ట సేవలందిస్తున్న ఇద్దరు సీజీఎం లకు ఇంజనీర్స్ డే సందర్భంగా ఎమినెంట్ ఇంజనీర్ అవార్డ్ లను ఏపీఎస్ఈబి ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వి.విజయలలిత, బి.రామచంద్రప్రసాద్ లకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఈబి ఇంజనీర్స్ అసోసియేషన్ సెక్రటరీ ఎస్.వి.హేమంత్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పి.త్రినాథరావు, విశాఖ బ్రాంచ్ సెక్రటరీ సి.హెచ్.కోటేశ్వరరావు, అసిస్టెంట్ ఇంజనీర్ల అసోసియేషన్ సెక్రటరీ ఎస్.రామ మూర్తి, డిప్లొమా ఇంజనీర్ల అసోసియేషన్ సెక్రటరీ జి.జోగినాయుడు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విదేశీ క్రీడలకు విశాఖలో ప్రాధాన్యం కల్పిస్తాం : ఎంపీ శ్రీభరత్

### పికిల్ బాల్ గ్రౌండ్‌ను ప్రారంభించిన ఎంపీ శ్రీభరత్

ఎండాడ, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త

విదేశాల్లో ప్రాచుర్యం పొందిన పికిల్ బాల్ క్రీడను విశాఖలో ప్రారంభించడం గొప్ప ఆనందదాయకమైన విషయం అని విశాఖ ఎంపీ శ్రీభరత్ అన్నారు. ఎండాడలో రాడిసన్ బ్లూ ఎదుట అత్తిలి స్పోర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పికిల్ బాల్ గ్రౌండ్‌ను ఆదివారం ఎంపీ శ్రీభరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "యువతకు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని అభివృద్ధి చేయడంలో క్రీడలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. విశాఖపట్నం స్పోర్ట్స్ హబ్‌గా ఎదిగేందుకు ఇలాంటి ఆధునిక క్రీడా సదుపాయాలు చాలా అవసరం" అని అన్నారు. ఈ గ్రౌండ్ ద్వారా పికిల్ బాల్ క్రీడా సాంస్కృతిక పరిధిని విశాఖలో మరింత విస్తరింపజేయడమే కాకుండా, యువ క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పించే అవకాశాలు కలుగుతాయని ఆయన పేర్కొన్నారు. సమర్ధతను పెంచడం, అవకాశాలను అందించడం ద్వారా మన యువ క్రీడాకారులు దేశం తరపున ఉన్నత స్థాయికి చేరుకోవడమే మా లక్ష్యం" అని ఆయన వెల్లడించారు.

## యథేచ్ఛగా నిల్వ మాంసం అమ్మకాలు ... ప్రజల ఆరోగ్యంతో చెలగాటం వార్తకు ..

### కదిలిన జీవీఎంసీ, వెటర్నరీ విభాగం - నిల్వ మాంసాలు, తలకాయలు అమ్మకాలు జరుపుతున్న వారిపై చర్యలు - నిల్వ మాంసం, తలకాయలు సీజ్..




ఆరిలోవ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

హనుమంతవాక జాతీయ రహదారిలో యద్దేచ్ఛగా నిల్వ మాంసాలు అమ్మకాలు జరిపి ప్రజల ఆరోగ్యంతో చెలగాటం అనే వార్త కథనానికి జీవీ యంసీ కమిషనర్ ఆదేశాలు మేరకు వెటర్నరీ డాక్టర్ కిషోర్ ఆధ్వర్యంలో జీవీయంసీ ప్రజా ఆరోగ్య విభాగం మరియు వెటర్నరీ విభాగం అధికారులు స్పందించి తనిఖీలు నిర్వహించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నాజీరావు నేతృ త్వంలో ఆదివారం సిబ్బందితో కలిసి నిల్వ మాంసాలు, తలకాయలు అమ్ము తున్న నిర్వాహకుల నుంచి సుమారు 10 కేజీలు నిల్వ మాంసం, 20 తల కాయలను స్వాధీనం చేసుకొని సీజ్ చేసి జరిమానా విధించారు. ఇకపై ఇటు వంటి పాడైపోయిన మాంసాన్ని అమ్మిన... అక్కడ వ్యాపారం చేసిన వాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలో ప్రజా ఆరోగ్య విభాగం సిబ్బందితో పాటు వెటర్నరీ సిబ్బంది పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## అన్నదానం కార్యక్రమంలో మేయర్ దంపతులు



ఆరిలోవ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

శ్రీ సిద్ధివినాయక మహోత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక 12వ వార్డు పెదగదిలిలో శ్రీకృష్ణ యువజన సేవ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మేయర్ గొలగాని హరివెంకటకుమారి శ్రీనివాస్ హాజరై వాళ్ళు చేతుల మీదుగా అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. వినాయకున్ని ప్రసాదం స్వీకరించేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు హాజరై స్వామివారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దుళి రఘు, కోల బంగారయ్య, బొట్ట కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి




ఆరిలోవ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు జన్మదిన వేడుకలు తోటగరువు ఎర్నిదుర్గామంబ కళ్యామండపంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు విశాఖ పార్లమెంట్ సభ్యులు, గీతం విద్యా, వైద్య సంస్థల చైర్మన్ శ్రీ భరత్, తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు హాజరై బర్త్‌డే కేక్‌కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతనం ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసి రక్తదానం శిబిరం నిర్వహించారు. యువకులు ఎంతో ఉత్సాహంతో రక్తదానం శిబిరంలో పాల్గొన్నారు. పేదలకు, మహిళకు ఎంపీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా చీరలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బుడుమూరి గోవింద్, ఏడువాక సన్యాసిరావు, రాగతి అచ్యుతరావు, జనసేన నాయకులు, బీజెపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగర్ దుర్గా ప్రసాద్ పండాకు జాతీయ నంది అవార్డు



ఆరిలోవ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

విశాలాక్షినగర్‌లో నివాసముంటున్న గార మండల జోన్నల పాడు, శ్రీకాకుళం జిల్లా వాసి దుర్గా ప్రసాద్ పండాకు జాతీయ నంది అవార్డు వరించింది. కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్, తెలుగు వెలుగు సాహితీ వేదిక, జాతీయ స్వచ్ఛంద సంస్థ సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ నంది పురస్కారాలు ఆదివారం 40 మంది కాళాకారులకు నంది అవార్డు అందజేశారు. సింగర్‌గా దుర్గాప్రసాద్ పండాకు సినీ,డివోషనల్, జానపద గాయకుడిగా గుర్తించి సంస్థ వారు నంది అవార్డు అందజేశారు. జాతీయ చైర్మన్ పోలోజు రాజ్‌కుమార్, శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో అత్యంత పాశవిక ఘటన

### మంత్రాలు చేస్తున్నారన్న నెపంతో కర్రలతో కొట్టి ఐదుగురి దారుణ హత్య .. కుంట పోలీసుల ఎదుట లొంగిపోయిన నిందితులు



చింతూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

సభ్యసమాజం తలదించుకునే అత్యంత పాశావిక ఘటన ఎపి సరిహద్దుల్లోని ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఆదివారం చోటుచేసుకుంది.సుకుమా జిల్లా కుంట పోలీసు స్టేషన్ పరిధిలోని ఇట్కాల్ గ్రామములో ఈ ఘటన చోటుచేసుకుంది.ఆ గ్రామానికి చెందిన మోసం లచ్చ ఆగ్రామములో చిన్న చిన్న భూత వైద్యాలు చేస్తూ జీవిస్తున్నాడు. అతని కుటుంబం ఆ గ్రామములోనే నివాసముంటుంది.గ్రామములో ఇటివల చిన్నారులు అనారోగ్యంతో మృతిచెందటం,కొందరు ఆర్థికంగా నష్టపోవటం వంటి ఘటనలు చోటుచేసుకున్నట్టు సమాచారం. ఈ నేపద్యంలో ఈ ఘటనలు అన్ని జరగటానికి లచ్చ కుటుంబం మంత్రాలే కారణమన్న నేపంతో గుమిగూడిన గ్రామస్తులు ఆ కుటుంబంపై కర్రలు, రాడ్‌లతో ఏకపక్షంగా దాడిచేసి చితకొట్టి హతమార్చారు.గ్రామస్తుల దాడిలో మోసం కన్న (60),బుచ్చ34,మోసం బిరి 43,అర్జో32,కరక లచ్చి43ల ప్రాణాలు కోల్పోయానరు. అనంతరం గ్రామస్తులంతా కలిసి మంత్రాలు చేస్తున్నారు అన్న అనుమానంతోనే ఆ కుటుంబం మొత్తాన్ని హతమార్చినట్టు పోలీసుల ఎదుట లొంగిపోయారు.విషయం తెల్సుకున్న వెంటనే ఉన్నతాధికారులు రంగంలోకి దిగి ఈ ఘటనలో మంత్రాల నేపద్యమేనా,మావోయిస్టుల ప్రమేయం ఏమైనా ఉందా,గతంలో భాధిత కుటుంబానికి మంత్రాలకు ఏమైనా సంబంధం ఉందా అన్న కోణంలో దర్యప్తు చేస్తున్నారు.ఈ ఘటలో ఇప్పటికే సవలం రాజేష్,సవలం హిడ్మా,కరక సత్యం,కుంజా ముఖేష్,పొడియం ఇంకాలను పోలీసులు అరెస్టు చేశారు.ఇటువంటి అమానుష ఘటనలు మన్యం సాధించిన అభివృద్ధిని వెక్కిరిస్తూ,ఇంకా మంత్రాలు,తంత్రాలు అని నమ్మి అమాయకంగా ఇతరు ప్రాణాలను తీయటం,ఈ ఘటనకు పాలుపడినవారు జైలుపాలుకావటం అత్యంత విషాధకరం.

## ఘనంగా ముగిసిన 'నేషనల్ మూట్ కోర్టు' పోటీలు


### విజేతగా విజయవాడ సిద్దార్థ లా కాలేజీ



జగదాంబ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

నగరంలోని ఎన్‌విపి లా కాలేజీలో నిర్వహించిన 'అళ్వార్ దాస్ నేషనల్ మూట్ కోర్ట్ పోటీలు ఆదివారం ఘనంగా ముగిసాయి. గత రెండు రోజులుగా జరుగుతున్న ఈ పోటీలలో విజయవాడ సిద్దార్థ లా కాలేజీ న్యాయవిద్యార్థులు విజేతలుగా నిలిచి ట్రోఫీని గెలుచుకుని, 30 వేల రూపాయలు నగదు పురస్కారాన్ని అందుకున్నారు. రన్నర్స్‌గా పెండేకంటి లా కాలేజీ హైదరాబాద్ నిలిచి పదివేల రూపాయలను నగదును, మెమెంటోని అందుకున్నారు. ఈ సమావేశంలో వైజాగ్ రిటైర్డ్ జడ్జి డి.డి.ధర్మారావు ముఖ్యఅతిధిగాను,మెమెం టోని అందుకున్నారు. విశిష్ట అతిధిగా పూర్వపు బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయవాది వైద్యుల రవీంద్రర్పసాద్, గౌరవ అతిధులుగా ఎన్వీపి లా కాలేజి కాలేజి చైర్మన్ డా.ఎస్‌విహెచ్‌హెచ్.రాజేంద్ర, బోర్డ్ డైరెక్టర్ డా.విజయరవీంద్ర, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దీపికదాస్, ప్రిన్సిపల్ అలోక్‌చంద్రుడు, డైరెక్టర్ ఉచ తదితరులు పాల్గొని విజేతలకు ట్రోఫీలను, మెమెంటోలు, సర్టిఫికేట్లు అందచేసారు. ఎన్వీపి లా కాలేజీలో నిర్వహించిన ఈ పోటీల్లో ఆరు రాష్ట్రాల నుండి 24 న్యాయ విద్యార్థి బృందాలు పాల్గొగా, ఐదు మూట్ కోర్ట్ ఏర్పాటు చేసారు. ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల నుండి 15 మంది ప్రముఖ విశ్రాంత న్యాయమూర్తులు సమక్షంలో న్యా విద్యార్థుల వాద ప్రతి వాదనలతో తమ ప్రతిభను పెంపొందించుకున్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు




అనకాపల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

ప్రతి సోమవారం అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఈనెల 16వ తేదీన మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు దినం కావడంతో రద్దు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ ఎం దీపిక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సెప్టెంబర్ 23వ తేదీన నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం యాదావిధిగా జరుగుతుందని ప్రజలు గమనించాలని కోరారు.

## 17న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

### 25న మాప్ అప్ రౌండ్ కార్యక్రమం



మధురవాడ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 17న జరగబోవు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినములో భాగంగా విశాఖ జిల్లాలో 1 నుంచి 19సంవత్సరాల బలబాలికలకు అంగన్వాడి ప్రభుత్వ, ఎయిడెడ్ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలకు వెళ్లని వారు కౌమార బాల బాలికలకు నులిపురుగుల నిర్మూలన నిమిత్తం ఆల్బెండజోల్ మాత్రాలను విద్యాసంస్థలో ఉచితంగ ఇవ్వడం జరుగును అని, ఈ మాత్రలు 1సంవత్సరం నుంచి 2సంవత్సరాలు వయసు గల పిల్లలకు సగము మాత్రను నీటిలో కరిగించిత్రాగించాలి 2 నుంచి 3సంవత్సరములు గల వయసు గల పిల్లలకు పూర్తి మాత్రను నీటిలో కరిగించి త్రాగించాలి. 3నుంచి 19సంవత్సరములు వయసు గల వారికి పూర్తి మాత్రను చప్పరించేటట్లు చూడాలి మధ్యాహ్నం భోజనం చేసిన అరగంట తరువాత మాత్రలను వేయాలి ఈమేరకు జిల్లా యంత్రగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈమాత్రను చప్పరించడం వలన ఎటువంటి దుస్సరిమానాలు కలుగవని తెలిపారు. ఈనెల 17నుంచి ఆ రోజు తీసుకొనని వారు తదుపరి 25వ తేదీ వరకు మాప్ ఆప్ రౌండ్ కార్యక్రమంలో ఈమాత్రను తప్పకవేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు విద్యాశాఖ, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఇతర శాఖలు సహకారంతో నిర్వహించనున్నారు. అర్హులైన వారు అందరూ విధిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ వివరాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పి జగదీశ్వరరావు తెలిపారు.

## శ్రీఅర్ధనారేశ్వర గణపతిగా శ్రీసంపత్ వినాయగర్ స్వామి

విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

ఆశీలమెట్టలో వేంచేసిన శ్రీసంపత్ వినాయగర్ ఆదివారం శ్రీ అర్ధనారేశ్వర గణపతిగా భక్తులకు దర్శనమిచ్చా రు నగరం నుంచి కాకుండా వివిధ ప్రాంతాల నుంచి కూడా భక్తుల స్వామి వారిని దర్శించుకున్నారు. గణపతి హోమం నాదస్వర కచేరి ఉభయ దాతలచే ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో నారాయణ సేవ 1500మందికి చేపట్టారు. సాయంత్రం 6.30ని.లు వేదసభకు ముఖ్య అతిధిగా సిఎంఆర్ అధినేత మావూరు వెంకటరమణ విచ్చేశారు. తదుపరి ఆర్ధనారేశ్వర గణపతి అవతారంలో విశేష అలకంరణ స్వామి వారికి నిర్వహించారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవోకే శిరీష, ఫ్యామిలి ఫౌండర్ నెంబర్ టీఆర్ చోలాన్ దేవాలయ సిబ్బంది జి గోవిందరెడ్డి ఏర్పాటలను పర్యవేక్షించారు.

## ఎమ్మెల్సీ ఎలక్షన్స్..ఓటరు నమోదుకు షెడ్యూల్ విడుదల

విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

కృష్ణా గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు వచ్చే ఏడాది మార్చిలో జరగనున్నాయి. ఇందుకోసం ఓటరు నమోదుకు అధికారులు షెడ్యూల్ విడుదల చేశారు. ఈనెల 30నుంచి నవంబర్ 6వరకు అవకాశం కల్పించారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసి ఎన్నికలు జరిగే నియోజకవర్గాల పరిధిలో నివసించే వారు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవచ్చు ప్రొవిజినల్ ఆధార్, ఓటర్ ఐడీ సమర్పించాల్సి ఉంటుంది.





## భవానీ దీక్ష విరమణ చేసిన ముత్తంశెట్టి శ్రీనివాస్

విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

భీమిలి మాజీ ఎమ్మెల్యే, మాజీమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదివారం విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకొని భవానీ దీక్ష విరమణ చేశారు. ప్రతి ఏటా భవానీ దీక్షను అవంతి శ్రీనివాస్ చేపడుతున్నారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని కోరారు.

## వినాయక చవితి ఉత్సవాలలో అన్నసంతర్పణ



విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా పెందుర్తి మండలం జుట్టాడా గ్రామంలో ఎన్‌సిఈఆర్‌టి ఎడిషినల్ డైరెక్టర్ ప్రొఫెసర్ డి కే రెడ్డి, సతీమణి సౌజన్య ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది. సుమారు రెండువేల మబంది భక్తులు అన్నప్రాశాదాన్ని స్వీకరించారు. ముఖ్య దాత ప్రొ.డికే రెడ్డి సతీమణితో కలిసి వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముదునూరు కిరణ్ రాజు స్థానిక సర్పంచ్ సూర్యప్రకాష్ కమిటీ కన్వీనర్ గౌరిస్ ఆర్గనేజేషన్ టీమ్ సభ్యులందరు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఉత్తరాంధ్ర బీసీ సంఘ కన్వీనర్ జనసేన నాయకులు రాజుగౌడ్ యాత కమిటీ సభ్యులను అభినందిస్తు వారి గ్రామంలో నెలకొల్పదలిచిన వినాయక గుడి విషయమైపెద్దల దృష్టికి తీసుకువెళ్లి తగిన సహకారాన్ని అందిస్తామని అన్నారు. రాష్ట్ర వెమెన్ వెల్ఫేర్ ట్రెజరర్ సౌజన్య టీమ్ సభ్యులం దరికి అభినందనలు తెలియజేస్తూ ఇక ముందు కూడా ఇలాంటి ఆధ్మాత్మిక కార్యక్రమా న్ని నిర్వహిస్తూ ఉంటే తమవంతు సహకారాన్నందిస్తామని చెప్పారు. త్వరలో తలపెడుతున్న వినాయక ఆలయ నిర్మాణ వివరాలును అడిగి తెలుసుకున్నారు.

## నవ్య కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో గణేష్‌పూజ మహోత్సవములు



విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



నవ్యకన్స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో గణేష్ పూజా మహోత్సవాలు ఘనంగా ఉషోదయ జంక్షన దారి ఎంవిపి కాలనీ సెక్టార్ 11, లాసన్స్‌బే కాలనీలో నవ్య కన్స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో గణేష్ పూజ మహోత్సవాలు నిర్వహించారు. సాంప్రదాయ పూజలు కుంకుమ పూజలు మధ్యాహ్నం సుమారు 2500పైగా భక్తులకు భారీ అన్నసంతర్పణ నిర్వహించారు. ఈకార్యక్రమానికివిశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు స్వామివారిని దర్శించుకొని భక్తులకు ప్రసాద వితరణ చేశారు. అదేవిధంగా సాయంత్రం స్వామివారి ఆణుపు ఊరేగింపు కార్యక్రమమును అంగరంగ వైభవంగా నిర్వహించామని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మన్యం విజయకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వరద బాధితుల కోసం దివీస్ భారీ విరాళం

విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

కృష్ణానదికి కనీవినీ ఎరుగని రీతిలో సంభవించిన వరదల కారణంగా దెబ్బతిన్న బాధితులను ఆదుకునేందుకు దివీస్ సంస్థ భారీ విరాళంతో ముందుకు వచ్చింది.దివీస్ సిఇఓ దివి కిరణ్ ఆదివారం హైదరాబాద్‌లో మంత్రి నారాలోకేష్‌ను కలిసి ఐదు కోట్ల రూపాయల చెక్కును విరాళంగా అందచేసారు. ఈనెల 1 నుంచి 8వ తేదీ వరకు వరద భాధితులకు ఆహారాన్ని అందచేసేందుకుగాను అక్షయపాత్ర ఫౌండేషన్‌కు మరో రూ.4.8 కోట్లను దివీస్ సంస్థ అందచేసింది. మొత్తంగా రాష్ట్రంలో వరదభాధితులకోసం 9.8 కోట్ల రూపాయల విరాళాన్ని అందించిన దివీస్ సంస్థను మంత్రి నారా లోకేష్ అభినందించారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పిలుపుతో వరదభాధితులను ఆదుకునేందుకు ముందుకు వస్తున్న దాతలకు నారాలోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## విశాఖ ఉక్కుపై ప్రభుత్వ విధానం స్పష్టం చేయాలి

విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్ పై కూటమి ప్రభుత్వ విధానం స్పష్టం చేయాలని వైసీపీ నేత ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వెల్లడించారు. ఆదివారం విశాఖ క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ పై కూటమి ప్రభుత్వ విధానం తెలియజేయాలని డిమాండ్ చేశారు. జాతీయంగా ఉంచుతారా, ప్రైవేటీకరణ మగ్గు చూపుతారో స్పష్టం చేయాలి,ఉక్కు మంత్రి వచ్చి విశాఖ స్టీల్ ప్లాంట్ చూశారు ఏం చేస్తారో చెప్పాలి అని అన్నారు. స్టీల్ ప్లాంట్ తెలుగు వారిఆత్మ గౌరవం తెలుగు ప్రజలకు సంబంధించిందన్నారు.రాష్ట్ర సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లు ఈ విషయంపై పెదవి విప్పాలని కోరారు. ప్లాంట్ కాపాడుకోవడానికి మేము సిద్ధం అని, ప్రజా ప్రతినిధులు రాజీనామాలు వల్ల ఉపయోగం లేదు వైసీపీ ప్రభుత్వ హాయంలో మేం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కు వ్యతిరేకం అని కేంద్రానికి చెప్పడం వల్ల స్టీల్‌ప్లాంట్ ప్రవేటీకరణ జరగలేదు ఇప్పటి వరకు స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ జరగలేదు అని వివరించారు. వైసీపీ ప్రభుత్వం ఉన్న సమయంలో కేంద్రంలోని ఎన్‌డిఏ కిబలం ఎక్కువ ఉంది...ఇప్పుడు భాగస్వామ్య ప్రభుత్వాలు మీద ఎన్‌డిఏ ఆధార పడింది.

## చిరస్మరణీయులు ఇంద్రగంటి శ్రీరామచంద్రమూర్తి



జగదాంబ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

రామ్‌నగర్ మెయిన్‌రోడ్డులో గల రాఘవేంద్రస్వామి ఆలయంలో గల సమావేశ మందిరంలో ఐవిఎల్ శాస్త్రి సంగీత సమితి ఆధ్వర్య ంలో ఇటీవలే పరమపదాన్యులైన స్వర్గీయ ఇంద్రగంటి రామచం ద్రమూర్తి సంస్మరణ సభను నిర్వహించారు. ముందుగా సమితి కార్యవర్గ సభ్యులు ఆకొండి వెంకట్రావు,కె.సుబ్రహ్మణ్యం, పి.జగన్ మోహన్రావు, రామచంద్రమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతిని వెలిగించి రెండు నిమిషాలపాటు మౌనం పాటించి శ్రద్దాంజలి ఘటించారు. అనంతరం నిర్వహించిన సంస్మరణ సభలో పాల్గొన్న వివి శంకరం మాట్లాడుతూ ఆధ్యాత్మికరంగానికి సంకీర్తనా వైభవానికి తనదైన శైలిలో విశిష్ట సేవలందించిన ఇంద్రగంటి శ్రీరామచంద్రమూర్తి సదా చిరస్మరణీయులన్నారు.మరో వక్త ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్ మాట్లాడుతూ తన పరిపూర్ణమైన జీవితాన్ని భజన సాంప్రదాయంకోసం అంకితం చేసిన ఘనత రామచంద్రమూర్తికే దక్కుతుందన్నారు. దుపరి ఆకొండి వెంకట్రావ, పి.జగన్‌మోహన్‌రావు, ఆచార్య డా.శ్రీనివాస్, సోమసుందర్ తదితరులు పాల్గొని ఆధ్యాత్మికంగా వారు చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో రామచంద్రమూర్తి కుమార్తెలు డాక్టర్ గాయత్రి, గీత, మధుబాబు, మధుసూదనరావు, నాగేశ్వరరావు, డాక్టర్ దీప్తి, శేఖర్, ఇంద్రసేన్, కృష్ణారావు,ముఖేష్, రాధాకృష్ణ పాల్గొన్నారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్
punjab national bank
(భారత ప్రభుత్వరంగ సంస్థ)

సర్కిల్ శాస్త్రా సెంటర్, డి నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **పంజాబ్ నేషనల్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి ఋణగ్రహీత: **శ్రీ గోపాల కృష్ణ రొంపల్లి & శ్రీమతి. మంజువాణి రొంపల్లి మరియు మెస్సర్స్. శ్రీ సాయి గణేష్ మెడికల్ & జనరల్ స్టోర్స్ ప్రొప్రయిటర్: శ్రీమతి. రొంపల్లి శైలజ కుమారి పట్నాయక్ మరియు శ్రీమతి. రొంపల్లి శైలజ కుమారి పట్నాయక్ & శ్రీమతి. మంజువాణి రొంపల్లి (హామీదారులు)** వారిని నోటీసులో ఉదహరించబడిన అకౌంట్ నెం. 4636009300000548 & 4636008700000398 క్రింద చెల్లించవలసిన బకాయి మొత్తం తేది. 06.07.2024 నాటికి **రూ. 30,60,558.63 (అక్షరాల ముప్పై లక్షల అరవై వేల ఐదు వందల యాభై ఎనిమిది రూపాయలు మరియు అరవై మూడు పైసలు)** (ప్రిన్సిపల్ + వడ్డీ) మరియు తేది. 06.07.2024 నుండి మొత్తం చెల్లించే వరకు భవిష్యత్తు వడ్డీతో కలుపుకొని మొత్తమును నోటీసు తేది/నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **06.07.2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది** (తేది. 25.04.2024 & 09.05.2024న నిరర్ధక ఖాతాగా పరిగణించబడింది).

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **10-09-2024 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

సబ్ సెక్షన్ (8), సెక్షన్ 13 చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు/హామీదారులు/తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి/ఆస్తుల విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారికి తేది. 06.07.2024 నాటికి **రూ. 30,60,558.63 (అక్షరాల ముప్పై లక్షల అరవై వేల ఐదు వందల యాభై ఎనిమిది రూపాయలు మరియు అరవై మూడు పైసలు)** (ప్రిన్సిపల్ + వడ్డీ) మరియు తేది. 06.07.2024 నుండి మొత్తం చెల్లించే వరకు భవిష్యత్తు వడ్డీ కలుపుకొని మొత్తమునకు లోబడివుంటాయి.

**తనఖాపెట్టిన ఆస్తి వివరములు:**

**శ్రీమతి. మంజువాణి రొంపల్లి & శ్రీమతి. రొంపల్లి శైలజ కుమారి పట్నాయక్ పేరునగల ఆస్తి:** ఆంధ్రప్రదేశ్-530033, జివియమ్‌సి పరిధి, నక్కవానిపాలెం ఏరియా, రేసపువానిపాలెం గ్రామం, ఆర్.ఎస్. నెం.55/24 & 55/9, మొత్తం 447.5 చ॥గ॥ లేదా 374.168 చ॥మీ॥లో **అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 29.83 చ॥గ॥ లేదా 24.944 చ॥మీ॥ వాటా స్థలంతో ఎస్ఆర్ఆర్ శ్రీ కుంచమాంబ ఎన్‌క్లేవ్ నాల్గవ అంతస్తులో 1000 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు & బాల్కనీలు కలుపుకొని) మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో 70 చ॥అ॥ కార్ పార్కింగ్ ఏరియా, డోర్ నెం.51-16-5/13 కలిగిన రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.502. ఆస్తికి హద్దులు: తూర్పు:** 30 అ॥ వెడల్పు రోడ్డు, **దక్షిణం:** సారిపల్లి అప్పన్న గారి ఆస్తి, **పడమర:** శ్రీ. కె. సన్యాసి ఆస్తి, **ఉత్తరం:** దుంగి అప్పలస్వామి మరియు దాడి గైరమ్మ యొక్క ఆస్తి. **నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.502 హద్దులు: తూర్పు:** ఒపెన్ సెట్ బ్యాక్ స్పేస్, **దక్షిణం:** ఒపెన్ సెట్ బ్యాక్ స్పేస్, **పడమర:** లిఫ్ట్, ఉమ్మడి వరండా మరియు మెట్లు, **ఉత్తరం:** ఒపెన్ సెట్ బ్యాక్ స్పేస్.

తేది: 10.09.2024
ప్రదేశం: విశాఖపట్నం

సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
సోమవారం, 16 సెప్టెంబరు, 2024






## ముంబై లాల్‌బాగ్ గణేషుడ్ని దర్శించుకున్న రామ్మోహన్ నాయుడు, సిఎం రమేష్

6లో



సంపత్ వినాయకుని స్వామివారిని సిఎంఆర్ సంస్థల ఛైర్మన్ మావూరి వెంకట రమణ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ ఈవో శిరీష , అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన్ని సత్కరించారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త

## విదేశీ క్రీడలకు విశాఖలో..
# ప్రాధాన్యం కల్పిస్తాం

- విశాఖపట్నం పార్లమెంట్ సభ్యుడు శ్రీభరత్
- ఎండాడలోని అత్తిలి స్పోర్ట్ అకాడమీలో పికిల్ బాల్ గ్రౌండ్ ప్రారంభం
- హాజరైన పలువురు క్రీడాకారులు



6లో

## వరద బాధితులకు..
# దివీస్ భారీ విరాళం

- మంత్రి నారా లోకేష్‌కు రూ. 5 కోట్ల చెక్కు అందజేత



6లో

# ఏలేరు కాలువకు గండి

- మాకవరపాలెం మండలం రాచపల్లి వద్ద వృథాగా పోతున్న నీరు
- గండి పూడ్చే పనిలో నిమగ్నమైన రెవెన్యూ, జివిఎంసి అధికారులు

9లో



## రోడ్డు ప్రమాదం.. ఆటోడ్రైవర్ మృతి



9లో

- ఇద్దరు మహిళలకు తీవ్రగాయాలు
- శొంఠ్యాం పంచాయతీ పరిధిలో ఘటన
- కేసు నమోదు చేసిన ఆనందపురం పోలీసులు

## విశాఖ ఉక్కుపై ప్రభుత్వ విధానం స్పష్టం చేయాలి

- వైసిపి సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ



6లో



## స్టీల్‌ప్లాంట్ కోసం
# పోరాడుతాం
### - మాజీమంత్రి అమర్నాథ్

విశాఖపట్నం సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్ కోసం అలుపెరుగని పోరాటం చేస్తామని వైసిపి నేత, మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టంచేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ నష్టాల్లో లేదు .. అప్పుల్లో ఉంది. అప్పుల ఊబిలోకి నెట్టి వెయ్యబడుతోంది. రాజీనామా లతో ఈ సమస్య పరిష్కారం కాదు .. ఈ ప్రైవేటీకరణ ఆగాలి అంటే కేంద్రంతో సిఎం చంద్రబాబు ఒక మాట చెబితే చాలన్నారు. రాజీనామాలు చేశామని చెప్తున్నవారు కోర్ట్‌కి వెళ్లి రాజీనామా నిలుపుదల చేసుకోవాలని అనుకున్నారా లేదా..? గత వైసీపీ ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ కోసం పోరాటం చేసిందని అమర్నాథ్ గుర్తు చేశారు.

## ఏపిఈపిడిసిఎల్‌లో మోక్షగుండం జయంతి

- ఇంజనీర్స్ డే సందర్భంగా విశ్వేశ్వరయ్యకు ఘన నివాళి అర్పించిన సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్లు



6లో

## అర్ధనారీశ్వర గణపతిగా శ్రీసంపత్ వినాయగర్



6లో

## ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుకు..
# షెడ్యూల్ విడుదల

- వచ్చే ఏడాది మార్చిలో నిర్వహణ

6లో



## నడి సంద్రంలో ..
# ఫిషింగ్ బోటు దగ్ధం

- సురక్షితంగా బయటపడిన ఐదుగురు మత్స్యకారులు
- ఇంజన్‌లో ప్రమాదవశాత్తు చెలరేగిన మంటలు



6లో

## అన్నం పరబ్రహ్మ స్వరూపిణి

- గణేష్ నవరాత్రుల సందర్భంగా మునగపాక మండలంలోని పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు
- పాల్గొన్న టిడిపి నేత కర్రి సాయికృష్ణ



6లో

## రైతులకు వరదలు మిగిల్చిన విషాదం..



**నారు మళ్ళలో జాడలేని మొక్కలు**

**వి.ఆర్.పురం, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**

శబరి,గోదావరి వరదలు రైతులకు విషాదం మిగిల్చాయి. సుమారు 10.రోజుల నుండి 15.రోజుల వరకు వ్యవసాయ పొలాలు వరద నీటిలో మునిగి ఉండటంతో, ఎన్నో ఆశలతో రైతులు సాగు చేసిన పంటలు నామ రూపాలు లేకుండా పోయాయి. ఇందులో ముఖ్యంగా వరి, మిర్చి అనే చెప్పుకోవాలి. ఈ రెండు పైరులో ఏ ఒక్క పైరు వరద దెబ్బకు జాడలేదు. శనివారం ధర్మతాళ్లగూడెం గ్రామం వద్ద తెలగాని వెంకన్న అనే మిర్చి రైతు పొలాలను,ఎంపీపీ కారం లక్ష్మి ఆధ్వర్యంలో సిపిఎం బృందం పరిశీలించింది. బాధిత రైతు ఎంతో ఖర్చు పెట్టి సుమారు 40.ఎకరాలకు సరిపడ మిర్చి నారు పెంచాడు. వరద అనంతరం రైతు నారు మళ్ళలో కనుచూపు మేర మొక్క జాడలేదు. సిపిఎం బృందం ఎదుట బాధిత రైతు వెంకన్న తనకు జరిగిన నష్టం చెప్పుకొని వాపోయాడు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ మాట్లాడారు. తక్షణమే ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా సర్వే చేయించి కోల్పోయిన పంటలు కోల్పోయిన పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మిర్చి నారుమళ్ళు కోల్పోయిన రైతులకు,నారు మడికి రూ. 50. వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలన్నారు. పర్యటనలో సిపిఎం నాయకులు సోడి మల్లయ్య, కారం సుందరమయ్య, పంకు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జరిమానా

**ఆనందపురం, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**

మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి కోర్టు జరిమానా విధించిందని ఆనందపురం ట్రాఫిక్ ఎస్ఐ పాపారావు తెలిపారు. ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చేసిన తనిఖీలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 25 మంది పట్టుబడగా పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ మేరకు వారిని కోర్టులో హాజరు పరచగా భీమిలి 15 వ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి డి. సౌజన్య ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారని ఎస్ఐ పాపారావు తెలిపారు.

## బావి ఇంజినీర్లకు మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్ఫూర్తి కావాలి

**ఆనందపురం, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**



భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్ఫూర్తితో బావి ఇంజనీర్లు నూతన ఆవిష్కరణలకు కృషి చేయాలని కళాశాల కరస్పాండెంట్ ఎం.వేణుగోపాల్ చెప్పారు. ఆదివారం గిడిజాలలోని సాయి గణపతి పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాలల్లో ఇంజనీర్స్ డే నిర్వహించారు. విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్. మహేశ్వరరావు, ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర కుమార్, విభాగాధిపతులు సత్యవతి, రాజేంద్ర, స్వరూప, అరుణ,సోమేశ్వరరావు, శ్రావణి, పలువురు అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## వడ్డిగూడెం పాఠశాల చిన్నారులకు గుడ్లు,చెక్కీల పంపిణీ

**వి.ఆర్.పురం, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**



గోదావరి వరదల కారణంగా పాఠశాలలకు సెలవులు ఇచ్చిన రోజులకు గాను, చిన్నారులకు అందించాల్సి ఉన్న గుడ్లు, చెక్కీలను వడ్డిగూడెం ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ సురేష్ కుమార్ లు విద్యార్థుల తల్లిదండ్రులకు అందించారు. అదేవిధంగా హెచ్ఎం అజయ్ కుమార్,ఉపాధ్యాయులు రవి, విద్యా కమిటీ చైర్మన్ ముత్యాల సురేష్ కుమార్, వైస్ చైర్మన్ రామలక్ష్మి పాఠశాలలోని 147. మంది చిన్నారుల తల్లిదండ్రులకు నారువాణి ద్వారా సమాచారం ఇచ్చి. వారి పిల్లలకు చెందాల్సి ఉన్న పౌష్టికాహారాన్ని వారికి అందించి,తమలోని మానవత్వాన్ని చాటుకున్నారు.

**అన్ని పాఠశాలల్లోను జరిగే పంపిణీ చేయాలి- ముత్యాల రమేష్**

భారీ వర్షాలు, వరదల కారణంగా, మండలంలోని పాఠశాలలకు సెలవులు ఇచ్చిన రోజులకు సంభందించి, చిన్నారులకు మధ్యహ్నా భోజనంలో అందించాల్సి ఉన్న గుడ్లు, చెక్కీలు, ఇతర సరుకులను, వడ్డిగూడెం పాఠశాల మాదిరిగానే అన్ని పాఠశాలల్లో పంపిణీ జరిపించేలా చర్యలు తీసుకోవాలని సీనియర్ నాయకులు ముత్యాల రమేష్ సూచించారు.

## వరద బాధితుల కోసం దివీస్ లేబొరేటరీస్ లిమిటెడ్ రూ.15 కోట్ల సాయం

**మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మురళీ.కే.దివి**

**భీమునిపట్నం సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల్లో వరద బాధితుల కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన దివీస్ ల్యాబ్స్, అక్షయ పాత్ర ఫౌండేషన్ కు 15 కోట్లు సాయం చేసింది. రూ. 5 కోట్లతో 8 రోజుల పాటు 16 లక్షల మందికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్న రాత్రి భోజనాలు సమకూర్చి ప్రభుత్వ ప్రతినిధిగా ముంపు ప్రాంత వాసులకు ప్రభుత్వాధికారుల సహకారంతో స్వయంగా అందించి అనేకమంది ఆకలి తీర్చింది. రెండు రాష్ట్రాల్లోని వరద బాధితుల సహాయార్థం విరాళాలు అందించింది. వరద సహాయక చర్యల కోసం రూ. 5 కోట్లు ఆంధ్రప్రదేశ్ మరియు రూ. 5 కోట్లు చొప్పున తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రులకు దివీస్ ల్యాబ్స్ సి.ఈ.ఓ. డాక్టర్ కిరణ్.ఎస్.దివి అందించారు. ఈ ఆందోళనకరమైన పరిస్థితిలో అందరూ కలిసి రావాలని ముంపు ప్రాంత వాసుల శ్రేయస్సుకు దోహదపడే చర్యల కోసం ప్రభుత్వాలకు మరింత చేయూతనివ్వాలని దివీస్ లేబొరేటరీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మురళి కె. దివి అభిలాషించారు.

## విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక చర్యలు



**ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్**

**డుంబ్రిగూడ రూరల్ సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**

విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్ ను ఆదేశించారు. ఆదివారం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ బాలికల పాఠశాల జాముగుడను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గతంలో ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థులు అవస్థకు గురైన సంఘటనపై అడిగి తెలుసుకుని విద్యార్థుల ఆరోగ్యంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. ఆ పాఠశాల సమస్యలను తక్షణమే వారం రోజుల్లో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇటువంటి సంఘటన మరల ఎప్పుడు పునరావృతం కాకుండా చూసుకునే బాధ్యత అధికారులపై ఉందని ఆయన అన్నారు. బిజెపి పార్టీ నాయకులు పాంగి రాజారావు,డిప్యూటీ డైరెక్టర్ కొండలరావు,ఎంపీటీసీ దేవా తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలలో పాల్గొన్న విష్ణు కుమార్ రాజు

**మాధవధార, సెప్టెంబర్, 15,ప్రభాతవార్త**



వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఉత్తర నియోజకవర్గం 50వ వార్డులో 50వ వార్డు బిజెపి పార్టీ అధ్యక్షులు ససపల వరప్రసాద్ ఆహ్వానం మేరకు 50 వార్డ్ పరిధిలో గల మాధవ ధార,మురళీ నగర్,వంశీ నగర్, బాలయ్య గుడి ప్రాంతాల్లో వినాయక చవితి ఉత్సవాల్లో ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు విచ్చేశారు.ఈ సందర్భంగా విష్ణు కుమార్ రాజుకు ససపల వర ప్రసాద్ స్వాగతం పలికి పూల చొట్ట వేసి విశేష పూజలు నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా వంశీ నగర్ ప్రాంతంలో విష్ణు కుమార్ రాజు చేతులు మీదుగా అన్నసమారాధన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడం అభినందనీయమని, దాతల సహాయంతో పలుచోట్ల అన్నసమారాధన కార్యక్రమాలు ఏర్పాటు చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించారు.

## బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు

**ఆనందపురం, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**



ఆనందపురం మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం విశాఖ జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని వేములవలస,బొయపాలెం, బంటుపల్లి కల్లాలలో బీజేపీ విశాఖ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పి.వి.వి.ప్రసాదరావు పర్యవేక్షణ ఆధ్వర్యంలో సుమారు వందమందికి సభ్యత్వాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బోర శ్రీను,చైతన్య వర్మ,రామ్ సింగ్,పి.సాయి కిషోర్, కె.వి.వి.సూర్యనారాయణ,రమేష్, పాల్గొన్నారు.

## తోటాడ రోడ్డుకు మరమ్మతులు



**అనకాపల్లి, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**

అనకాపల్లి జాతీయ రహదారి నుండి పరవాడ కు వెళ్లే తోటాడ రోడ్ కు ఆదివారం మరమ్మతులు చేపట్టారు. కూటమి పార్టీల నాయకులు దగ్గరుండి ఈ మరమ్మతుల కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురామ్, పొలమరశెట్టి మురళీ, సర్పంచ్ మంగ వేణి, గ్రామ పెద్దలు దాడి శ్రీను, దాడి వీర మహాలక్ష్మి నాయుడు, ఆళ్ల వెంకటేష్, పెతకం శెట్టి రామ సురేష్, దాడి గంగాజి, బొడ్డేడ గణేష్, దాడి రమణబాబు, పొలమరశెట్టి భాగేశ్వరరావు, కర్రి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక తర్పణ పూజ

**అనకాపల్లి, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**



: పౌర్ణమి సేవా సంస్థ ఆధ్వర్యంలో కళ్యాణి నర్సింగ్ హోమ్ హాలులో ఘనంగా వినాయకునికి తర్పణ పూజ జరిగింది. 444 మంత్రాలతో పాలతో ప్రత్యేక అభిషేకాలు జరిగాయని పట్టణ ప్రముఖ వైద్యులు, తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కేకేవీఏ నారాయణరావు తెలిపారు.

## వ్యక్తి అదృశ్యం: పిఎంపాలెం పిఎస్‌లో కేసు నమోదు

**విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**

పిఎం పాలెం ప్రాంతానికి చెందిన ప్రతాప్ రెడ్డి(40) కనిపించడం లేదని పిఎం పాలెం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి...సరళ రేఖ, ప్రతాప్ ఇద్దరు దంపతులు పిఎం పాలెంలో నివాసముంటున్నారు.. ఇద్దరికి తరుచూ గొడవలాడుతూ ఇంట్లో అలిగి వెళ్ళిపోతూ మళ్ళి ఇంటికి తిరిగి వచ్చేసే భర్త ప్రతాప్ రెడ్డి...ఆగష్టు 30 న భార్యను రూ. 4 లక్షలు అడగగా ఆమె ఇచ్చేందుకు నిరాకరించడంతో అలిగి వెళ్ళిపోయిన ప్రతాప్ శనివారం వరకు ఇంటికి రాకపోవడంతో భార్య రేఖ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు...

## భారీ అన్న సమారాధన..



**నక్కపల్లి, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన నక్కపల్లి చేనేత కాలనీ వద్ద ఉన్న వినాయకుని ఆలయంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు పలుచోట్ల నుండి భక్తులు హాజరై ప్రసాదాలు స్వీకరించారు. ముందుగా పూజారి అప్పలచార్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గిరిజనులు సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి...



**జిల్లా ఎస్.సి ఎస్.టి హక్కుల సంక్షేమ గౌరవ అధ్యక్షులుగా బాబ్జీదొర నియామకం**

**రాష్ట్ర అధ్యక్షులు గరికి ముక్కు సుబ్బయ్య**

**రాజవొమ్మంగి సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**

గిరిజనులు సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని ఎస్.సి, ఎస్.టి హక్కుల సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు గరికి ముక్కు సుబ్బయ్య అన్నారు. ఆదివారం రాజవొమ్మంగి మండలం జడ్డంగి గ్రామంలో కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఈసందర్భంగా అల్లూరిజిల్లా ఎస్.సి., ఎస్.టి హక్కుల సంక్షేమ వేదిక గౌరవ అధ్యక్షులుగా కొంగర బాబ్జీదొర ను నియమిస్తూ ఉత్వర్డులను జారీచేసి ప్రకటించారు. అనంతరం సుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కమిటీలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఎస్.సి, ఎస్.టి లకు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న విద్య, ఉపాధి, ఉద్యోగ, రాజకీయ , ఆర్థికపరంగా ఎంత లబ్ది చేకూరందనే విషయాలపై పరిశోధన చేస్తున్నట్లు వెల్లడించారు. గిరిజన ఆచారాలు, వ్యవహారాలు, సాంప్రదాయాలను పాటిస్తేనే గిరిజనులుగా. కొనసాగటానికి అర్హులని ఆయన అన్నారు. గిరిజనులు, దళితులకు అన్యాయం జరిగితే సమస్యలను.మాజిల్లా కమిటీ దృష్టికి తెస్తే న్యాయం జరిగేందుకు కృషి చేస్తామని సుబ్బయ్య వెల్లడించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, జిల్లా అధ్యక్షులు కొంగర బాబ్జీదొర, బిజెపి. మండల అధ్యక్షులు తాము సూరిబాబు, జె. ఏ. సి లీగల్ కన్వీనర్ గంపా నాగరాజు, సమరసత సేవా ఫౌండేషన్ డివిజన్ ధర్మ ప్రచారక్ చలుమర్తి విశ్వనాద్ రెడ్డి, చోడి శివకృష్ణ, ఎస్.సి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజమండ్రి శ్రీపల్లి ధర్మేస్ ప్రసాద్ కుమార్, సింగిరెడ్డి. మల్లిఖార్జునరావు, కాళ్ళకూరి రాంబాబు, తోట సూరిబాబు, ఊర పాపారావు, ఊర నానాజీ పాల్గొన్నారు..

## వినాయక చవితి వేడుకల్లో కొలాట బృంద ప్రదర్శన

**రాజవొమ్మంగి సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**



వినాయక చవితి వేడుకలు సందర్భంగా జడ్డంగి గ్రామ ఏడూళ్ళమ్మ తల్లి ఆలయం వద్ద విజయదుర్గ భజన కొలాట మండలి నిర్వాహకులు కొప్పిలి లక్ష్మి ఆధ్వర్యంలో సాంప్రదాయ కోలాటాన్ని ప్రదర్శించారు. ఈసందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో సాంప్రదాయ కొలాటం ను శిక్షణ పొందినట్లు తెలిపారు. జడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న మానివాసంలో ఉచిత సాంప్రదాయ కొలాటాన్ని నెలరోజులు ఒక బ్యాచ్ వంతున శిక్షణను ఇస్తున్నట్లు ఆమె తెలిపారు.. ఇప్పటివరకూ ఆరు బ్యాచ్ లకు. శిక్షణను ఇచ్చామన్నారు. శిక్షణ పొందినవారు తిరుమల తిరుపతి దేవస్థానం కార్యక్రమాల్లో కొలాట.ప్రదర్శనకు అవకాశం ఉంటుందని అన్నారు. శిక్షణను పొందగోరేవారు 9441609865 నెంబరుకు సంప్రదించాలని కోరుతున్నారు..

## లాగరాయిలో అన్నదాన కార్యక్రమం



**రాజవొమ్మంగి సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**

ఆదివారం లాగరాయి గ్రామంలో వినాయక చవితి వేడుకల్లో భాగంగా శ్రీ సిద్ది వినాయక కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కోయవీధి నందు చేయడం జరిగింది. భారీ స్థాయిలో భక్తులు తరలివచ్చి శ్రీ సిద్ధి వినాయక ప్రసాదం ను స్వీకరించారు. ఈ కార్ర్యమంలో వినాయక కమిటి సభ్యులు పూసం పైడియ్య , పండ రాంబాబు , ఉపసర్పంచ్ పండా నరేష్, పొట్టబోయిన శ్రీనువాసు దొర , సొర్లం ప్రసాద్ , పూసం సత్తిబాబు, కుంజం సతీష్, బాలు , చిట్టి బాబు ఉపాధ్యాయులు పొట్టబోయిన మంగరాజు, రాంబాబు, పూసం.సత్యనారాయణ పాల్గొన్ని భక్తులకు ఏర్పాట్లను చేశారు.

## మట్టి రోడ్డు నిర్మాణ పనులకు ఎంపిపి కారం లక్ష్మి శంకుస్థాపన

**వి.ఆర్.పురం, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**



మండలంలోని పెద్దమట్టపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పులుసుమామిడి గ్రామం నుండి, రేఖపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అల్లివాగు వరకు మట్టి రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం ఎంపిపి లక్ష్మి, స్దానిక సర్పంచ్ వెట్టి లక్ష్మీలు టెంకాయలు కొట్టి పనులను ప్రారంభించారు. మహాత్మాగాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామి పథకం క్రింద ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఈ సంధర్భంగా ఎంపిపి లక్ష్మి మాట్లాడారు. రోడ్డు పనులను సకాలంలో పూర్తి చేసి, ప్రజలకు రహదారి మార్గం సుఖమయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ఫీల్డ్ అస్టెంట్ పండా బొజ్జి, చిలకం శంకర్, సిపిఎం మండలం కార్యాదర్శి సోయం చినబాబు, మండలం కమిటీ సభ్యులు తుర్రం బాబురావు, కారం సుందరామయ్య, వార్డు సభ్యులు కారం గంగయ్య, కలుముల ఈర్మారాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 40వ వార్డులో ఘనంగా అన్నసమారాధన



**గాజువాక, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**

పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 40వ వార్డు ఏకేసి కాలనీలో సెవెన్ వండర్స్ ఆధ్వర్యంలో ఆదివారం భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు, మల్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ పాల్గొని విఘ్నేశ్వర స్వామివారిని దర్శించుకుని అనంతరం అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ నాని, బొబ్బరి సాయి, జెర్రిపోతుల శ్రీకాంత్, ప్రసాద్, పరమేష్, శ్రీను, సత్తిబాబు, నూకరాజు, కమిటీ ప్రతినిధులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్లపూడిలో భారీ అన్న సమారాధన



**గాజువాక, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**

గణపతి నవరాత్రుల పురస్కరించుకుని జీవీఎంసీ 87 వ వార్డు పరిధి వడ్లపూడిలో ఏర్పాటు చేసిన గణపతి మండపల వద్ద అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయి గణపతి యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వార్డు వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ కోమటి శ్రీనివాస్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పాల్గొని గణపతి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోమటి శ్రీనివాస్ మాట్లాడుతూ గణపతి స్వామి వారి కరుణాకటాక్షాలతో నవరాత్రులను అందరూ కలిసి ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతోందని అన్నారు. ప్రజలందరిపై స్వామివారి కరుణాకటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు , దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజులు, కోమటి రమాదేవి, జెర్రిపోతుల ఈశ్వరరావు, సాయి గణపతి యూత్ సభ్యులు కే వాసు, కే నూకరాజు, ఎం నాని,అధిక సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా వాడవాడలా అన్న సమారాధనలు



**గాజువాక, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**

వినాయక నవరాత్రి మహోత్సవాలలో భాగంగా జీవీఎంసీ 74,65 వార్డుల్లో భారీ అన్న సమారాధనలు ఏర్పాటు చేశారు. దయాల్ నగర్,టిఐసి పాయింట్ సర్కిల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్లు బొడ్డు నరసింహ పాత్రుడు,తిప్పల వంశీరెడ్డి పాల్గొని భక్తులకు ప్రసాదం వడ్డించారు.ఉత్సవాల పేరిట సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. యువత ఆధ్యాత్మిక భావాలతో మెలగాలని సూచించారు.సిద్దేశ్వరం,బాపూజీ కోలనీ,సంజీవ్ గిరి కోలనీ,ప్రియదర్శిని కోలనీ,సూర్యచంద్ర ఎన్ క్లేవ్ ప్రాంతాల్లో అన్న సమారాధనలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకురాలు రెయ్యి రత్నం,రట్టి వాసు,ఆదిరెడ్డి సురేష్,ఎన్ వై నాయుడు,సైనికుడు,సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

## డొకులూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహావిష్కరణ

**పాడేరు, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**



పాడేరు మండలం, డోకులూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో నూతనంగా శ్రీ సరస్వతీదేవి విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ విగ్రహాన్ని మోద కిరణ్ మణికంఠ అన్నదాన ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి శ్రీనివాస్ కుమార్ పాఠశాలలో అందజేయగా పాఠశాల ఆవరణలో ఈ విగ్రహ పటిష్ట.. ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్ హెడ్మాస్టర్ బాబురావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాడేరు ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హేమలత,విశ్రాంతి కలెక్టర్ డాక్టర్ తమర్బ బాబురావు నాయుడు,కొట్టగుల్లి సింహాచలం నాయుడు, పాడేరు గిరిజన సంక్షేమ అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ రజిని, ఆధ్యాత్మిక సేవా సంఘంసభ్యులు,ఉప్పల వెంకటరత్నం,దేసిది బాబురావు, రాజబాబు సిద్ధనాతి కొండలరావు , కొట్టగుల్లి రామారావు,ఎస్డి రవి, శివరాత్రి శ్రీనివాస్, సిద్ధనాతి కొండలరావు, బొడ్డు ముకుందరావు, పెద్దిరెడ్డి దేవుడు,బాబురావు, ఆశ్రమ పాఠశాల హెచ్ఎం న్యాయవాది తమర్బ ప్రసాద్ నాయుడు, ఆశ్రమ పాఠశాల సిబ్బంది వరలక్ష్మి, చిట్టిబాబు,గ్రామ పెద్దలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## వారానికి మూడు రోజులు అన్నదాన కార్యక్రమం



**పాడేరు, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**

పాడేరు శ్రీ మోదకొండ అమ్మవారి ఆలయం నందు ఇకపై వారానికి మూడు రోజులు పాటు మోదకొండమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించనున్నామనీ ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటు బాబు నాయుడు తెలిపారు. ఆదివారం ఈ అన్న సంతర్పణ కార్యక్రమాన్ని పాడేరు మేజర్ పంచాయతీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాడేరు ఐటిడిఏ పిఓ అభిషేక్ తండ్రి విజయ కుమార్, వారి అమ్మమ్మ పాల్గొనీ అన్న ప్రసాదాన్ని భక్తులకు వడ్డించారు.ప్రతి మంగళవారం, శుక్రవారం, ఆదివారం జరిగే ఈ అన్నదాన కార్యక్రమం విజయవంతం కావాలని పాడేరు పంచాయతీ సర్పంచ్ ఉషారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు బోనంగి రమణ, సల్ల రామకృష్ణ, ఉడా త్రినాథ్, కొణతాల సతీష్, గబలంగి శంకర్రావు, గూడెపు ప్రకాష్ పాల్గొన్నారు.

## 69వ వార్డ్ శ్మశానవాటికలో "స్వచ్ఛ భారత్ "

**గాజువాక, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**



జీవీఎంసీ 69 వ వార్డు పరిధి హరిజన జగ్గయ్యపాలెం స్మశానవాటికలో 69 వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ శ్రమదాన కార్యక్రమం జరిగింది. ఆదివారంజరిగినఈ కార్యక్రమంలో స్మశానవాటికను శు భ్రపరిచారు. పిచ్చిమొక్కలు తొలగించారు. అనంతరం మొక్కలు నాటే ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకి గోవిందరెడ్డి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యమని,పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు జీవన్ బాబు, ఆంజనేయులు, గోపి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పెంటర్ కాలనీలో భారీ అన్న సమారాధన

**విశాఖపట్నం,సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**



జీవీఎంసీ ఐదో వార్డు పరిధిలో కార్పెంటర్ కాలనీలో రైసింగ్ స్టార్స్ యూత్ ఆధ్వర్యంలో చేపడుతున్న వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మధ్యాహ్నం భారీ అన్న సమారాధన నిర్వహించారు. మధురవాడ జోన్ కళింగ సేవా సంఘం అధ్యక్షులు, బి ఎల్ ఆర్ రియల్ ఎస్టేట్ అధినేత బగాది లక్ష్మణరావు, కార్పెంటర్ కాలనీ యూత్ నాయకులు ఎండి షరీఫ్ ఆర్థిక సహాయంతో చేపట్టిన అన్న సమారాధనకు వేలాదిమంది భక్తులు తరలి వచ్చి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ముఖ్య అతిథులుగా బగాది లక్ష్మణరావు , ఎండి షరీఫ్, అబ్బిరెడ్డి సురేష్, బోర్ వెల్స్ లోకేష్, తాటితోరి సంతోష్ తదితరులు పాల్గొనగా అన్నదాత అన్నదాతలు బగాధి లక్ష్మణరావు , ఎండి షరీఫ్ లు మాట్లాడుతూ ఇటువంటి ఉత్సవాలు నిర్వహించడం వల్ల నాయకత్వ లక్షణాలతో పాటు ఐకమత్యం ఏర్పడుతుందని, కులమత బేధాలు దరి చేరవని, ప్రతి ఒక్కరూ వినాయక దసరా ఉత్సవాలకు యువతను ముందుంచి నడిపించాలని పిలుపునిచ్చారు. అనుపమహోత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు జాగ్రత్త వహించాలని , పోలీసులకు, పెద్దలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేసింగ్ స్టార్స్ యువకులు, స్థానిక పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## నేడు జీవీఎంసీలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు



**విశాఖపట్నం,సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**

మహా విశాఖ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం లో , అన్ని జోనల్ కార్యాలయాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం (పీజీఆర్ఎస్) నిర్వహణను సెప్టెంబర్ 16 వ తేదీ అనగా సోమవారం నాడు రద్దు చేయడమైనదని విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.సెప్టెంబర్ 16వ తేదీన ప్రభుత్వ సెలవు దినం కారణంగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లో, అన్ని జోనల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం (పీజీఆర్ఎస్) నిర్వహణను సోమవారం రద్దుచేయడమైనదని, ఈ విషయాన్ని నగర ప్రజలు గమనించవలసిందిగా వారు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

## విశాఖ నార్త్ ఏసిపిగా అప్పలరాజు



**గతంలో నగరంలో పలు పోలీస్ స్టేషన్లలో సీఐగా విధులు**

**విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం 47 మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ డిజిపి ద్వారక తిరుమలరావు ఉత్తర్వులను జారీ చేశారు.. అందులో భాగంగా వెయిటింగ్ లో ఉన్న డిఎస్పి ఎస్.అప్పలరాజును విశాఖ నగర నార్త్ ఏసిపి గా బదిలీ చేశారు..గతంలో అప్పలరాజు విశాఖలో పలు కీలక పోలీస్ స్టేషన్లలో సీఐగా విధులు నిర్వహించారు.తర్వాత ఇంటిలిజెన్స్,అనకాపల్లి డీఎస్పీగా పనిచేశారు..మొన్నటి వరకు నార్త్ ఏసిపి గా ఉన్న సునీల్ కుమార్ ను హెడ్ క్వార్టర్స్ కు రిపోర్ట్ చేయగా నూతన ఏసిపి గా అప్పలరాజు బాధ్యతలు చేపట్టనున్నారు..

## ఈద్ మిలాద్ ఉన్ నబీ నేపథ్యంలో నేడు ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు

**- విశాఖ సిటి పోలీస్**



**విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**

ప్రతీ సోమవారం నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించే "ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక నేడు ఈద్ మిలాద్ ఉన్ నబీ నేపథ్యంలో రద్దు చేయబడిందని అధికారులు ప్రకటనలో పేర్కొన్నారు..కావున ఫిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## వినాయకుని ఆకృతిలో దీపాలంకరణ



**ఆనందపురం, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**

ఆనందపురం మండలంలోని కుసులువాడలో వినాయక మహోత్సవాలు సందర్భంగా వినాయకుని ఆకృతిలో చేసిన దీపాలంకరణ అందరినీ ఆకట్టుకుంది. యువతలు సుమారు 500 ప్రమిదలలో దీపాలను వెలిగించి వాటిని వినాయకుని ఆకృతిలో పేర్చారు.

## గొలుగొండ గణేష్ లడ్డు రూ. 55 వేలు : పాట తక్కించుకున్న కన్నూరి చిట్టిబాబు

**గొలుగొండ సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**



గణేష్ నవరాత్రుల్లో భాగంగా గొలుగొండ కమ్యూనిటీ హాల్ వద్ద నిలిపిన గణేష్ విగ్రహము తొమ్మిదో రోజు అనుపోత్సవానికి ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలంపాటలో లడ్డూను 55 వేలకు కన్నూరు చిట్టిబాబు దక్కించుకున్నారు. అలాగే మరో లడ్డును పదివేల ఐదు వందలకు బట్ట అచ్చురత్నం దక్కించుకున్నారు. ఉత్సవాలను తొమ్మిది రోజులు పాటు భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులు 9వ రోజు లడ్డు వేలం పాట నిర్వహించారు. అలాగే ప్రత్యేక పూజలు అనంతరం గణేష్ నిమజ్జానికి భారీ ఏర్పాట్లు చేశారు. నిమగ్నంలో ఉత్సవ కమిటీతోపాటు యూత్ సభ్యులందరూ పాల్గొని వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. మహిళలు గ్రామ పెద్దలు పిల్లలు అణుపు ఉత్సవంలో పాల్గొని గణేష్ నినాదాలతో హోరెత్తించారు. గ్రామం మొత్తం పాల్గొని సంబరంగా నిమగ్నం కావించారు.

## కసింకోటలో శ్రీ సత్యసాయి సేవ కేంద్రం ప్రారంభం



**కసింకోట సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కసింకోటలో. స్థానిక సలాధి కోమటి వీధి లోని శ్రీ సత్యసాయి సేవా కేంద్రాన్ని,శ్రీ సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షులు శ్రీ అర్.లక్ష్మణరావు ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి తన కర్తవ్యాలను నిర్వహిస్తూ సమయానుకూలంగా,తమ చుట్టూ ప్రక్కల అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడమే జీవితానికి సరైన,సంతృప్తి అయినా మార్గమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు శ్రీ సత్యసాయి సేవా సంస్థలు చేస్తున్నాయని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమం లో బి.జే.పి.జిల్లా అధ్యక్షులు శ్రీ ద్వరపురెడ్డి పరమేశ్వర రావు ,శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు శ్రీ కసిరెడ్డి అప్పలనాయుడు ,మాజీ ఎం.ఎల్. ఏ.శ్రీ పీలా గోవింద సత్యనారాయణ ,శ్రీ దాడి రత్నాకర్ ,కన్వీనర్ శ్రీ ముక్కా అప్పలనాయుడు ప్రసంగించారు.అంతనరం భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా వంట్లమామిడి కొండవీధి వినాయక అణుపోత్సవం



**పాడేరు, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**

పాడేరు మండలం వంట్లమామిడి కొండవీధి గ్రామంలో అతి వైభవంగా వినాయక అణుపోత్సవం నిర్వహించారు.ఈ అణుపోత్సవం మహిళా కమిటీ, ఉద్యోగులు, నాయకులు, గ్రామస్తులు, యువత ఆధ్వర్యంలో నిర్వహించారు.

## 15 గ్రామాల్లో గణేశ్వరుని నిమజ్జన కార్యక్రమం

**రాజవొమ్మంగి సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**



వినాయక చవితి నుండి భక్తులు నుండి పూజలను అందుకొన్న వినాయకుడి నిమజ్జనం కార్యక్రమాలు ఆదివారం జరిగాయి.. వట్టిగడ్డ, రాజవొమ్మంగి, దూసరపాము, అమ్మిరేకుల, వయ్యాడ, బడదనాంపల్లి, లోదొడ్డి, వాతంగి, కరుదేవపాలెం, చీడిపాలెం, వెలగలపాలెం గ్రామాల్లో వినాయకుని ఊరేగింపు అనంతరం సమీప వాగుల్లో నిమజ్జనం చేశారు. రాజవొమ్మంగి సి.ఐ సన్యాసినాయుడు పర్యవేక్షణలో ఎస్.ఐ లు వెంకయ్య, విజయకుమార్, పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు. ఊరేగింపు మొదలు నుండి నిమజ్జనం వరకూ పోలీసులు అనుక్షణం అప్రమత్తంగా విధులను నిర్వర్తించారు.

## వరద బాధితులకు కసింకోట హౌసింగ్ కాలనీ వాసులు సహాయం

**కసింకోట సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన కసింకోట హౌసింగ్ కాలనీ వాసులు వరద బాధితులకు తమ వంతు సహాయంగా కసింకో టకు సంబంధించి ముత్యాలమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఒక నాలుగు రోజులు ఇంటింటికి తిరిగి వారికి తోచిన విధంగా బియ్యము వస్తువులు డబ్బులు విరాళాలు సేకరించి సుమారుగా 80 ఇళ్లకు సంబంధించి 20 కేజీల బియ్యం ఒక కేజీ గోధుమపిండి ఒక కేజీ కందిపప్పు 1/2 కేజీ సేమియా ఒక 20 రూపాయల బిస్కెట్ ప్యాకెట్ అన్నీ కలిపి ఒక ప్యాకింగ్ చేసి వ్యాన్లో విజయవాడ వరద బాధితులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య భూమిక పోషించినటువంటి నూకాలమ్మక్క, శిష్టి రాజు, సంతోష్ , మంగా రంజిత్ శ్రీనివాస్ మరికొంతమంది పాల్గొన్నారు. వరద బాధితులకు నిత్యవసర సరుకులు విజయవాడ చేరడానికి సహకరించిన ప్రధాన కారకులైన వై దర్శి రమేష్ కి, అమ్మిశెట్టి లక్ష్మణ్ కుమార్కి ,ద్వారపురెడ్డి పరమేశ్వర రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## సెల్ ఫోన్‌లు తస్కరించిన ముగ్గురు అరెస్ట్

**విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త**

సెల్ ఫోన్ లని తస్కరించిన ముగ్గురుని క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. చింతపల్లి ప్రాంతానికి చెందిన చంటిబాబు జెడి ఈవెంట్స్ లైటింగ్ డెకరేషన్స్‌లో పని చేయడానికి వెళ్లాడు. గాజువాక మార్కెట్‌లో వినియోగదారుడు వినాయక పండగ కోసం లైటింగ్‌ను బుక్ చేసుకున్నాడు. దానికి యజమాని చెప్పినట్టు చంటిబాబు 07.09.2024 నుండి 15.09.2024 వరకు అక్కడే ఉండాలని చెప్పడంతో అతను వినాయక్ పందిరి లోపలే ఉండి పడుకున్నాడు. తేదీ 13.09.2024న రాత్రి 1200 గంటలకు తన ఒప్పో ఏ15 మొబైల్‌లో రీల్స్ చూసిన తర్వాత పక్కనే మొబైలు ఉంచుకుని వినాయక పందిరిలో పడుకున్నాడు. ఈ నెల 14న తెల్లవారుజామున నిద్రలేచి చూడగా మొబైల్ కనిపించలేదు. అప్పుడు అతను ప్రక్కన ఉన్న తన సోదరుడు శివను నిద్రలేపి, చుట్టుపక్కల ప్రాంతాలను వెతకగా దొరకలేదు. మొబైలు ప్రాపర్టీ విలువ రూ. 5,000లు. ఇటువంటి నేరాలే సిటీలో పలు చోట్ల అనగా గాజువాక, మల్కాపురం పరిదిలలో కూడా రిపోర్ట్ కావడంతో, పోలీస్ కమీషనర్, జాయింట్ కమిషనర్ ఆదేశాల మేరకు డీసీపీ క్రైమ్స్ లతామాధురి పర్యవేక్షణలో ఏసీపీ జోన్2 క్రైమ్స్ ఇన్ చార్జి ఏ వెంకటరావు , సౌత్ సబ్ - డివిజన్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సబ్ - ఇన్స్పెక్టర్ మన్మాదరావు తో ఒక స్పెషల్ క్రైమ్ టీం ను ఏర్పాటు చేశారు. సదరు క్రైమ్ టీం, తమ దర్యాప్తులో ఉత్తమ ప్రతిభ కనబరచి, పూర్తి సమాచారం సేకరించి, ఆదివారం మధ్యాహ్నం 12. 00 గంటలకు శ్రీకన్య థియేటర్ , గాజువాక వద్ద నిందితులను అరెస్టు చేశారు. క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన నిందితుల్లో కంచరపాలెం ప్రాంతానికి చెందిన నీలపు అనోకు (21), కర్రి హేమవర్ధం(23), వెంతురి యోగి(24 ) ఉన్నారు. నిందితుల నుండి నాలుగు మొబైలు , ఒక బైక్ స్వాదీనం చేసుకున్నారు. ముగ్గురు ముద్దాయిలు స్నేహితులతో తిరిగి చెడు వ్యాసనలకు బానిసై చదువు మానేసి, డబ్బులు త్వరగా సంపాదించాలని దురుద్దేశంతో దొంగతనాలకు పాల్పడుతున్నట్టు క్రైమ్ ఏసిపి వెంకట్రావు తెలిపారు. వినాయక మండపంలో పడుకున్నప్పుడు మొబైలు భద్రపరుచుకుని లాకర్ లో పెట్టాలని దీని ద్వారా ఇటువంటి చోరీలు నివారించవచ్చన్నారు.

# ఆదివాసులను, ఆదివాసులుగానే బతకనివ్వాలి

**ఏపీ ఆదివాసీ జేఏసీ అల్లూరి జిల్లా కన్వీనర్ రామారావు దొర:**

పాడేరు, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త



మూలవాసుల నిర్మూలన సంఘం(ఎంఎన్ఎస్) మూడు రోజులపాటు ఈ నెల 14, 15,16వ తేదీల్లో విశాఖపట్నం అంబేద్కర్ భవన్లో సంఘం అధ్యక్షులు భైర నరేష్ అధ్యక్షతన జరుగుతున్నాయి. ఈ మహా సభకు ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ ఎ.ఎస్.ఆర్ జిల్లా కన్వీనర్ రామారావు దొర ప్రొఫెసర్ కాశీంతో పాల్గొని దొర మాట్లాడుతూ ఆదివాసుల ఉనికిని దెబ్బతీకుండా ప్రత్యేక సమూహలుగా గ్రుర్తించాలని, వారి రాజ్యాంగ రక్షణ వ్యవస్థతో పాటు ఆచారాలు, సాంప్రదాయాలు, విశ్వాసాలు, నమ్మకాలు కాపాడకపోతే వారి ఉనికి దెబ్బతింటుందని రామారావు దొర అన్నారు. ఈ దేశంలో ఆదివాసులను, ఆదివాసులుగా బ్రతకనివ్వడం ఎవరికి ఇష్టం లేదని, అందుకే వారిని హిందువులుగా, క్రిస్టియన్ లుగా, ముస్లిం లుగా రాజకీయ పార్టీలకు కార్యకర్తలని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఆదివాసుల ఉనికిని దెబ్బతినకుండా ప్రత్యేక సమూహలుగా గ్రుర్తించాలని, వారి రాజ్యాంగ రక్షణ వ్యవస్థతో పాటు ఆచారాలు, సాంప్రదాయాలు, విశ్వాసాలు, నమ్మకాలు కాపాడకపోతే వారి ఉనికి దెబ్బతింటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమానికి ఆదివాసీ విద్య, సాంస్కృతిక కళా సమితి అధ్యక్షుడు సెరికి సింహాచలం, జేఏసీ నాయకులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## లడ్డు వేలం

నక్కపల్లి, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక మెరక వీధి రామాలయం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 25 కేజీల లడ్డు వేలం ఆదివారం ఘనంగా జరిగింది. వందలాది మంది భక్తులు నడుమ ఈ వేలంపాటను 2,500 రూపాయలకు ఉపమాక గ్రామానికి చెందిన లడ్డూను దక్కించుకున్న కొంకిపూడి దొరబాబు, స్వామి తదితరులు ఉన్నారు.

## డుంబ్రిగుడలో వినాయక నిమజ్జనం



డుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 15, ప్రభాతవార్త

డుంబ్రిగుడ మండల కేంద్రంలో అల్లూరి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక చవితి ఎంతో ఘనంగా నిర్వహించారు. ఆదివారం వినాయకుడిని నిమ్మ జ్ఞానం చేశారు. యువత కేరింతలతో, డాన్సులతో పెద్ద సంఖ్యలు ఊరేగింపు నిర్వహించారు. ఈ విగ్రహ దాత నెమలి పూరి రాజు ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో అల్లూరి యూత్ అధ్యక్షుడు సూర్య ప్రకాష్, సభ్యులు యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఏలేరు కాల్వకు గండి..

మాకవరపాలెం సెప్టెంబర్, 15, ప్రభాతవార్త

మాకవరపాలెం మండలం రాచపల్లి సమీపంలో గండి పడి నీరు వృధాగా పోతుంది. ఈ మేరకు ఆదివారం ఉదయం 7 గంటల సమయంలో రాచపల్లి జంక్షన్ సమీపంలో ఏలేరు కాలువకు గడ్డి పడింది. తొలిత చిన్న రంధ్రంగా పడిన అది కాస్త సుమారు పది మీటర్లు గట్టు కొట్టుకుపోయింది. దీంతో ప్రమాదంతో నీరంతా పక్కనే ఉన్న నాగారం గడ్డలో భారీ స్థాయిలో కాలువలో నీరంతా వృధాగా పోతుంది. దీంతో సమాచారం తెలుసుకున్న అధికారులు గండి పూడ్చే పనులు ప్రారంభించారు. ఏలేరు కాలువకు గండి పడటంతో తాసిల్దార్ ప్రసాదరావు రెవెన్యూ సిబ్బందిని అప్రమత్తం చేశారు. జాగారం గడ్డ దిగువున ఉన్న రాచపల్లి ప్రజలను రైతులను అప్రమత్తం చేశారు. ఏలేరు కాలువ సిబ్బంది,రెవిన్యూ సిబ్బంది,జేఈఎస్ అధికారులు గండి పూడ్చే పనిలో నిమగ్నమయ్యారు. సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అర్ధరాత్రి వరకు పనులు చేస్తామని గండి పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

## పాడేరు శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల నూతన ఉత్సవ కమిటీ ఎన్నిక





పాడేరు, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు మెయిన్ రోడ్డు ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో ప్రతి ఏడాది నిర్వహించే శ్రీశ్రీశ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.వచ్చే నెల 8వ తేదీ నుంచి 12 వ తేదీ వరకు పాడేరు మెయిన్ రోడ్డులో శ్రీశ్రీశ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ నిర్వహించనున్నారు. నిర్వహించేందుకు నూతన ఉత్సవ కమిటీని ఆదివారం పెద్దల సమక్షంలో ఎన్నుకున్నారు.పాడేరు మెయిన్ రోడ్డు శ్రీ దేవీ నవరాత్రులు ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా వెయ్యకుల సత్యనారాయణ,ఉపాధ్యక్షులుగా గంగపూజారి శివకుమార్,బోడేంగి వెంకట రమణ,ప్రధాన కార్యదర్శి యాదగిరి శ్రీనివాసు,కార్యదర్శిగా నవర మోద కొండబాబు,సహాయ కార్యదర్శిగా కూడి రాం నాయుడు,ఎం డి.తాజుద్దీన్,పాపాన వెంకట్, కోశాధికారులుగా బూరెడ్డి రామునాయుడు,వర్రా రవీంద్ర,కార్యవర్గ సభ్యులుగా ప్రతాప్,అడగల కొండబాబు,మజ్జి విశ్వనాథం, ఇమ్మిడి శెట్టి చంటి,శివరాత్రి సురేష్,క్రిమంతుల లక్ష్మి బాబు,గౌరవ సలహాదారులుగా వర్తన పిన్నయ్యదొర,వర్రా మాణిక్యాలరావు(బుజ్జి), శివరాత్రి నాగేశ్వర రావు,పువ్వాడ గోపి, బూరెడ్డి కృష్ణారావు,ఆకాశపు సోమరాజు, రోబ్బి శంకరరావు, బూరెడ్డి నాగేశ్వరరావు తదితరులను ఎన్నుకున్నారు.

# జలపాతాల వద్ద చర్యలు చేపట్టండి

**జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశం:**

పాడేరు, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త



అల్లూరి జిల్లాలోని జలపాల వద్ద ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్య చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. జిల్లాలో కురుస్తున్న వర్షాలకు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. శనివారం అనంతగిరి మండలం సిరియా జలపాతం వద్ద జరిగిన సంఘటనపై జిల్లా కలెక్టర్ పోలీస్, రెవెన్యూ అధికారులను అప్రమత్తం చేశారు. ఈ మేర కు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అనంతగిరి మండలం సరియా జలపాతం, డుంబ్రిగూడ మండలం చాపరాయి జలపాతం , పెదబయలు మండలం పిట్టల బొర్ర, కొయ్యూరు గాదిగుమ్మి జలపాతం, చింతపల్లి ఎర్రవరం, జీకే వీధి ధోని గుమ్మల, హుకుంపేట మండలం సువ్వాపుట్, రంపచోడవరం జలపాతాల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదాలపై పర్యాటకులను చైతన్యవంతం చేయాలని చెప్పారు.

## ఎస్ఐ దివ్యను కలిసిన వైసిపి ప్రజాప్రతినిధులు



గొలుగొండ సెప్టెంబర్, 15, ప్రభాతవార్త

కృష్ణదేవిపేట ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన టి దివ్య ను వైసీపీ ప్రజా ప్రతినిధులు ఆదివారం కలిసి అభినందనలు తెలియజేశారు. కృష్ణదేవిపేట స్టేషన్ కు మొట్టమొదటిసారిగా మహిళా ఎస్సై రావడం తో స్థానిక పంచాయతీల వైసీపీ ప్రజా ప్రతినిధులు కలిశారు. ఏ ఎల్ పురం సర్పంచ్ ప్రభావతి, వైసిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు లోచల సుజాత, సిహెచ్ నాగ పురం సర్పంచ్ ఎలమంచిలి రఘురామచంద్రరావు, ఏ ఎల్ పురం ఎంపీటీసీలు చింతల బుల్లి ప్రసాద్, మామిడి కృష్ణ తమ అనుచరులతో కలిసి ఎస్సైను సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం తమ నాయకులను ఎస్సై కు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 115ని రద్దు చేయాలని స్టాఫ్ నర్సులు నిరసన

రాజవొమ్మంగి సెప్టెంబర్, 15, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రులకు స్టాఫ్ నర్సు లు గా వచ్చి కాంట్రాక్టు పద్ధతిపై పని చేస్తున్న తమను రెగ్యులర్ చేయకుండా ఏ. ఎన్. ఎం. లను స్టాఫ్ నర్స్ లుగా శిక్షణ పొందిన వారికి పోస్టులు ఇస్తూ జారీ చేసిన జీ ఓ నెంబర్ 115 ని రద్దు చేయాలని పి.హెచ్.సి లో పని చేస్తున్న స్టాఫ్ నర్సు లు నిరసన తెలుపుతున్నారు. గిరిజన ప్రజల ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని విధులకు హాజరు అవుతున్నామని వారి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

## గిరిజన ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా కృషి చేస్తా

**అరకు ఎమ్మెల్యే - రేగం మత్స్యలింగం**

అరకులోయ, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త



గిరిజన ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా కృషి చేస్తానని అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం అన్నారు. ఆదివారం స్థానిక పర్యాటక శాఖకు చెందిన హరిత వేలి రిసార్ట్స్ ఇన్లో గోష్టి సమావేశం మందిరం లో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల గిరిజన ఉపాధ్యాయ సంఘాల, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యవర్గ సమావేశం కు అరకు అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే, మస్యలింగ్ రేగం మత్స్యలింగం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. గిరిజన ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రత్యేక కృషి చేస్తామని ఆయన అన్నారు. కాగా సమావేశం కు హాజరైన ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, పార్వతమ్మ దంపతులను ఉపాధ్యాయ సంఘాలు ఘనంగా సత్కరించాయి. ఇదిలా ఉండగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా గిరిజన ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఎమ్మెల్యే ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. అలాగే ఉపాధ్యాయుడి నుండి ఎమ్మెల్యే గా ఎదగడం తోటి ఉపాధ్యాయులుగా గర్విస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల గిరిజన ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అసంపూర్తిగా సచివాలయం భవనం

డుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 15, ప్రభాతవార్త



మండలంలోని తూటంగి పంచాయతీ గేదెలు బంద్ గ్రామ సచివాలయ భవనం అసంపూర్తిగా దర్శనమిస్తుంది. దీంతో గ్రామ సచివాలయం భవనం లేకపోవడంతో వ్యవసాయ నడిపేందుకు సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. గతంలో ఉన్న పంచాయతీ భవనంలో రేకుల పగిలిపోయి కారిపోయి రికార్డులు అంత తెలిసిపోతుంది. ఈ భవనం నిర్మాణం చేపట్టాలని అధికారులు సంబంధిత కాంట్రాక్ట్ ఆదేశాలు జారీ చేసిన కాంట్రాక్ట్ నిర్లక్ష్యంతోనే భవనమంసంపూర్తిగా దర్శనమిస్తుందని పంచాయతీ ప్రజలు ఆరోపిస్తున్నారు. తక్షణమే భవనం పూర్తి చేయాలని కోరుతున్నారు. లేనిపక్షంలో ఫిర్యాదు కలెక్టర్ దినేష్ కుమార్ కు ఫిర్యాదు చేస్తామని ఆ గ్రామ ప్రజలు అంటున్నారు.

# వినాయక చవితి సందర్భంగా డ్యాన్స్ పోటీలు



**అల్లూరి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన డాన్స్ పోటీలకు అనూష స్పందన......**

**విజేతలకు బహుమతులు ప్రధానం....**

ముంచంగిపుట్టు, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త

వినాయక చవితి సందర్భంగా మండల కేంద్రంలో అల్లూరు యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన డాన్స్ పోటీలకు అనూహ్య స్పందన లభించింది. సరిహద్దు గ్రామాల నుండి చిన్నారులు యువత ఆంధ్ర ఒడిశా రాష్ట్రాల నుండి సైతం అందరూ డాన్స్ పోటీల్లో పాల్గొని వారి ప్రతిభను కనబరిచారు. శనివారం రాత్రి నిర్వహించిన డాన్స్ పోటీలను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. డాన్స్ పోటీల్లో జూనియర్ సింగిల్స్ లో హిమ నందిని ప్రథమ బహుమతి గెలుచుకుంది. ద్వితీయ బహుమతిగా సౌమ్య, తృతీయ బహుమతిగా శాన్విలు గెలుచుకున్నారు. జూనియర్స్ గ్రూప్లో బటర్ ప్లై గ్రూపు ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతులను మను, హనీలు, బహుమతులు గెలుచుకున్నారు. సీనియర్ సింగిల్స్ లో జోలా పుట్టు కూచిందిన సాయి ప్రథమ బహుమతి, చాందిని ద్వితీయ, శ్రీజ తేజ లు తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. సీనియర్ గ్రూపులో సరదా పుట్టు గ్రూపు ప్రథమ బహుమతిని, ఎస్.కె గల్లీ బాయ్స్ జోల పట్టు ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు. విజేతలకు వెలుగు ఏపిఎం ఎన్ దేవమంగ, వైయస్ఆర్సీపీ మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సర్ని సురేష్, ఉపాధ్యాయులు, లొండాడ అవినాష్, బాజంగి త్రినాథ్ మరియు అల్లూరి యూత్ సభ్యుల చేతుల మీదుగా విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రతి ఆట వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మండలంలో గల యువతీ యువకుల్లో గల డాన్స్ ప్రతిభను వెలికి తీసేందుకు ఈ డాన్స్ పోటీలను నిర్వహిస్తున్నామని అల్లూరి యూత్ సభ్యులు గంపరాయి ఉదయ్ కుమార్, సమరెడ్డి గణపతి రాజు, సమ్మె రెడ్డి శ్రీను, అడకటియ కిరణ్, గంపరాయి కృష్ణ, సోనియా రవికుమార్, పొడుగు మురళి, అప్పల బత్తుల బ్రహచారి, దుప్పాటి శివ, శ్రీను, సతీష్, గణేష్ లు తెలిపారు.

## విజయవాడ వరదబాధితుల సహాయ కార్యక్రమాలకు తరలివెళ్లిన గాజువాక శిష్టకరణ సాధికారాసమితి నాయకులు

గాజువాక, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త



ఈమధ్య విపరీతమైన వరదలతో అతలాకుతమైన విజయవాడ వరదబాధితులకు విశాఖపట్నం శిష్టకరణ సాధికార సమితి ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడ లో ఆహారధాన్యం, పప్పులు, వంటనునె, కాయగూరలు, మందులు, దుస్తులు, దుప్పట్లు 100 మంది కుటుంబాలకు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర శిష్టకరణ సాధికార సమితి కన్వీనర్ అక్కుమహంతి రాజా, విశాఖపట్నం జిల్లా కన్వీనర్ బలివాడ సత్యారావు, స్టేట్ మెంబెర్ బాసంగి తిరుపతి రావు, గాజువాక కన్వీనర్ ప్రతాపరావు శ్రీనివాసరావు, పార్లమెంట్ కమిటీ మెంబెర్ బాసూరి శ్రీనివాసరావు, రాష్ట్ర శిష్టకరణ తెలుగుదేశం సాధికారాసమితి కార్యవర్గ సభ్యులు ఇతర పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్బంగా రాష్ట్ర మంత్రి వర్యులు కొల్లి రవీంద్ర గారిని కలిసి విజయవాడ లో జరిపిన సేవా కార్యక్రమములు గురించి వివరించగా ఆయన రాష్ట్ర శిష్టకరణ సాధికారిక కమిటీ కన్వీనర్ ,ఇతర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియపర్చుతు భవిష్యత్ లో కూడా మరిన్ని గొప్ప సేవా కార్యక్రమాలు చేస్తూ దినదిన అభివృద్ధి చెందాలని అభిలాషించారు.

## ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి



రాజవొమ్మంగి సెప్టెంబర్, 15, ప్రభాతవార్త

మండలంలో దూసరపాము గ్రామంలో పొలానికి మోటార్ బైక్ వెళ్లి అక్కడ దిగిన వ్యక్తిని ట్రాక్టర్ వెనుక నుండి ఢీకొట్టడంతో ఇద్దరికి గాయాలు అయ్యాయి. మెరుగైన వైద్యానికి తరలిస్తుండగా మరిసే బాబూరావు అనే వ్యక్తి మార్గమధ్యంలో మరణించారు. రాజవొమ్మంగి ఎస్.ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దూసరపాము గ్రామానికి మరిసే బాబూరావు సత్యనారాయణ లు పొలానికి మోటార్ బైక్ పై వెళ్లి పొలం సమీపం వద్ద ఆగి ఉండగా వెనుక నుండి ట్రాక్టర్ డీ కొట్టడం జరిగిందన్నారు. ఇద్దరికి గాయాలు కావడంతో రాజవొమ్మంగి పి.హెచ్.సి కి తరలించారన్నారు. ప్రాధమిక చికిత్స మెరుగైన వైద్యానికి రిఫర్ చేశారు. 108 బాబూరావు, సత్యనారాయణ లను తరలిస్తుండగా మార్గమధ్యంలో బాబూరావు మరణించారు. ఏలేశ్వరం సి.హెచ్.సి నుండి బాబూరావు మృతదేహాన్ని ప్రత్తిపాడు ఆసుపత్రికి తరలించారు. రెండో వ్యక్తి సత్యనారాయణ ను కాకినాడ తరలించారు..రాజవొమ్మంగి ఎస్.ఐ వెంకయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేల కూలిన సెల్ టవర్ సోలార్ సామగ్రి



**అమ్మవారి దారకొండ పంచాయితీలో సంకేతాలకు అంతరాయం**

గూడెం కొత్తవీధి, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త

మండలంలో అమ్మవారి దారకొండ పంచాయితీ ఆకులూరు కొండ ప్రాంతంలో సెల్ టవర్ నిర్మించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సెల్ టవర్ సోలార్ సామాగ్రి నేలకూలి ధ్వంసమైంది.దీంతో ఆ ప్రాంతంలో గత వారం రోజులుగా సంకేతాలు నిలిచిపోయాయని అత్యవసర పరిస్థితుల్లో సమాచారం చేరవేయడం ఇబ్బందిగా ఉందని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత సెల్ టవర్ యాజమాన్యం ఇప్పటివరకు ఎటువంటి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టలేదని తక్షణమే స్పందించి సంకేతాలు పునరుద్దరణ చేయాలని కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి



**ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలు**

ఆనందపురం, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని శొంట్యాం పంచాయతీ మిందివాని పాలెం గ్రామానికి సమీపంలో జాతీయ రహదారిపై శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ఆటో డ్రైవర్ మృతి చెందగా ఇద్దరు మహిళలు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆనందపురం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భీమునిపట్నం మండలం జీరుపేట గ్రామానికి చెందిన చిల్లా మాధవరెడ్డి (51) ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇదిలా ఉండగా శనివారం సాయంత్రం చేపల వ్యాపారం చేసుకునే రమ్య, గరగయమ్మలను తన ఆటోలో ఎక్కించుకొని లంకెలపాలెం వెళ్ళాడు. అక్కడ చెరువు చేపలు, రొయ్యలను ఆ మహిళలు కొనుగోలు చేసుకుని ఆటోలో లోడ్ చేసుకుని తిరిగి శనివారం రాత్రి బయలుదేరారు. ఆ ఆటో మిందివానిపాలెం వద్ద గల కేకే కోల్డ్ స్టోరేజ్ వద్దకు చేరుకునేసరికి ఆటో వెనుక వైపు గల టైర్ పంక్చర్ అయింది. దీంతో మాధవరెడ్డి ఆటోను రోడ్డు పక్కన నిలిపివేసి టైరు మార్చుతున్నాడు. ఈ లోగా పెందుర్తి నుంచి ఆనందపురం వైపు సిమెంట్ మిక్సర్ లోడుతో వస్తున్న లారీ ఆటోను వెనుక వైపు నుంచి ఢీకొని మాధవ రెడ్డి తో పాటు ఆటోను కొంత దూరం ఈడ్చుకొని పోయింది. ఈ సంఘటనలో మాధవరెడ్డి పైనుంచి లారీ వెళ్లిపోవడంతో తీవ్రంగా గాయపడి అక్కడి కక్కడే మృతి చెందాడు. ఆటోలో ఉన్న ఇద్దరు మహిళలు తీవ్రంగా గాయపడగా తగరపువలస లోని ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స కోసం తరలించారు. సిఐ చింత వాసునాయుడు కేసు నమోదు చేయగా ఎస్సై శివ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుని మృతి

అనకాపల్లి, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త



అరబుపాలెం గ్రామంలో అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఒక ఇటుక బట్టీ పరిశ్రమలో డ్రైవర్ గా పని చేస్తున్న గుర్రాల బుజ్జి (24) శనివారం సాయంత్రం బట్టీని ఆనుకుని ఉన్న గెడ్డలో దిగి మృతి చెందినట్లు బట్టీ యజమాని చెబుతున్నారు. అక్రమ విద్యుత్ కనెక్షన్ కోసం ఈ గట్టు నుంచి ఆవలి గట్టుకు వెళ్లే క్రమంలో నీట మునిగి చనిపోయినట్లు బట్టీలో కార్మికులు చెబుతున్నారు. మృతి చెందిన బుజ్జి కి ఈత వచ్చునని, పది అడుగుల లోతు ఉన్న గెడ్డలో పడి మృతి చెందడం నమ్మశక్యంగా లేదని కొందరు అంటున్నారు. ఏదేమైనప్పటికీ ఆదివారం సాయంత్రం వరకూ గెడ్డలో గాలింపు జరిగినప్పటికీ మృతదేహం లభ్యం కాలేదు. ఈ మృతి పట్ల పలువురు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ కనెక్షన్ అక్రమమైనా, సక్రమమైనా డ్రైవర్ ఎందుకు జోక్యం చేసుకున్నాడు ? నిజంగా గెడ్డలో దిగి మృతి చెందాడా ? లేక మృతదేహాన్ని మాయం చేసారా ? అన్న విషయం పోలీసుల దర్యాప్తులో తేలాల్సి వుంది. కాగా గతంలో కూడా ఇదే బట్టీ లో 30 ఏళ్ల యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మృతి చెందిన యువకుని పేరిట బట్టీకి చెందిన పలు వాహనాలు రిజిస్ట్రేషన్ చేసి ఉన్నాయి. గుండెపోటుతో మృతి చెందారని, మృతునికి బంధువులు కూడా ఎవరూ లేరని శవ పంచనామా లో పోలీసులు తప్పుడు సమాచారం పొందుపరిచారు. ఈ విషయాన్ని కూడా పోలీసులు దర్యాప్తు చేయాలని పలువురు కోరుతున్నారు. మృతదేహం లభ్యమైన వరకూ అసలు కారణం తెలీదని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు.

# గంజాయితో పాత నేరస్తుని అరెస్ట్

## వివరాలు వెల్లడించిన ఎసిపి సిహెచ్ పెంటారావు



విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త

కొద్ది రోజుల క్రితం పీఎంపాలెం పోలీస్ స్టేషన్ నుంచి పరారైన నిందితుడు గంజాయితో పోలీసులకు ఎట్టకేలకు దొరికిపోయాడు. ఈ మేరకు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు దిశ ఏసీపీ సిహెచ్. పెంటరావు తెలిపారు. ఆదివారం పిఎం పాలెం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయనగరం జిల్లా మోడీవలసకు చెందిన ఎర్నింటి కృష్ణబాబు ఇంటర్మీడియట్ వరకు చదివాడు. తాను ఇంటర్మీడియట్ చదివే సమయంలో చెడు వ్యసనాలకు బానిసై డబ్బులు కోసం దొంగతనాలకు పాల్పడ్డాడు. నిందితుని మీద భీమిలి పోలీస్ స్టేషన్లో 5 కేసులు, ఆనందపురం పోలీస్ స్టేషన్లో కేసు. పద్మనాభం పోలీస్ స్టేషన్ లో కేసు, పీఎం పాలెం పోలీస్ స్టేషన్లో కేసు, డెంకాడ, విజయనగరం పోలీస్ స్టేషన్లలో ఒకొక్క కేసులు ఉన్నాయి. ఈ సంవత్సరం మార్చి నెలలో భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఇంటి దొంగతనం కేసులో ముద్దాయి జైలుకు వెళ్ళి, ఆగష్టు నెలలో విడుదల అయ్యాడు. జైలులో తనకు పరిచయం అయిన కోనాడ రాంబాబుతో కలిసి ఆరిలోవ ఏరియాలో ఒక యమహా బైక్ చోరీకి పాల్పడ్డాడు. తరువాత ట్రెంచ్ మెరైన్ అపార్ట్మెంట్, రుషికొండ లో నాలుగు మొబైల్ ఫోన్లు, విజయనగరం పరిధిలో ఒక హీరో బైక్, ఆనందపురం, ఎలక్ట్రికల్ ఆఫీస్ వద్ద ఒక పల్సర్ బైక్ ను దొంగతనం చేసాడు. అవి అమ్మితే పోలీస్ లకు పట్టుపడతానని వాటిని అమ్మకుండా, కొమ్మాది శివారు దేవి మెట్ల వద్ద గల ఒక పాడుబడిన రేకుల షెడ్డులో ఉంచాడు. ముద్దాయి స్నేహితుడు కోనాడ రాంబాబు ఇచ్చిన రెండు కేజీల గంజాయిని కూడా విశాఖ రైల్వే స్టేషన్ వద్ద అమ్ముదామనే ఉద్దేశంతో పై రేకుల షెడ్డు లోనే దాచి ఉంచాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న పోలీసులు అతనిని అరెస్ట్ చేసి గంజాయి, దొంగిలించిన 4 సెల్ పోన్లు, ఒక పర్సనల్ సెల్ ఫోన్, 3 బైక్ లను వశపరుచుకొని, నిందితుడిని కోర్టు ముందు హాజరుపరిచి జ్యూడిషయల్ రిమండ్ కు తరలించినట్టు ఏసిపి తెలిపారు. సీఐ జి. బాలకృష్ణ నేతృత్వంలో పీఎం పాలెం సిఐ బాలకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్రాభివృద్ధి జరగాలి.. ప్రజలు సంతోషంగా ఉండాలి: హోంమంత్రి అనిత



నక్కపల్లి, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త

రాష్ట్రం అభివృద్ధి చెందాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని తమిళనాడు రాష్ట్రంలో ఉన్న అరుణాచలేశ్వర్వుడ్ని కోరుకున్నట్టు రాష్ట్ర హోం , విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. అరుణాచలం పర్యటనలో భాగంగా కుటుంబసభ్యులతో కలిసి జ్యోతిర్లింగ స్వరూపుడైన ఆ మహాశివుడ్ని కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి అనిత దర్శించుకున్నారు. అంతకు ముందు గిరి ప్రదక్షిణ కూడా చేశారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణ మధ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనానంతరం వేదాశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు.

## నిధుల కోసం మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ వినతి

**అరకు టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ చప్పలి శంకర్ రావు**

పాడేరు, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త



హుకుంపేట మండలం లోని రాప సెగ్మెంట్ రాప పంచాయితీ లివిటి బ్రిడ్జి నిర్మాణం, ఓల్డ పంచాయితీ ఓల్డ, పూసల గరువు మధ్య, తారు రోడ్డు,బ్రిడ్జి నిర్మాణం,ఓల్డ నుండి వీరుండ్ల కు తారు రోడ్డు, రాప జంక్షన్ నుండి తీంద్రాయి,ఈదుల గరువు,మీదుగా ఇరుకు రాయి వరకు తారు రోడ్డు, మధ్యలో బ్రిడ్జి, రాప జంక్షన్ నుండి కోట గరువు, బురద గుమ్మి వరకు మధ్యాలో బ్రిడ్జి, తారు రోడ్డు,రాప కాలనీ నుండి కాంగు పుట్టువరకు తారు రోడ్డు, జాంకరం పుట్టు నుండి తీగలవలస వరకు తారు రోడ్డు,బురద గుమ్మి నుండి తాడి పుట్టు వరకు తారు రోడ్డు,బొడ్డా పుట్టు పంచాయితీ ముల్కాయి పుట్టు నుండి ఎర్ర గొప్పు వరకు తారు రోడ్డు,లివిటి, ఎర్ర గొప్పు, పూసల గరువు గ్రామాల్లో డ్రైన్లు, సీసీ రోడ్లు, పూసల గురువులో త్రాగు నీటి పైప్ లైన్,కాంగు పుట్టు, గొంది రాప, లివిటి, ల్లో స్కూల్ ప్రహరీ గోడ లు మంజూరు చేయాలనీ మాజీ మంత్రి కు ఇచ్చిన వినతిపత్రం లో తెలుగు దేశం పార్టీ అరకు నియోజకవర్గం ఎస్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ చప్పలి శంకర్ రావు పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన మాజీ మంత్రి, అరకు టీడీపీ ఇన్ ఇన్ చార్జ్ శ్రావణ్ కుమార్ నిధులు మంజూరు కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో పాతకోట మాజీ సూపర్ సర్పంచ్ పెనుమల రామలింగం, బీజేపీ హుకుంపేట మండల ప్రధాన కార్యదర్శి గంజాయి గంగా రాజు తదితరులు పాల్గొన్నారు.

## అమ్ముడు పోయిందెవరో ప్రజలకు తెలుసు!



**ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుకు ఆ గుణం లేదు - వైసిపి**

కొయ్యూరు, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త

వైసీపీలో గెలిచి, రూ. కోట్లకు ఆశపడి, టీడీపీకి అమ్ముడుపోయి, రెండు ఎన్నికల్లో ప్రజలతో ఛీ కొట్టించుకున్నదెవరో? ఏజెన్సీ ప్రజలకు తెలుసునని చింతపల్లి ఏఎంసి మాజీ చైర్ పర్సన్ జైతి రాజులమ్మ ఎద్దేవా చేశారు. ప్రజాభిమానంతో గెలిచిన కొద్ది రోజుల్లోనే విలువలు విశ్వసనీయతతో నడుచుకుంటున్న వైసీపీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజును అబాసుపాలు చేయడం టిడిపి ముసుగులో ఉన్న మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, గోవింద్ కనుసైగల్లో పనిచేసే తొత్తులవల్ల కాదని ఆమె అన్నారు. ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు పై బురదజల్లేందుకే టిడిపి నేతలు చౌకబారు ఆరోపణలు చేస్తున్నారని ఆమె దుయ్యబట్టారు. విశ్వేశ్వర రాజు గెలుపును ఓర్వలేకనే, బినామీ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ గా ఉన్న ఈశ్వరి, గోవిందులు తప్పుడు ప్రకటనలు చేయిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈశ్వరిని ఏజెన్సీ ప్రజలే కాక, టిడిపిలోని కొంతమంది నేతలు కూడా వ్యతిరేకిస్తున్నారని ఆమె అన్నారు. ఆదివాసి గిరిజన కూటమి నేతలను గుప్పెట్లో పెట్టుకుని దందా చేయాలని ఆ బినామీ ద్వయం ప్రయత్నిస్తోందని ఆమె విమర్శించారు. ఆదివాసి హక్కులను బినామీ నేతలు లాక్కోవాలని చూస్తే తాము ఊరుకోమని, ఆ బినామీ నేతల ఆటలు సాగనివ్వమని ఆమె హెచ్చరించారు. ఇప్పటికే కొంతమంది టిడిపి నేతలు హాస్టళ్లలో వసూళ్లు ప్రారంభించారని ఆమె దుయ్యబట్టారు. ఆ బినామీ నేతలు ఎవరైనా ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు విశ్వసనీయత, నిజాయితీ ముందు తోక ముడవాల్సిందేనని, తప్పుడు ప్రకటనలు చేస్తే చూస్తూ ఊరుకోమని రాజులమ్మ హెచ్చరించారు.

## పురాతన దైవక్షేత్ర ఆలయ అభివృద్ధికి రూ.25 లక్షలతో ప్రణాళిక

పాడేరు, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా,పాడేరు లో ఉన్న అతి పురాతన దైవ క్షేత్రం శ్రీ నీలకంటేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయము ఆధ్యాత్మిక సేవా సంఘం సర్వసభ్య సమావేశం ఆలయ ధర్మ కర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు అధ్యక్షతన ఆదివారం జరిగింది.ఈ సమావేశము నందు సభ్యులు పాల్గొని ఆలయ అభివృద్ధికి ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల నిర్వహణ తీరుతనులను చర్చించారు. రోజు రోజుకి స్వామివారి ఆలయ దర్శనానికి భక్తుల సంఖ్య పెరుగుతుంది కాబట్టి మౌలిక సదుపాయాల కల్పన , దేవాలయ కార్యాలయ నిర్మాణానికి,మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించి చర్యలు తీసుకొనుటకు కమిటీ చర్చించినది. రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయ ముఖమండపం నిర్మాణం వేగవంతం చేయుట, సుందరీకరణ పనులు,ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల నిర్వహణ ఒక ప్రణాళిక బద్ధముగా నిర్వహించేందుకు ఉప కమిటీలను ఏర్పాటు చేసుకొని వారికి బాధ్యతలు అప్పగించి నిర్వహించాలని కమిటీ తీర్మానించారు.తదుపరి సమావేశంలో పూర్తిస్థాయి ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల నిర్వహణ షెడ్యూల్ను వార్షికంగా ప్రకటించుకునే విధంగా ఈ సమావేశంలో నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఆధ్యాత్మిక సేవా బృంద సభ్యులు ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల సీతారామస్వామి, ముఖ్య కార్యవర్గ సభ్యులు సిద్దనాతి కొండలరావు, వంతింభ రాజబాబు, దేశి ది బాబురావు, కొమోజి వెంకటరమణ, కొట్టగుల్లి రామారావు , బొడ్డు ముకుందరావు,యాదగిరి శ్రీనివాసరావు, కొట్టగుల్లి పోతురాజు, దాసరి , బెహరా నాని , శోభ తిరుపతిరావు, కీముడు ప్రభాకర్, పలాసి బాలన్న, కళ్యాణ్ రాజ్, సలుగు మోహన్, కటారి శ్రీనివాస్ నాయుడు,పొట్నూరి రవిశంకర్ పాల్గొన్నారు,

## జాతీయస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు నగర క్రీడాకారులు



గాజువాక, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త

పాతకర్నవానిపాలెంలో గాజువాక బిజెపి కన్వీనర్, కిక్ భాక్సింగ్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కరణంరెడ్డి నరసింగరావు కార్యాలయంలో ఆదివారం జాతీయ కిక్ భాక్సింగ్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక జరిగింది. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడుతూ సెప్టెంబరు నెల 27వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్ లో జరగబోయే జాతీయ స్థాయి కిక్ భాక్సింగ్ పోటీలకు ఇరవై మంది క్రీడాకారులు ఎంపికయ్యారని అన్నారు. రాష్ట్ర కిక్ భాక్సింగ్ సంఘం అధ్యక్షులు గంటా.నూకరాజు ఆధ్వర్యంలో విశాఖ జిల్లా నుండి పదకొండు మంది వెల్లనున్నారని అన్నారు. పోటీల్లో గెలుపొంది రాష్ట్రానికి జిల్లాకి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని అన్నారు. పోటీల్లో జూనియర్, సబ్-జూనియర్ క్రీడాకారులు పాల్గొంటారని అన్నారు. క్రీడల ద్వారా ఆత్మ స్థైర్యంతో పాటు ఆత్మ విశ్వాసం పెంపొందించుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో టీం మేనేజర్ ప్రేమ్,మురళీకృష్ణ, సుదాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం ధర్మం కోసం బిజెపి సభ్యత్వం తీసుకోండి

**-గాజువాక బీజేపీ కన్వినర్ కేఎన్ఆర్**

గాజువాక, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త



గాజువాక పాతకర్నవానిపాలెం వైజంక్షన్ వద్ద గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో ఆదివారం బిజెపి సభ్యత్వ నమోదు జరిగింది. ఈ సందర్బంగ నరసింగరావు మాట్లాడుతూ పార్టీ పెద్దల సూచనల మేరకు గాజువాక ఇరవై వార్డుల్లో ఆయా వార్డు అధ్యక్షులు మండల అధ్యక్షులు ప్రతి ఒక్కరి ఇంటింటికి వెల్లి సభ్యత్వం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గాజువాక నియోజకవర్గం ఐదవ స్థానంలో వుందని అన్నారు. ప్రధాని మోది సుపరిపాలనకు ఆకర్షితులై పలువురు నూతన కార్యకర్తలు సభ్యత్వం తీసుకుంటున్నారని అన్నారు. దేశం కోసం ధర్మం కోసం బిజెపిలో సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. సభ్యత్వ నమోదులో పాల్గొన్న నాయకులు కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరావు,బొత్స దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు తగదు..!

### వైసిపి గిరిజన విభాగ యువ నేత సమిరెడ్డి కృప



కొయ్యూరు, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త

ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు పై కూటమి నాయకుల అనుచిత వ్యాఖ్యలు సరికావని మండల వైకాపా నేత సమరెడ్డి కృప అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ-అమ్ముడుపోయే గుణం ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజుకు లేదని ఆయన అన్నారు. అతని ప్రజాధారణ చూసి ఓర్వలేక కొంతమంది కూటమి నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పార్టీలు మారే కూటమి నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలని గుర్తు చేశారు.విలువలకు విశ్వసనీయతకు ప్రాధాన్యత ఇచ్చే ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజుకు టిడిపిలో చేరే అవసరం లేదన్నారు.ఎన్నో ఏళ్లుగా వైకాపా బలోపేతానికి ఆయన కృషి చేశారని పదవులకు కాసులకు కక్కుర్తి పడే మనస్తత్వం ఆయనది కాదన్నారు. కూటమినేత ఈశ్వరి ఓటమిని భరించలేక ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు పై నిందలు వేయిస్తున్నారని, ఆధారాల్లేని ఆరోపణలు చేస్తే సహించబోమని అన్నారు.

## వరద నుండి విముక్తి, పారిశుధ్య పనులు వేగవంతం

వి.ఆర్.పురం, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త



గోదావరి,శబరి నదులు శాంతించి శ్రీరామగిరి గ్రామానికి ఎట్టకేలకు వరద నుండి విముక్తి లభించింది. దీంతో ఆదివారం స్థానిక సర్పంచ్ పులి సంతోష్ కుమార్ గ్రామంలో పూడిపోయిన డ్రైనేజీల నుండి పూడిక తీపించి, పారిశుధ్య పనులు చేపించారు. వరదల నేపథ్యంలో శ్రీరామగిరి గ్రామం పది రోజుల పాటు వరద నీటిలోనే మునిగి ఉన్న విషయం పాఠకులకు విదితమే. ఈ నేపథ్యంలో ఎలాంటి అంటు వ్యాదులు ప్రభలకుండా గ్రామంలో వీధి,వీధిన బ్లీచింగ్ చెల్లించి, ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొడిచల దుర్గారావు, గుండిపూడి లక్ష్మణ్ రావు, పూసం రవివర్మ, అత్మకూరి కాంతారావు, నాళ్ళారప చందరావు తదితరలు గ్రామస్తులు.

## "తోట"ను సత్కరించిన కళాశాల యాజమాన్యం



నక్కపల్లి, సెప్టెంబర్, 15, ప్రభాతవార్త


భారతదేశ రాజధాని ఢిల్లీలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ ను సర్వేపల్లి రాధాకృష్ణ అవార్డు అందజేసిన సందర్భంగా కాకినాడ జిల్లా తుని విద్యాసంస్థ జరిపిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. సత్కరించిన వారిలో రాత్రి చైర్మన్ జి సుబ్బారావు , కలిదిండి సత్యనారాయణ రాజు , జూరెడ్డి చిరంజీవి తదితరులు ఉన్నారు.

## గిరిజనులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి



పాచిపెంట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త : ఎన్నికల ముందు గిరిజనులకు ఇచ్చిన మాటని నిలబెట్టుకున్నందుకు పాచిపెంట మండలం కేసలి పంచాయతీ, కుమ్మరివలస గిరిజనులు మర్యాద పూర్వకంగా మంత్రి గుమ్మిడి సంధ్యా రాణిని కలిసి అభినందనలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గిరిజను లకు ఇచ్చిన మాట ప్రకారం కేసలి పంచాయతీ పాచిపెంట శివాలయం పక్కన గల ఎర్రడ్లవలస గిరిజన గ్రామం నుంచి నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతా భావంతో గిరిజనులు సంధ్యారాణికి సన్మాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకుడు పాంచాలి సర్పంచ్ జి.యుగంధర్ సీనియర్ తెలుగుదేశం నాయకుడు కోరుపిల్లి సురేష్, కేసలి గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు ఆకుల శ్రీనివాసరావు, ఆకుల సాయి, కుమ్మరివలస గిరిజన పెద్దలు పాల్గొన్నారు.

## వ్యాధిగ్రస్తునికి ఆర్ధిక చేయూతనిచ్చిన దాతలు



గరివిడి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త : స్థానిక శ్రీ వేద జూనియర్ కళాశాలలో బోధనేతర విభాగంలో విధులు నిర్వహిస్తున్న డి.వెంకటరమణ అనే నిరుపేద చిరు ఉద్యోగి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన చేయి మణి కట్టు బాగంలో కణిత ఏర్పడింది. ఆ భాగాన్ని శస్త్ర చికిత్స ద్వారా తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. చికిత్స చేయని పక్షంలో చేయి పూర్తిగా తొలగించే పరిస్థితి ఉత్పన్నమైంది. పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న వెంకటరమణను ఆపదలో ఆదుకునేందుకు దాతలు ముందుకు వచ్చారు. ఆపరేషన్‌కి తమవంతు సాయం అందించి తమ దయార్ధ హృదయాన్ని చాటుకున్నారు. వెంకటరమణ చికిత్స కోసం కళాశాల వ్యవస్థాపక, ప్రిన్సిపాల్ డాక్టర్ చుక్క రమేష్ పదివేలు, ఎస్.ఎం.ఎస్ డైరెక్టర్ వాకాడ గోపి పదివేలు రూపాయలు, గరివిడి మండల జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు పది వేలు, సహాయ అధ్యక్షుడు ఉప్పు శ్రీను ఐదువేలు, హరిబాబు (దేవాడ) 11వేలు కళాశాల విద్యార్థులు ఐదువేలు, విద్యార్థులు సేకరించి 16వేలు, అలాగే అందరూ ఎవరికి తోచని సహాయం చేసేందుకు ముందుకుకొచ్చారు. ఆపదలో ఉనన రోగకి అపన్న హస్తం అందించి తమ దాతృత్వాన్ని దాతలు చాటుకోవడం అభినందనీయం.

## అన్న సమారాధన కార్యక్రమాలు గొప్ప సాంప్రదాయం



నెల్లిమర్ల,సెప్టెంబరు 15 ప్రభాతవార్త : ఉత్సవాలు, వేడుకల పేరిట అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప సాంప్రదాయ మని నగర పంచాయితీ వైస్‌చైర్మన్ సముద్రపు రామారావు అన్నారు. నగరపంచాయితీ పరిధిలోని జరజాపుపేట 18వ వార్డు శాంతినగర్ వీధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం భారీ స్థాయిలో అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నసమారాధన కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటా ఈ ఉత్సవాలతో పాటు అన్న సమారాధన కార్యక్రమాన్ని కొనసాగించాలని అన్నారు. గణపతి ఉత్సవాలు జాతీయ సమైక్యతకు, సమగ్ర తకు దోహదపడతాయని అన్నారు. వర్గవిభేధాలకు తావు లేకుండా ఉత్సవాలు నిర్వహించడం సమైక్యతకు, ఏకాభిప్రాయానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రామారావుతో పాటు 17,18 వార్డుల కౌన్సిలర్లు అవనాపు సత్యనారాయణ, నల్లి కృష్ణవేణి, టిడిపి 18వ వార్డు ఇన్‌చార్జ్ కాళ్ల రాజశేఖర్, వీధి పెద్దలు బుగత రాము, కనకల వెంకటి, పల్ల రాము, ఉత్సవ నిర్వహణ కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

## రంగరాయపురంలో అన్న సమారాధన



లక్కవరపుకోట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త : మండలంలోని రంగరాయపురం గ్రామంలో గల శాలివాహన సంఘం (కుమ్మరి) సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవ రాత్రులలో భాగంగా ఆదివారం జరిగిన పూజ కారక్రమంలో ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి రాంప్రసాద్ దంపతులు పాల్గొన్నారు. వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా వారు ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. భక్తి శ్రద్దల తో ప్రజలు వినాయకునికి పూజలు చేస్తున్నారని అందరిపై వినాయకుని దయ తప్పక ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, శాలి వాహన సంఘం సభ్యులు పాల్గొన్నారు. అలాగే ఇదే గ్రామంలో యాతపేటలో వైస్ ప్రెసిడెంట్ జి.శ్రీను, ఇతర పెద్దల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రుల్లో భాగంగా అన్నసమారాధ ఏర్పాటు చేసి ఆదివారం నిమజ్జనం కార్యక్రమం మేళ తాళాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువ మహిళలు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు.

## మెట్టపల్లిలో నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం




చీపురుపల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త : ఈ నెల 16న సోమవారం నాడు చీపురుపల్లి మండలం మెట్టపల్లి గ్రామంలో మానవీయత సంస్థ, మెట్టపల్లి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యం లో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రసుట అధ్యక్షుడు బి.వి. గోవిందరాజులు ఆదివారం విలేకర్లకు తెలిపారు. విజనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుందన్నారు. గ్రామంలో ఉమరామలింగేశ్వర మందిరం వద్ద 9 గంటలకు వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు. ఈ శిబిరంలో నేత్ర వైద్యం అవసరమైనతో కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయబడతాయన్నారు. మెట్టపల్లి పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## చినుకు పడితే చాలు.. ఆ రోడ్డు చిత్తడి..



చీపురుపల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త : చినుకు పడితే చాలు ఆ రోడ్డు చిత్తడి. గతుకులమయమైన రహదారి ఇక్కట్లు పడుతున్న చిన్నారులు. కొద్దపాటి వర్షం పడితే చాలు ఆ రోడ్డు చిత్తడి చిత్తడిగా మారుతుంది. అంగుళానికి గురి చెప్పిన రోడ్డంతా గతుకుల మయం కావడంతో ఆ రోడ్డుపైన నడవాలన్నా వాహనాలను నడపాలన్న నరకయాతన పడాల్సిందే. చీపురుపల్లి పట్టణ కేంద్రంలో తెలుగుదేశంపార్టీ కార్యాలయానికి ఎదురుగా రహదారి దుస్థితి ఇది. ఈ రహదారిలో చిన్న పిల్లలకు సంబందించి రెండు ప్రైవేటు పాఠశాలలు ఉండటంతో ఆ పాఠశాలకు చేరాలంటే విద్యార్థులు వారి తల్లిదండ్రులు కూడా నరకయాతన పడుతున్నారు. లిటిల్ ఏంజిల్, సన్‌వెల్ ప్రైవేటు పాఠశాలలు ఈ రహదారిలో ఉన్నాయి. అంతేకాకుండా నిత్యం ఈ రహదారికి గుండా పిల్లలను వాహనాలపై పాఠశాలకు వెళుతున్న విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాలకు సంబందించిన వాహనాలు కూడా రాకపోకలు సాగించడానికి ఇక్కట్లు ఎదుర్కొక తప్పడం లేదు. ఇదిలా ఉండగా ఇది రహదారిని ఉపయోగించుకుంటూ ప్రదాన రహదారికి ఒక కిలోమీటరు దూరంలో గల రెవెన్యూ డివిజన్ కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ వసతి గృహం, ఆదర్శ పాఠశాల, వసతి గృహాలు, మార్కెట్ కమిటీ కార్యాలయాలు పని చేస్తుండటంతో వాటి పనితమీద రాకపోకలు సాగించే ఉద్యోగస్తులు సైతం ఈ రహదారిలో ప్రయాణించడానికి నరకయాతన పడుతున్నారు. ప్రస్తుతం మట్టి రహదారిగా ఉన్న ఈ ప్రాంతానికి రోడ్లు మంజూరు చేయాలని పలువురు కోరుతున్నారు.

## నేను ఉన్నాను.. నేను విన్నాను : మంత్రి సంధ్యారాణి



సాలూరు, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త : టిడిపి కూటమి ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారమే సీఎం చంద్ర బాబు ప్రభుత్వ లక్ష్యమని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. ఆది వారం ఉదయం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో నియోజకవర్గంలో ఉన్న ప్రజలు అనేక సమస్యలు తెలియజేస్తూ ఆమెకు వినతి పత్రం అందించారు. కొన్ని సమస్యలపై వెంటనే స్పందించి వెంటనే సంబందిత అధికారులతో చరవాణిలో మాట్లాడి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు అంతేకాకుండా వచ్చే ఏడాది శ్యామలాంబ అమ్మవారి పండుగ దృష్టిలో పెట్టుకుని వినాయక నిమజ్జనం ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో ముగించేందుకు అందరి సహాయ సహకారాలు కోరారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అఆగే సేవలు అందించేందుకు అందుబాటులో ఉంటూ అనిన సమస్యలు వింటానని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు.

## పుస్తక పఠనం అలవాటుగా మార్చుకోవాలి



చీపురుపల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త : ప్రతి విద్యార్థి పుస్తక పఠనం అనేదిఒక మంచి అలవాటుగా చేసుకోవాలని ఆశయ రూరల్ లైబ్రరీ అధ్యక్షుడు రెడ్డి రమణ కోరారు. ఆదివారం నాడు చీపురుపల్లి మండలం యాలకలపేట గ్రామంలో ఆశయ యూత్ అసోసియేషన్, ఆశయ రూరల్ లైబ్రరీ వారి ఆధ్వర్యంలో నడుపుతున్న మొబైల్ బైక్ లైబ్రరీను గ్రామంలో ఉన్న విద్యార్థులు వద్దకు పుస్తకాలు పరిచేయం చేశారు. అనంతరం పుస్తక పఠనంపై అవగాహన కల్పించారు. వారితో చదవడం అలవాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వల్ల మనకు జ్ఞానాన్ని పెంచుతుందన్నారు. తెలుగు భాషా నైపుణ్యాన్ని మెరుగు పరచడంతో పాటు విద్యార్థులు ఊహాశక్తిని విస్తరిస్తుందన్నారు. పుస్తక పఠనం ద్వారా వివిధ సంస్కృతులు చరిత్ర తెలుసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే రోజుకు రెండు గంటలు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనతరం పుస్తకాలు చదివిన విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. అందులో రాసిన విద్యార్థులకు పుస్తకాలు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశయ సంస్థ సభ్యుడు ఎ.రామకృష్ణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నూరేళ్ల సాహితీ వేత్తను సత్కరించిన గౌరినాయుడు



లక్కవరపుకోట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త : అడుగుపెట్టిన ప్రముఖ వైద్యుడు, అనువాదకుడు, రచయిత, డాక్టర రాచకొండ నరసింహశర్మను యువ సాహితీవేత్త డాక్టర్ కిలారి గౌరినాయుడు ఆయన స్వగృహంలో కలుసుకుని ఆయన ఆశీర్వాదాలు తీసుకుని మెమొంటోతో ఆయన్ని సత్కరించినట్లు గౌరినాయుడు తెలిపారు. రాచకొండ నరసింహ శర్మ వైద రంగంలో, సాహిత్య రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని వందేళ్ళు దాటిన తరువాత కూడా చదవటం, రాయడం వారి దిన చర్యలో ఒక బాగంగా ఉండటం గొప్ప విశేషమని గౌరినాయుడు పేర్కొన్నారు. నేటి యువతరం, నరసింహ శర్మను ఆదర్శంగా తీసు కోవాలని గౌరినాయుడు సూచించారు. 14 ఏళ్లుగా రాచకొండ నరసింహ శర్మ తనకున్న సాహిత్య అను బంధాన్ని ఈ సందర్భంగా గౌరినాయుడు గుర్తు చేసుకున్నారు. సాహిత్య రంగంలో కృషి చేస్తున్న కవులను, రచయితలను ప్రోత్సహించడానికి విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించే కార్యక్రమాలను నిర్వహించడానికి రాచకొండ నరసింహశర్మ సాహితీ సంస్థ స్థాపించి సాహిత్య రంగానికి నరసింహవర్మ తనవంతు సహకారం అందిస్తున్నారని గౌరినాయుడు తెలిపారు. ఈ సందర్భంగా నరసింహ శర్మను విశాఖపట్నంలో వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలపి సన్మానించారు. ఎన్నో వినూత్న కార్యక్రమాలు నిర్వహించాలని పెద్దాయన తెలిపారని ఆయన ఆజ్ఞను శిరసా వహిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్‌కుమార్, వెంకటరత్నం, అప్పారావు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## కర్షక మహర్షి ఆసుపత్రిలో ప్రారంభమైన ఎన్టీఆర్ వైద్య సేవలు



పార్వతీపురం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త : నగరంలోని ప్రముఖ వైద్యశాల కర్షక మహర్షి హాస్పటల్ ప్రైవేటు లిమిటెడ్‌లో ఆదివారం నుంచి ఉచిత ఎన్టీఆర్ వైద్యసేలు (ఆరోగ్యశ్రీ) ప్రారంభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముగా శ్రీ ధన్వంతరి స్వామి, శ్రీ సత్యనారాయణ వ్రతములను నిర్వహించారు. హాస్పటల్‌కి అనారోగంతో వచ్చి ఆరోగ్యంతో వెనుదిరిగిన వారిని కోలాటాలు తదితర కార్యక్రమాలో ఘనంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ గత 40 సంత్సరాలు నుంచి కర్షక మహ రుషి హాస్పటల్ డాక్టర్ రామ్మోహనరావు ఆరోగ్యపరంగా తమకి అండగా నిలబడ్డారన్నారు. ధనికుడు పేదవాడు అనే తేడా లేకుండా అందరికీ వైద్యాన్ని అందుబాటులో ఉంచారని అన్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి హాస్పటల్ డైరెక్టర్ డాక్టర ద్వారపురెడ్డి రామ్మోహనరావు మాట్లాడుతూ ప్రస్తుతం మనిషిని జీవితశైలి మనిషి ఆరోగ్యంపై ఎంత ప్రభావితం చూపిస్తుందన్నారు. నేటి హడావుడి జీవితంలో మనిషి ఆరోగ్యంపై శ్రద్ద వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రపంచంలోనే ఆహార విప్లవం మన దేశం నుంచి అధికంగా పాటిస్తున్నారన్నారు. తమ హాస్పటల్ వద్ద అమృత ఆహారాన్ని తీసుకోవడం ప్రశాంత జీవానినిన గడపడానికి అలవాటు పడటం, ఉపవాస ప్రక్రియ అలవరుచుకోవడం, మంచి మనసుతో మంచి పనులు, వ్యాయామం వంటివి నిత్య జీవితంలో అలవాటు చేసుకోవాలన్నారు. ఇదంతా ప్రజలకు ఎందుకు చెబుతున్నామంటే ప్రజల ఆరోగ్యం మా బాద్యతగా బావించి సమాజం వలన వచ్చాం, సమాజ రుణం తీర్చుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి చిన్నప్పలనాయుడు, స్థానిక డాక్టర్స్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టర్ బీవీఏ స్వామికి ఏపీఎంఈడిపిఎ అవార్డు




గుర్ల, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త : మండలంలో గూడెం గ్రామానికి చెందిన ఆదికవి నన్నయ్య యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న డాక్టర బూర్లె వెంకయ్యప్పలస్వామికి ఏపీ ఎంఈడీపీఎ అవార్డు అందుకున్నారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్, ఎడ్యుకేషన్ ప్రాస్పెక్ట్ అసోసియేషన్ (ఏపీఎంఈడి పిఎ) వారు ప్రతి యేటా అందించే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ఈ ఏడాదికి గాను డాక్టర్ బీవీఏ స్వామికి ఎంపిక చేసి అందజేశారు. సంబందిత అసోసియేషన్ వారు ఈ అవార్డును ఏపీ ప్రభుత్వం ఎగ్జామినేషన్ డైరెక్టర డి.దేవానంద రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. కాగా తమ యూనివర్సిటీకి చెందిన అవార్డు అందుకునన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.వి.ఎ స్వామిని ఆదికవినన్నయ్య యూనివర్సిటీ తాడేపల్లి గూడెం క్యాపెస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.అశోక్‌తోపాటు అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## పెద్ద చెరువు రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన



చీపురుపల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త : చీపురుపల్లి పట్టణ కూరాకుల వీధిలో పెద్దచెరువుని ఆనుకుని కూరాకుల వీధి ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ఎంపిపి రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి నాలుగు లక్షల నిధులు మంజూరు చేశారు. ఆదివారం ఉదం రిటర్నింగ్ వాల్ నిర్మాణం పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. కూరాకుల వీధికి చెందిన ప్రజలు, వర్షకాలంలో పడుతున్న ఇబ్బందులను గుర్తించి రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి నాలుగు లక్షలు మంజూరు చేసినట్లు ఎంపిపి వెంకట్‌నర్సమ్మ తెలిపారు. పనులు వేగవంతం చేయాలని సంబందిత గుత్తేదారులకు ఆమె ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు వర్షకాలం సమయంలో ఇబ్బందులు పడుతున్నారని, ఇళ్లలోకి కూడా నీళ్లు వస్తున్నాని అందుకే వారి ఇబ్బందులు తొలగించడానికి నాలుగు లక్షల రూపాయలతో రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఇప్పిలి వెంకటనరసమ్మ, జడ్పీటీసీ వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, జిల్లా యువజన ఉపాధ్యక్షుడు బెల్లాన వంశీ, ఎంపిటిసి ప్రతినిధులు ఇప్పిలి గోవింద, తదితరులు పాల్గొన్నారు.

## బేబీ నాయన పిలుపుతో విరాళాల వెల్లువ



రామభద్రపురం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త : విజయవాడ వరదలు వల్ల నష్టపోయిన బాధితు లను ప్రభుత్వం అనేక స్వచ్చంద సంస్థలు ఆదుకుంటూ వారి సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు సేకరణకు ఎమ్మెల్యే బేబినాయన పిలుపు నివ్వడంతో నియోజకవర్గ నలుమూలల నుంచి విరాళలు వెల్లువగా వస్తున్నాయి. నియోజకవర్గానికి చెందిన ప్రముఖ వైద్యులు, న్యాయవాదులు, వ్యాపారస్తులు, జర్నలిస్టులతో పాటు మండల స్థాయి నాయకులు, అనేక గ్రామాల నుంచి ఆయా సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రజలు విరాళాలు సేకరించి బేబి నాయనకు అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాఉడతూ ముఖ్యమంత్రి సహాయనిధికి తన పిలుపు మేకు స్పందించి విరాళాలు అందిస్తున్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## జనసేనలో చేరనున్న వైసీపీ నేత చనమల్లు

- ఈ నెల 17న ముహూర్తం.. 5 వేల మందితో చేరికల సభ
- ఎమ్మెల్యే లోకం నాగ మాధవి సమక్షంలో చేరికలు



నెల్లిమర్ల,సెప్టెంబరు 15 ప్రభాతవార్త : వైసిపి సీనియర్ నాయకుడు, డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ వైసిపి ని వీడి జనసేన పార్టీలో చేరబోతున్నారు. ఇందుకు ఈ నెల 17వ తేదీ ముహూర్తంగా నిర్ణయించారు. నెల్లిమర్లలోని తన స్వగృహంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన ఈ విషయాలను వెల్లడించారు. జనసేన అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ పాలనాతీరును, సిద్దాంతాలను నచ్చి ఈ"ెల 17వ తేదీన తన అనుచరులు, పలువురు వైసిపి నాయకులు, వేలాది మంది కార్యకర్తలతో ఎంఎల్ఎ లోకం నాగమాధవి సమక్షంలో జనసేన తీర్థం పుచ్చుకుంటున్నట్లు చనమల్లు వెంకటరమణ వెల్లడించారు. నెల్లిమర్లలోని ఆర్‌టిసి కాంప్లెక్స్ సమీపంలో ఏర్పాటుచేస్తున్న భారీ కార్యక్రమంలో నగర పంచాయితీకి చెందిన ఇద్దరు కౌన్సిలర్లు జనా సంధ్యారాణి, మైపాడ ప్రసాద్‌లతో పాటు వైసిపి నాయకుడు , రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జనా ప్రసాద్, మాజీ ఎంపీటీసీ పాండ్రంకి మహాలక్ష్మి, మండలంలోని గుషిణి సర్పంచ్ కుటుంబం, ఎంపీటీసీ చనమల్లు స్వాతిలతో పాటు వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు , వేలాది మంది కార్యకర్తలు జనసేన పార్టీలో చేరుతున్నట్లు చనమల్లు స్పష్టం చేశారు. జనసేన పార్టీ వేదికగా ప్రజా సేవ చేసేందుకు, ప్రజలకు మంచి పాలన అందించేందుకు తాము ఎంఎల్ఎ లోకం నాగమాధవి నాయకత్వంలో అడుగులు వేస్తామని ఆయన ప్రకటించారు. భవిష్యత్తులో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల సమయానికి జనసేన ను బలోపేతం చేయడంతో పాటు ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించాలన్నదే తమ లక్ష్యమని ఆయన వివరించారు. ఎంఎల్ఎ లోకం నాగమాధవి అన్ని రంగాలపై మంచి అవగాహన, పట్టు ఉన్నాయని, ఆమె హయాంలో నియోజక వర్గంలో ఎనలేని అభివృద్ధి సాధించే అవకాశాలు ఉన్నాయని చనమల్లు వివరించారు. ఇందుకు సంబంధించి ఈ నెల 17న మంగళవారం ఉదయం పది గంటలకు ఎంఎల్ఎ నాగమాధవిని నెల్లిమర్ల ఫ్లై ఓవర్ వంతెన నుంచి ఊరేగింపుగా తీసుకుని వచ్చి సభా స్థలానికి చేరుకుంటామని, చేరికల కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ సభకు సుమారు 5 వేల మంది హాజరు కానున్నారని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో చనమల్లు వెంకటరమణతో పాటు జనా ప్రసాద్, మైపాడ ప్రసాద్, పతివాడ గోవిందరావు, సంచాన శ్రీనివాసరావు, ఏడ్వకేట్ అప్పికొండ రవికుమార్, దొరబాబు, నగర పంచాయితీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, జనసేన పార్టీ నాయకులు ఎం.ఎం.నాయుడు, రవ్వా నాని, కరుమజ్జి గోవిందరావు, పాండ్రంకి సత్యనారాయణ, గదల అచ్చింనాయుడు, పతివాడ శ్రీనివాసరావు, పతివాడ అచ్చింనాయుడు, మద్దిల అప్పన్న, మజ్జి రాంబాబు, నల్లి శేఖర్, తుమ్మ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలు బంద్.. సమ్మెలో వైద్యులు




శృంగవరపుకోట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త : మండలంలోని కొట్టాం పిహెచ్‌సి లో ఆదివారం నుంచి పూర్తిగా వైద్య సేవలు నిలిపివేశారు. పిజీ వైద్య విద్యంలో ఇన్ సర్వీస్ కోటాను కుదిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన జి.వో 85 రద్దు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు గత నాలుగు రోజులుగా పిహెచ్‌సి వద్ద ఒకపక్క రోగులకు సేవలందిస్తూ నల్ల బ్యాడ్జీలు పెట్టుకుని ఆందోళన కార్యక్రమాలు చేపడుతూ వచ్చారు. అయితే ఇటీవల ప్రభుత్వంతో జరిగిన చర్చలు విఫలం కావడంతో వైద్యులు సమ్మె ఉధృతం చేశారు. అత్యవసర సేవలు మినహా ఓపి సేవలు పూర్తిగా నిలిపివేశారు. ఈ మేరకు పిహెచ్‌సి వైద్యులు చలో విజయవాడ బాట పట్టినట్లు తెలుస్తుంది. ఈ నెల 16వ తేదీన సోమ వారం విజయవాడ బాట పట్టినట్లు తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు నిరవధిక దీక్షలు చేయనున్నట్లు సమాచారం. మొత్తం మీద వైద్యులు సమ్మెబాట పట్టడంతో పిహెచ్‌సిలో ఓపి సేవలు పూర్తిగా నిలిపివేయడంతో ఆసుపత్రికి వచ్చే రోగులు నానా ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తుంది.

## వైసీపీ సీనియర్ నాయకులు మృతికి సంతాపం



పాచిపెంట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త : మండలంలో పద్మాపురం పంచాయతీ పద్మాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బర్ల తులసి ప్రసాద్ (బిటి ప్రసాద్) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ విజయనగరం మహారాజా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి మాజీ గిరిజన సంక్షేమశాఖ మంత్రివర్యులు పీడిక రాజన్నదొర ఆదివారం పద్మాపురం వెళ్లి మృతుని కుటుంబీకులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి పార్టీ అండగా ఉంటుందని అధైర్య పడవద్దని ధైర్యాన్ని చెప్పారు. పార్టీ సీనియర్ నాయకులు గొట్టాపు ముత్యాల, పాచిపెంట వీరంనాయుడు, డోల బాబఇజ, సలాది అప్పలనాయుడు, దండి శ్రీనివాసరావు, దండి కొండలరావు, దితరులు పాల్గొన్నారు.

## షోరూమ్ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే



శృంగవరపుకోట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త : ఎస్.కోటలోని శ్రీ వాసవి సిరి వర్షిణి ఈ బైక్స్ వెహికల్స్ షోరూమ్ ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా షోరూమ్ అదినేత ఎమ్మెల్యే కోళ్ళకు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డి వెంకన్న, మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు జీ.ఎస్. నాయుడు, నాయకులు మల్లేశ్వరరావు, బీశెట్టి అరుణ, పి.అప్పలరాజు, కాపుగంటి వాసు, ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్.కిరణ్, ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు రాజ్ అనకాపల్లి చల్లయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిమజ్జన సమయంలో యువత జాగ్రత్తలు పాటించాలి



లక్కవరపుకోట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త : దేశంలోను రాష్ట్రంలో వినాయక నవ రాత్రులను యువత ఎంతో ఉత్సాహంగా నిర్వహిస్తున్నారని హిందువుల ఆరాధ్య దైవం వినాయకుని పూజ ద్వారా ప్రతి గ్రామంలో సందడి నెలకొందని అయితే పండుగ ఆనందాలను ఇవ్వాలి గాని ఏ కుటుంబంలో విషాదం మిగల్చకూడదని ఎస్.కోట నియోజవర్గ ఎమ్మెల్యే లలితకుమారి సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువత నిమజ్జన సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆదివారం రంగరాయపురంలో వినాయక పూజలో ఎమ్మెల్యే పాల్గొన్న సందర్భంగా ఈ సూచనలు చేశారు.

## 13 మంది పేకాటరాయుళ్లు అరెస్టు

రామభద్రపురం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త : మండల పరిధిలో గల ముచ్చర్ల వలస గ్రామంలో పేకాట ఆడుతున్న వారిపై రామభద్రపురం పోలీసులు దాడిచేసి 13 మందిని పట్టుకుని వారి వద్ద నుంచి 58 వేల రూపాయలు స్వాదీనం చేసుకుని అరెస్టు చేసినట్లు ఎస్.ఐ ప్రసాద్‌రావు తెలిపారు.

# ఫార్మాసిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా రేజేటి



**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** శ్రీకాకుళం జిల్లా ఫార్మాసిస్ట్ సంఘం అధ్యక్షుడిగా సంతబొమ్మాళి మండలం లోని దండుగోపాలపురం పిహెచ్‌సి ఫార్మాసిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్న రేజేటి సుబ్రహ్మణ్యం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఫార్మసిస్ట్ సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఈ ఎన్నికలు శ్రీకాకుళం జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించారు. ఎన్నికల అధికారిగా ఎన్.కిరణ్‌కుమార్, రాష్ట్ర పరిశీలకులుగా బిఎస్.నాయుడు, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బోనెల గోపాల్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఎన్నికల్లో జిల్లా అధ్యక్షులుగా రేజేటి సుబ్రహ్మణ్యం, జనరల్ సెక్రటరీగా కె.మల్లేశ్వరరావు, ట్రెజరర్‌గా వై.ఆదిలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్‌గా పి.శ్యామసుందర్, ధనుంజయరావు, వి.శ్రావణి రఘునాధరావు, జాయింట్ సెక్రటరీగా యు.ప్రీతి, పి.శ్రీనివాసరావు, ఎస్.రమేష్, ఎల్.రామారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు, ఫార్మశీ ఆఫీసర్స్ మాట్లాడుతూ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారంకు కృషి చేస్తామని ఫార్మసీ ఆఫీసర్స్ వృత్తి నైపుణ్యం పెంపొందించుటకు శాయశక్తులా కృషి చేస్తామని తెలిపారు. ఫార్మాసిస్ట్ జిల్లా అధ్యక్షుడు రేజేటి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జిల్లాలో ఫార్మసిస్ట్ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తనకు అవకాశం కల్పించిన జిల్లా, రాష్ట్ర ఫార్మసిస్ట్ సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బోన్‌మారో ట్రాన్స్‌స్పెంటేషన్‌కు ఆర్థిక సహకారం



**ఆముదాలవలస, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** 10వ తరగతి బ్యాచ్ (1994-95) బోన్ మారో ట్రాన్స్‌స్పెంటేషన్‌తో బాధ పడుతున్న ఆమదాలవలస మండలానికి చెందిన కుద్దిరాం గ్రామ వాస్తువ్యులు అల్లు హరి కుమార్తె అల్లు.ి వానీ డిస్‌ప్లే స్టిక్స్ సింద్రోమ్ అనే అరుదైన వ్యాధితో బాధ పడుతున్నందున వైద్యుల సూచన మేరకు బోర్‌మారో ట్రాన్స్‌స్పెంటేషన్ చేయవల్సి ఉందని తెలిపారు. వీటికి సుమారు 20 లక్షల వరకు ఖర్చు అవుతున్నందున కుటుంబ సభ్యులు ఆర్థిక పరిస్థితి దయనీయ స్థితిలో ఉన్నందున ఆమదాలవలస పూర్వ విద్యార్థులు 10వ తరగతి (1994-95) బ్యాచ్ 38612 రూపాయలు సేకరించి పాప తల్లిదండ్రులకు అందజేశారు.

# విజయవాడ వరద బాధితులకు రూ.30 వేలు ఆర్థిక సాయం



**సంతకవిటి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** మండలంలో విజయవాడ వరద బాధితులకు సాయంగా మండలం కృష్ణంవలస గ్రామస్తులు 30వేల రూపాయలు మాజీ తూర్పుకాపు చైర్మన్ కోళ్ల అప్పలనాయుడుకు నగదును అందజేయడం జరిగింది. అలాగే ప్రతి పంచాయతీ నుంచి గ్రామస్తులు ముందుకు వచ్చివారికి సహాయాన్ని అందజేస్తారని కొల్లప్పునాయుడు కోరారు. మనందరం ఏకమై వరదబాధితులను ఆదుకోవాలని మండల అధ్యక్షుడు గట్టి భాను సూచించారు.



# రామ జన్మభూమి నిర్మాణానికి రూ.10 వేలు సమర్పణ

**పాతపట్నం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** అయోధ్యలో గల శ్రీరామ జన్మభూమి నిర్మాణానికి, శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రకు, పాతపట్నంకు చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పారశెల్లి రామరాజు, కార్యదర్శి పారశెల్లి రాజులమ్మలు పది వేల రూపాయలు సమర్పించుకున్నారు.

# ఎచ్చెర్ల ఎమ్మెల్యేను కలిసిన జాతీయ ఎస్టీ కమీషన్ మెంబర్



**రణస్థలం, సెప్టెంబరు 15ప్రభాతవార్త :** జిల్లా పర్యటనకు విచ్చేసిన జాతీయ ఎస్టీ కమీషన్ మెంబర్ జాతోతు హుస్సేన్‌నాయక్ ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావును తన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజక వర్గంలో గిరిజన గ్రామాలైన జీజీవలస, గదభపేటలో పలు సమస్యలను, ఆయా గ్రామాల్లో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలను కమీషన్ మెంబర్‌కు ఈసందర్భంగా ఎమ్మెల్యే వివరించారు. అనంతరం కమీషన్ మెంబరును ఎమ్మెల్యే ఎన్ఇఆర్ గిరిజన సోదరులతో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ముప్పిడి సురేష్, ఇనపకుర్తి తోటయ్యదొర, తార అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక కార్యక్రమాలతో ఆనందం



**ఆమదాలవలస, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** సామాజిక కార్యక్రమాలతో ఆనందం కలుగుతుందని కృత్విక్ ఫౌండేషన్ ఫౌండర్ చిగురుపల్లి చిన్ను అన్నారు. ఆదివారం పురుషోత్తపురం గ్రామానికి చెందిన కిల్లి శేషు మోహన్ పుట్టినరోజు సందర్భంగా పేదలకు, అనాధలకు, వృద్ధులకు, వికలాంగులకు అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు. అనంతరం కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిగురుపల్లి వెంకటేష్ మాట్లాడుతూ పేదలకు సేవ చేయడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, రాము, లక్ష్మణ్, సాయి, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# కరవంజిలో హిందీ ప్రచార సభ ద్వారా పరీక్షలు



**జలుమూరు, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** మండలంలోని కరవంజి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో హిందీ ప్రచార సభ హైదరాబాద్ వారిచే హిందీ పరీక్షలు ఆదివారం నిర్వహించినట్లు కేంద్ర వ్యవస్థాపకులు బల్ల మోహనరావు తెలిపారు. ప్రవేశ రుసుం చెల్లించిన విద్యార్థులు నాగరిబోధ్, ప్రవేశ, ప్రథమ, మధ్యమ, ఉత్తమ వరకు హిందీ పరీక్షలు సుమారు 122 మంది విద్యార్థులు రాసినట్లు తెలిపారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పరీక్షలు రాసారని పేర్కొన్నారు. కరవంజి జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం టి.ప్రసాదరావు పర్యవేక్షణలో అదే పాఠశాలలో పరీక్ష కేంద్రంలో పరీక్షలు నిర్వహించారు. పరీక్ష కేంద్రంను మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు పర్యవేక్షించారు.

# డాక్టర్ రమ్యకి అభినందనలు



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** ప్రముఖ వ్యాపారవేత్త దివంగత వల్లంపాటి సుధీర్‌కుమార్ కుమార్తె వల్లంపాటి శ్రీరమ్య వైద్య విద్య పూర్తి చేసుకుని విశాఖపట్నంలో ఇండస్ కార్పోరేట్ హాస్పిటల్‌లో వైద్యురాలుగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇచ్ఛాపురంలో పలువురు హర్షం వ్యక్తం చేశారు. విశాఖపట్నంకు స్వయంగా వెళ్లి కొత్తగా బాధ్యతలు చేపట్టిన శ్రీరమ్యకు జిల్లా వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్, మాజీ సూపర్ బజార్ చైర్మన్ పోతల ఈశ్వరరావురెడ్డి, ముఉళీ టుట్టు తదితరులు అభినందనలు తెలిపారు.

# దసరా నవరాత్రి ఉత్సవాల శుభరాట ఆవిష్కరణ



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుభరాట ఆవిష్కరించారు. అక్టోబర్ 3 నుంచి 4 వరకు నిర్వహించనున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుభరాట ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కష్టాల్లో ఉన్న మిత్రుడికి ఆర్థిక సహాయం



**బూర్జ, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** మండలంలోకి కె.కె.రాజపురం గ్రామానికి చెందిన గూన సింహాచలం అనే స్నేహితుడుకు 1995 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆర్థికసహాయాన్ని అందించారు. మిత్రుడు సింహాచలం కుమార్తె లిఖిత అకాల మరణం వారి హృదయాన్ని కదిలించింది. అందరితో ఆనందంగా గడుపుతూ చందమామలా అందంగా కనిపించే లిఖితకు 17 సంవత్సరాలకే నూరేళ్ల నిండిపోవడంతో వారు కంట తడి పెట్టారు. ఆ అందాల చిన్నారిని తిరిగి మిత్రునికి ఇవ్వలేకపోయినా కనీసం ఆర్థిక సహాయం అందించి చేయూతనివ్వాలనే ఆలోచనతో పూర్వపు విద్యార్థులు అందరూ కలిసి కష్టాల్లో ఉన్న మిత్రునికి రెండు నెలల జీవనోపాధి కోసం స్నేహాంజలి తరపున అవసరమైన నిత్యావసర సరుకులు అందజేశారు. మేమున్నామంటూ భరోసా ఇచ్చి ఆ మిత్రునికి ఓదార్చారు. ఉదార స్వభావం గల పూర్వపు విద్యార్థులకు గ్రామస్తులు అభినందించారు. సహాయం అందించిన వారిలో సింహాచలం స్నేహితులు డిసిసి అధ్యక్షుడు అంబటి కృష్ణ, ఉదయ బాలచంద్ర, వావిలపల్లి అచ్యుతరావు, బొడ్డు సింహాచలం, ఏవి శ్రీనివాసరావు, తదితర మిత్రులు ఉన్నారు.

# బంటుపల్లిలో భారీ అన్నదానం



**రణస్థలం, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** మండలంలోని బంటుపల్లిలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సర్పంచ్ నడుకుదిటి రజని, ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ డైరెక్టర్ నడుకుదిటి తేజ ఆధ్వర్యంలో ఆదివారం భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ముఖ్యఅతిధిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 2వేల మంది ఈ కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు.

**లడ్డు వేలంపాట :** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బంటుపల్లిలో వినాయక మండపం వద్ద ఆదివారం నిర్వహించిన లడ్డు వేలం పాటలో వెలిచేటి సురేష్‌కుమార్ మరియు టీం సభ్యులు రూ.50వేలుకు లడ్డును దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాల్, ఎన్ నాగేశ్వరరావు, చింతపల్లి వెంకటరాజేష్, గోపిన కృష్ణారావు, టి.అప్పలరాజు, ముంగం శ్రీనివాసరావు, గురాన జనార్ధన్, సప్ప గంగులు, జాడ పండు, తిరుమరెడ్డి సతీష్, ఎల్లూటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సీతబాబును పరామర్శించిన గురునాధ్ రెడ్డి



**రణస్థలం, సెప్టెంబరు 15ప్రభాతవార్త :** మండలంలోని సంచాం గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు గొర్లె సీతారాంనాయుడు (సీత బాబు) ఇటీవల తన వ్యవసాయాన్ని చూసేందుకు వెళ్తుండగా జారి పడిపోవడంతో కాలు విరిగి పోవడం వలన ఆయనను బీజేపీ మండల సీనియర్ నాయకులు జీరు గురునాధ్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఆయనతో పాటు నాయకులు జీరు సూరప్పన్న, నిద్రబంగి రాము, గిరిబాబు తదితరులు ఉన్నారు.

# జ్ఞానభారతిలో హిందీ దివస్ వేడుకలు



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** జ్ఞానభారతి సిబిఎస్ఈ సీనియర్ సెకండరీ పాఠశాలలో రాష్ట్రీయ హిందీ దివస్ సందర్భంగా శనివారం ప్రత్యేక కార్యక్రమాన్ని పాఠశాల సెక్రటరీ, సీఈఓ జోహార్‌ఖాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జోహార్‌ఖాన్ మాట్లాడుతూ హిందీ భాషలో మాధుర్యాన్ని వివరించారు. తమ పాఠవాలలో హిందీ భాషకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. భారతదేశ అధికారిక భాష హిందీని ఆదరించాల్సిన బాధ్యత అందరికీ ఉందని పేర్కొన్నారు. హిందీ భాషపై మక్కువను పెంచుకోవాలని కోరారు. ప్రముఖ హిందీ పండితుడు ఎల్.చిరంజీవిరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హిందీ భాష ప్రాధాన్యతను వివరిస్తూ కవితలు వినిపించారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు ప్రీతి శర్మ, కల్పనారెడ్డి, రిజ్వాన్, వైశాలిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు విద్యార్థులు హిందీ గీతాలను ఆలపించి, హిందీ భాషా గీతాలకు నృత్యాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఇందుభూషణ్ పండా, హెడ్ మిస్ట్రెస్ రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్‌కుమార్, ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ అలీంఖాన్, అదనపు పరిపాలన అధికారిణి సయ్యదా సుల్తానా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈదుపురంలో జలజీవన్ మిషన్ పనులు



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** ఈదుపురంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జలజీవన్ మిషన్ నిధులు ద్వారా చేపట్టిన పనులను పునః ప్రారంభించడం జరిగింది. ఇంటింటికి త్రాగునీరు అందించే కార్యక్రమంలో భాగంగా పనులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, ఎంపీటీసీ ప్రతినిధి నర్తు ప్రేమ్‌కుమార్‌యాదవ్ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ ఉప్పాడ నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన జేసీఐ వారోత్సవాలు



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** స్థానిక జేసీఐ క్లబ్ వారోత్సవాలు ముగిసాయి. బస్టాండ్‌లో కేక్ కట్ చేసి ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందించారు. కంచిలి సీతయ్య ఫౌండేషన్‌లో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు షణ్ముఖరావు, స్వరూప్‌కుమార్, వెచ్చా రాము, ప్రేమ్‌సాయి, జయదేవ్, వెచ్చా సంతోష్, ఢిల్లేష్, మోహన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యంతో రెండు నిండు ప్రాణాలు బలి

## - కనోస ఆసుపత్రి వద్ద బంధువుల ఆందోళన





**వీరఘట్టం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** వీరఘట్టం మండలంలోని దశమంతుపురం గ్రామానికి చెందిన వారాడ నవ్య (23) నిండు గర్భిణి ప్రసవ సమయంలో ఆదివారం సుమారు నాలుగు గంటల ప్రాంతంలో కనోష ఆసుపత్రిలో వైద్యం పొందుతూ మృతి చెందింది. ఈమె అత్తవారు జియ్యమ్మవలస మండలం ఇటుక గ్రామానికి చెందగా పురిటి నొప్పులు రాగా ప్రసవం కోసం కన్నవారి ఇల్లు దశమంతపురం నుంచి ఈ నెల 14వ తేదీ ఉదయం 8 గంటలకు కనోస ఆసుపత్రిలో చేర్చారు. సాధారణ డెలివరీ అవుతుందని ముందుగా వైద్యులు చెప్పడంతో బంధువులంతా సంతోషించారు. అయితే సమయం కాస్త చేయి దాటిపోవడంతో సిజేరియన్ చేయడం జరుగుతుందని వైద్యులు చెప్పిన అరగంట వ్యవధిలోనే నవ్య మృతి చెందినట్లు వైద్యులు చెప్పారని కుటుంబ సభ్యులు విలేకర్లకు తెలిపారు. నవ్యతో పాటు గర్భంలో ఉన్న బిడ్డ కూడా మృతి చెందడంతో ఆమె కుటుంబ సభ్యులు వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. ఇది మొదటి కాన్పు కావడంతో పాటు గర్భం దాల్చిన మొదటి నుంచి ఇదే హాస్పిటల్‌లో తనిఖీలు నిర్వహించినప్పటికీ కేవలం వైద్యుల నిర్లక్ష్యం వల్లనే రెండు నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని బంధువులు రోధిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు న్యాయం జరిగే వరకూ ఆసుపత్రి నుంచి వెను తిరిగేది లేదంటూ వారంతా భీష్మించుకుని కూర్చున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై జి.కళాధర్ ఆసుపత్రికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# శ్రీకాకుళం వార్త

# ఇచ్ఛాపురం టూ ముంబాయి..!

## - తరలిస్తున్న 32 కిలోల గంజాయితో ముగ్గురు అరెస్టు

## - నిందితులలో ఇద్దరు యువతులు



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** ఇచ్ఛాపురం నుంచి ముంబాయినకు గంజాయిని తరలిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు శ్రీకాకుళం జిల్లా క్రైం ఎఎస్‌పి పాత్రుని శ్రీనివాసరావు చెప్పారు. ఆయన ఆదివారం ఇచ్ఛాపురం సర్కిల్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గంజాం జిల్లా మోహన బ్లాక్ నుంచి గంజాయిని తరలిస్తున్న రేష్మనాయక్, సుమతి నాయక్, గజేంద్రనాయక్ అనే ముగ్గురిని రైల్వేస్టేషన్ వద్ద అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వీరి వద్ద రెండు బ్యాగులు, రెండు సూట్‌కేసులలో 32 కిలోల గంజాయిని సీజ్ చేశామని చెప్పారు. బరంపురం, కాశీబుగ్గ ఆర్‌పిఎఫ్, జిఆర్‌పిఎఫ్ స్టేషన్లు ఉండడంతో ఇచ్ఛాపురం, సోంపేటలను అనువుగా ఎంచుకుని రైళ్లలో గంజాయిని తరలిస్తున్నారని చెప్పారు. కిలోకు వెయ్యి రూపాయలు చొప్పున తీసుకుని ముంబాయిలో చేరుస్తారని చెప్పారు. పురుషోత్తపురం వద్ద చెక్‌పోస్టు ఏర్పాటు చేసి గంజాయిపై పూర్తి నిఘా ఉంచుతున్నట్లు చెప్పారు. సమావేశంలో సీఐ ఎం.చిన్నంనాయుడు, టౌన్ ఎస్సై ఈ.చిన్నంనాయుడు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## - 2025 జూన్ 8న వజ్రోత్సవ వేడుకలు



**వీరఘట్టం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** వీరఘట్టం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1969 నుంచి 2020వ సంవత్సరం వరకు విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు అందరితో 2025 జూన్ 8వ తేదీన వజ్రోత్సవ వేడుకలను నిర్వహించేందుకు సన్నహాలు చేశారు. ఈ మేరకు ఆదివారం హైస్కూల్‌లో 1982 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థి బెహరా ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఈ నిర్ణయాన్ని తీసుకు న్నారు. వీరఘట్టం హైస్కూల్‌ను 1950లో స్థాపించారు. అయితే వచ్చే ఏడాది జూలై 75 సంవత్సరాలు పూర్తవుతున్న తరుణంలో అందరూ సంయుక్తంగా వజ్రోత్సవ వేడుకలు జరిపించేందుకు నిర్ణయం తీసుకున్నారు. పూర్వ విద్యార్థులందరూ ఒకచోట వేదికగా చేసుకుని ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ఒక్కో బ్యాచ్ నుంచి ముగ్గురు ఆడ్మిన్‌లు వంతున మొత్తం 52 బ్యాచ్‌ల నుంచి 156 మందితో పాటు మరో వంద మంది అదనంగా ఈ సమావేశంలో పాల్గొన్నారు. పాల్గొన్న వారందరి నుంచి నిర్వాహకులు ప్రసాద్ పలు సలహాలను సూచనలను తీసుకన్నారు. ఈ వజ్రోత్సవ వేడుకలను పూర్తిగా విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మనం చదువుకున్న బడి రుణాన్ని ఈ విధంగా తీర్చుకోవాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరు ఇది సొంత కార్యక్రమంగా భావించి పూర్తిస్థాయిలో విజయవంతమై చరిత్రలో వీరఘట్టం నిలిచిపోయేటట్టుగా చేయాలని అందరు కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

# నెల రోజుల్లో రాగోలు రోడ్డు బాగు చేస్తాం : ఎమ్మెల్యే



**ఆమదాలవలస, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** శ్రీకాకుళం రోడ్డులో ప్రజలు పడుతున్న ఇబ్బందులు ప్రత్యక్షంగా చూస్తున్నానని, తొందరలోనే రోడ్డు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కూన రవికుమార్ వెల్లడించారు. ఆదివారం కొత్త రోడ్ నుంచి రాగోలు వరకు రోడ్డుపై నడుస్తూ గుంతల్ని ఆయన పరిశీలించారు. అక్కడకక్కడే అధికారులను పిలిపించి సమీక్షించి నెల రోజుల్లో తారు రోడ్డుని వేయించి ప్రజలకు ట్రాఫిక్ సమస్య నుంచి విముక్తి కలిగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం అధ్యక్షులు పేడాడ రామ్మోహన్‌రావు, ఎండ అప్పలనాయుడు, తమ్మినేని నాని, తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

## - ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు

## - ఎచ్చెర్ల, పీఎన్‌కాలనీల్లోని 4000 మందికి అన్నదానం



**ఎచ్చెర్ల, సెప్టెంబర్ 15, ప్రభాత వార్త :** అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. మండలం లోని ఎచ్చెర్ల, పీఎన్ కాలనీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సూర శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావనతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలబడుతుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తులతో జరుపుకుంటూ లోక రక్షణ కోసం పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని కోరుకున్నారు. గ్రామాల్లోని యువత కలిసికట్టుగా ఉంటూ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్నదానం చేయడం ద్వారా ఆకలి తీర్చుకున్న భక్తులు ఎంతో సంతృప్తి చెందుతారని తెలిపారు. అందుకే గత కొన్నేళ్లుగా ఎచ్చెర్ల, శ్రీకాకుళం నగరంలోని అనేక ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం తనకు ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. హిందూ ధర్మంలో ఆకలితో ఉన్న జీవికి ఆహారం ఇవ్వడం కంటే మంచి పూజ లేదని భావిస్తారని చెప్పారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 4000మంది గ్రామస్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం




**కాశీబుగ్గ, సెప్టెంబర్ 15, ప్రభాత వార్త :** పలాస కాశిబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల అన్నపూర్ణ ఆశ్రమం వీధి దగ్గర ఉన్న పువ్వల శివ జ్యోతి గారి ఇంటి పక్కన మురికి నీరు స్టాక్ ఉన్నందున ఆ పక్కన ఉన్న ఇంటి వాళ్ళు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ఆ మురికి నీరు ఎటు ప్రవహించకపోవడంతో రోడ్డుపైకి వస్తున్నందున ద్విచక్ర వాహనంపై వెళ్లేవారు వీధివాలు , కాలినడకన వెళ్లడానికి కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రస్తుతం ఇప్పుడు వర్షాకాలం అయినందున మురికి నీరు ఎక్కువగా వీధిలోకి చేరుకుంది. అదే వీధికి డ్రైనేజీ సదుపాయం లేనందున మురికి నీరంతా ఆ వీధిలో చేరుకోవడం వలన అక్కడ నివసించిన ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రస్తుతం ఈ వర్షాకాలం కావడం వలన విపరీతమైన దోమలు ఆ మురికి నీరు పై గుడ్లు పెట్టి దోమలు విస్తరించే అవకాశం ఉన్నందున ప్రజలకి డెంగ్యూ వ్యాధి వచ్చే అవకాశం కూడా ఉన్నాయి మరియు ప్రజల అంటురోగాలు కూడా వచ్చే అవకాశం ఉంది. ఎక్కువ దుర్వాసనలు ఆ మురికి నీరు వల్ల వస్తుంది. అలాగే విష సర్పాలు కూడా వీధిలో చేరుతున్నాయి. ఇటువంటి ఇబ్బందులకు అక్కడ నివసిస్తున్న ప్రజలు గురి అవుతున్నారు. ఈ సమస్యలను సదరు మున్సిపల్ ఆఫీసు వారికి తెలియజేయడం జరిగింది. అయినప్పటికీ సిబ్బంది వచ్చి కూడా ఎటువంటి చర్యలు తీసుకోకుండా వదిలేయడంతో, స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ ఉన్న ప్రస్తుతం ఈ మురికి నీరుని తరలించి ప్రజల యొక్క ఆరోగ్యాన్ని కాపాడవలసిందిగా అక్కడ వీధిలో ఉన్న ప్రజలు సదరు అధికారులకు కోరుతున్నారు.

# చెస్ ఒలింపియాడ్‌లో హారిక టీమ్ గెలుపు



**ఢిల్లీ:** చెస్ ఒలింపియాడ్‌లో భారత్ జోరుతో దూసుకుపోతోంది. ఈ చెస్ మ్యాచ్‌లో భారత్ అమ్మాయిల జట్టు వరుసగా నాలుగో విజయం సాధించింది. బుడాపెస్ట్‌లో జరిగిన నాలుగో రౌండ్‌లో ద్రోణవల్లి హారిక నేతృత్వంలోని చెస్ జట్టు 3.5-0.5తో ఫ్రాన్స్‌ను ఓడించింది. టాప్ బోర్డులో ఆడిన హారిక 52 ఎత్తుల్లో కార్నెట్‌పై గెలిచింది. తానియా సచ్‌దేవ్ 50 ఎత్తులోలన బెన్మెస్సాను ఓడించగా, మిలియెట్ సోఫీతో గేమ్‌ను భారత్ చెస్ క్రీడాకారిణి వైశాలి డ్రా చేసుకోవడంతో ఇండియా విజయం ఖరారైంది. అలాగే మరో క్రీడాకారిణి దివ్య దేశ్‌ముఖ్ 56 ఎత్తుల్లో మెజాజిపోర్‌ను ఓడించి జట్టుకు ఘన విజయం అందించింది. కాగా ఓపెన్ సెక్షన్‌లో తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ఎరిగైసి అర్జున్ నాలుగో విక్టరీ ఖాతాలో వేసుకున్నాడు. సెర్బియాతో పోరులో నల్లపావులతో ఆడిన అర్జున్ 4 ఎత్తుల్లోనే అలెగ్జాండర్ ఇండ్జిక్‌ను ఓడించాడు. సరనా అలెక్సీతో గేమ్‌ను ప్రజ్ఞానంద డ్రా చేసుకున్నాడు.




# డైమండ్ లీగ్‌లో నీరజ్‌కు గోల్డ్ మిస్

**ఢిల్లీ:** డైమండ్ లీగ్ ఫైనల్స్‌లో భారత్ స్టార్ జూవెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రాకు తృటిలో గోల్డ్ మెడల్ మిస్ అయింది. దీంతో ఈ లీగ్‌లో రెండో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈ ప్రతిష్టాత్మక లీగ్ పోటీల్లో అత్యుత్తమంగా 87.86 మీటర్ల దూరం ఈటెను విసిరిన నీరజ్, కేవలం ఒక్క సెంటీ మీటర్ తేడాతో అగ్రస్థానాన్ని కోల్పోయాడు. దీంతో గ్రెనడాకు చెందిన పీటర్స్ అండర్సన్ 87.87 మీటర్లతో తొలి స్తానాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ గేమ్‌లో తన మూడో ప్రయత్నంలో అత్యుత్తమ ప్రదర్శన చేసిన నీరజ్ తన ఆఖరి ప్రయత్నంలో మరింత తగ్గి 86.46 మీటర్లు దూరం జావెలిన్‌ను విసిరి రెండో స్థానానికి పరిమితమయ్యాడు. ఇక జర్మనీకి చెందిన జులియన్ వెబర్ 85.97 మీటర్లతో మూడో స్థానంలో నిలిచాడు. కాగా గత ఏడాది జరిగిన డైమండ్ లీగ్ ఫైనల్స్‌లోనూ నీరజ్‌కు రెండో స్థానమే దక్కింది. అంతేకాకుండా ఇటీవల జరిగిన పారిస్ ఒలింపిక్స్‌లోనూ అతనికి రెండో స్థానమే దక్కి రజత పతకంతో సరిపెట్టుకున్నాడు. అయితే జురిచ్ డైమండ్ లీగ్‌లో నీరజ్ పాల్గొన లేదు. అయినప్పటికీ అతడు 14 పాయింట్లతో నాలుగో స్థానం సాధించి బ్రస్సెల్స్ లీగ్ ఫైనల్‌కు అర్హత సాధించాడు. ఈ జాబితాలో గ్రెనెడా అథ్లెట్ అండర్సన్ పీటర్స్ 29 పాయింట్లు, జర్మనీ క్రీడాకారుడు జులియన్ వెటర్ 21 పాయింట్లు, చెక్ రిపబ్లిక్ జావెలిన్ త్రో స్టార్ జాకుబ్ 16 పాయింట్లతో తొలి మూడు స్థానాల్లో నిలిచారు.

# కరేబియన్ లీగ్‌లో బార్బడోస్ అద్భుత విజయం

## అమెజాన్‌పై 32 పరుగుల తేడాతో విక్టరీ

**ఢిల్లీ:** కరేబియన్ ప్రీమియర్ లీగ్-2024లో బార్బడోస్ రాయల్స్ మరో అద్భుత విజయం సాధించింది. కెన్సింగ్టన్ ఓవరాల్ వేదికగా గయానా అమెజాన్ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 32 పరుగలు తేడాతో బార్బడోస్ రాయల్స్ గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో 206 పరుగుల భారీ లక్ష్యంతోనబరిలోకి దిగిన గయానా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 173 పరుగలకే పరిమితమైంది. గయానా బ్యాటర్లలో షాయ్ హోప్ 40 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అతడితో పాటు, మొయిన్ అలీ 33 పరుగులు, కీమో పాల్ 30 పరుగులతో తమ వంతు ప్రయత్నం చేసినప్పటికీ జట్టును మాత్రం గెలిపించలేకపోయారు. బార్బడోస్ బౌలర్లలో కేశవ్ మహ ఖరాజ్ 3 వికెట్లు పడగొట్టగా, హోల్డర్ 2 వికెట్లు




సాధించాడు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన బార్బడోస్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 205 పరుగుల భారీ స్కోర్ సాధించింది. బార్బడోస్ ఓపెనర్ క్వింటన్ డికాక్ విధ్వంసకర సెంచరీతో చెలరేగాడు. ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఈ మ్యాచ్‌లో 68 బంతులు ఎదుర్కొన్న డికాక్ 8 ఫోర్లు, 9 సిక్సలతో 115 పరుగులు చేశాడు. డికాక్‌కు ఇదే తొలి సీపీఎల్ సెంచరీ కావడం గమనార్హం. అతడితో పాటు, హోల్డర్ 10 బంతుల్లోన 28 పరగులు, 3 సిక్స్‌లు, ఒక ఫోర్‌తో మెరుపులు మెరిపించాడు. ఇక ఈ విజయంతో బార్బడోస్ రాయల్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. ఇప్పటి వరకూ 5 మ్యాచ్‌లు ఆడిన బార్డడోస్ 4 విజయాలు సాధించి టాప్‌లో కొనసాగుతోంది. బార్పడోస్ తర్వాత గయానా, ట్రినాబాగో నైట్ రైడర్స్, సెయింట్ లూసియా వరుసగా ఉన్నాయి.

# టెస్ట్ మ్యాచ్‌ల్లో.. అత్యధిక విజయాలతో ఆస్ట్రేలియా

## టీమిండియా ఓటమి, గెలుపు సమం

## బంగ్లా టెస్టులో గెలిస్తే 92 యేళ్ల రికార్డ్ నమోదు



**ఢిల్లీ:** టెస్టు క్రికెట్ చరిత్రలో ప్రస్తుతం నాలుగు జట్లు మాత్రమే ఓటముల కన్నా ఎక్కువ విజయాను అందుకున్నాయి. ఈ టెస్టు మ్యాచ్‌లో అత్యధిక విజయాలను అందుకుని రికార్డు సాధించిన జట్లలో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, పాకిస్తాన్ వరుస స్థానాల్లో ఉన్నాయి. అయితే టీమిండియా మాత్రం తాను ఆడిన టెస్ట్ మ్యాచ్‌ల్లో ఓటములు, గెలుపులు సమానంగా ఉన్నాయి.

టెస్టు మ్యాచ్‌ల హిస్టరీలోనే అత్యధిక విజయాలతో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఆస్ట్రేలియా ఇప్పటి వరకూ 866 టెస్టులు ఆడగా, 414 విజయాలతో ఫస్ట్ ప్లేస్‌లో ఉంది. ఓటమి చెందిన మ్యాచ్‌ల సంఖ్యను చూస్తే 232 గా ఉంది. అలాగే ఇంగ్లండ్ జట్టు ఇంత వరకూ 1,077 టెస్టు మ్యాచ్‌లు ఆడగా, వాటిలో 397 విజయాలు, 325 ఓటములను తన ఖాతాలో వేసుకుని రెండో స్థానంలో కొనసాగుతోంది. దక్షణాఫ్రికా 466 టెస్టులు ఆడగా, అందులో 179 విజయాలు, 161 ఓటములతో మూడో స్థానంలోను, పాకిస్థాన్ మొత్తం 458 టెస్టు మ్యాచ్‌లు ఆడగా, వాటిల్లో 148 విజయాలు, 144 పరాజయాలతో నాలుగో స్థానంలో నిలిచింది. టీమిండియాకు సంబంధించి ఇప్పటి వరకూ మొత్తం 579 టెస్టు క్రికెట్ మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 178 మ్యాచ్‌ల్లో గెలిచిన భారత్ జట్టు, సరిగ్గా 178 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఇంకా మిగిలిన 223 మ్యాచ్‌ల్లో 222 మ్యాచ్‌లు డ్రాగా ముగియగా, మరో మ్యాచ్ టైగా ముగిసింది. ఇలా టెస్టు మ్యాచ్‌లో ఎన్నో దశాబ్దాలుగా టీమిండియాకు అత్యధిక విజయాల రికార్డు అందని ద్రాక్షగానే ఉండిపోయింది. అయితే ఇప్పుడు భారత్ మరో టెస్టు సమరానికి సిద్ధమవుతోంది. చివరిగా ఈ ఏడాది మార్చిలో టెస్టు మ్యాచ ఆడింది. మళ్లీ ఆ తర్వాత ప్లేయర్‌స రెండు నెలల పాటు ఇండియన్ ప్రీమియర్ లీగ్‌తో బిజీ అయిపోయారు. అనంతరం టీ20 వరల్డ్ కప్ ఆడారు. ఆపై శ్రీలంకలో టీ20, వన్డే సిరీస్‌ల్లో ఆడారు. అయితే ఇప్పుడు ఎట్టకేలకు ఆరు నెలల తర్వాత మళ్లీ ఎర్ర బంతితో టెస్టు మ్యాచ్ ఆడేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇందులో బాగంగా ఈ నెల 19వ తేదీ నుండి బాంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల సిరీస్ ఆడనున్నారు. ఆ తర్వాత కూడా స్వదేశంలోనే న్యూజిలాండ్‌తో మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడతారు. ఈ నేపథ్యంలో చెన్నై వేదికగా ఈ నెల 19 నుండి బంగ్లాదేశ్‌తో జరిగే తొలి టెస్టులో గెలిస్తే టెస్టు క్రికెట్‌లో ఓటములు కన్నా విజయాలను ఎక్కువగా అందుకున్న జట్టుగా టీమిండియా రికార్డు సాధిస్తుంది. ఇప్పటి వరకూ ఈ రికార్డును భారత్ టచ్ చేయ లేదు. ఒక వేళ ఈ రికార్డును టచ్ చేస్తే 1932 తర్వాత ఇదే తొలిసారి అవుతుంది. అంటే 92 ఏళ్లలో ఇది ఓటమి కంటే అత్యంత ఎక్కువ విజయాలు సాధించిన టీమిండియా రికార్డు కెక్కుతుంది.



# టెన్నిస్ టైటిల్ సాధించిన సాయికార్తీక్

**ఢిల్లీ:** ఏకంగా ఐదు టోర్నమెంట్‌లలో ఫైనల్ చేరి రన్నరప్ ట్రోఫీలతోనే సరిపెట్టుకున్న తెలంగాణ యువ టెన్నిస్ ప్లేయర్ గంటా సాయికార్తీక్‌రెడ్డి ఎట్టకేలకే ఆరో ప్రయత్నంలో విజయవంతమయ్యాడు. ఈ ఏడాది తన ఖాతాలో తొలి అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య డబుల్స్ టైటిల్‌ను జమ చేసుకున్నాడు. ఇండోనేషియా ఆధీనంలోని బాలి ద్వీపంలో జరిగిన అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య-ఎం25 టోర్నీలో భారత్‌కు చెందిన సాయి కార్తిక్‌రెడ్డి-రష్యాకు చెందిన బోగ్డాన్ బొబ్రోవ్ జోడీ డబుల్స్ విభాగంలో విజేతగా నిలిచింది. ఫైనల్లో కార్తీక్-బొగ్డాన్ ద్వయం 6-2, 6-4 తో ఫ్రాన్స్‌కు చెందిన మాత్యూ స్కాగ్లియా -అమెరికాకు చెందని జాకుబ్ వోచిక్ జంటపై గెలిచింది. దీంతో కార్తీక్-బొగ్డాన్ జోడీకి 1,550 డాలర్లు ( 1.30 లక్ష రూపాయలు) ప్రైజ్ మనీ లభించింది. ఓవరాల్‌గా సాయి కార్తీక్ కెరీర్‌లో ఇది ఈ ఏడో డబుల్స్ టైటిల్ కాగా, ఈ ఏడాది తొలి డబుల్స్ టైటిల్ కావడం విశేషం. 24 ఏళ్ల కార్తీక్ 2023లో నాలుగు డబుల్స్ టైటిల్స్‌ను, 2022 లో రెండు డబుల్స్ టైటిల్స్‌ను సాధించాడు. ఈ ఏడాది కార్తీక్ మొత్తం 22 అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య టోర్నీల్లో పాల్గొన్నాడు. ఐదు టోర్నీల్లో డబుల్స్ విభాగంలో రన్నరప్‌గా నిలిచి, ఒక టోర్నమెంట్‌లో టైటిల్‌ను గెలిచాడు.

# కో-లొకేషన్ కేసులో సెబి నుంచి ఎన్ఎస్ఇకి ఊరట

**ముంబై, సెప్టెంబరు 15:** చాలా కాలం తర్వాత దేశీయ స్టాక్ ఎక్చేంజీ ఎన్ఎస్ఇకి మంచి రోజులు తిరిగి వచ్చాయని చెప్పుకోవచ్చు. ఇప్పటికే కోలొకేషన్ స్కామ్ కేసులో విచారణ ఎదుర్కొంటున్న విషయం విదితమే. వివరాల్లోకి వెళితే స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్‌కి పెద్ద ఉపశమనం అందించింది. చాలా కాలంగా దర్యాప్తులో ఉన్న కో-లొకేషన్ ఫెసిలిటీ కేసులో ఎన్ఎస్ఇతో పాటు దాని మాజీ ఉద్యోగుల్లో ఏడుగురిపై రెగ్యులేటరీ ఉల్లంఘనల ఆరోపణలను తగిన సాక్ష్యాధారాలు లేనందున సెబి తాజాగా కొట్టి వేసింది. రెగ్యులేటరీ తీసుకున్న తాచా చర్యలతో మాజీ ఎన్ఎస్ఇ ఎండిలు చిత్రా రామకృష్ణ, రవి నారాయణ్ ఉపశమనం పొందినవారిలో ఉన్నా రు. దీంతో పాటు ఆనంద్ సుబ్రమణియన్, రవీంద్ర ఆప్టే, ఉమేష్ జైన్, మహేశ్ సోపార్కర్, దేవిప్రసాద్ సింగ్‌పై ఉన్న అభియోగాలు నిరూ పితం కాకపోవడం వల్ల సెబి వారిని నిర్దోషులు గా తేల్చింది. సెబి తాజాగా తన 83 పేజీల ఆర్డర్‌లో కేసులో తగినంత మెటీరియల్, సాక్ష్యాలు లేకపోవడం వల్ల కుట్ర లేదా సెక్సస్ నిరూపించబడలేదని పేర్కొంది. 2021-2015 మధ్యకాలంలో ఎన్ఎస్ఇ ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్ లో ప్రిఫరెన్షియల్ యాక్సెస్ నుంచి కొంతమంది బ్రోకర్లు ప్రయోజనం పొందారనే విషయం వెలు గులోకి రావడంతో సెబి దర్యాప్తు మొదలుపెట్టిం ది. ఈ వివాదం ప్రయోజనం పొందారనే విష యం వెలుగులోకి రావడంతో సెబిదర్యాప్తు వెలు గులోకి వచ్చింది. ట్రేడింగ్ సిస్టమ్‌లోని లొసుగు లను గుర్తించడం ద్వారా ఈ వ్యక్తులు కొను గోలు లేదా అమ్మకం ఆర్డర్‌లు మిగిలిన మార్కెట్‌కంటే ముందుగానే గ్రహించే వారు. 2009 ఆగస్టులో స్టాక్‌బ్రోకర్లు కొంత రుసుము చెల్లించడం ద్వారా నేరుగా ఎన్ఎస్ఇ సర్వర్ పక్కనే తమ సర్వర్లను ఏర్పాటు చేసుకునేందుకు కోలొకేషన్ వెసులు బాటును తీసుకొచ్చిన తర్వాత ఇది జరిగింది. నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ తన ఐపిఒను




మార్కెట్లో ఫ్లోట్ చేయాలని ప్రయత్నిస్తున్న వేళ తాజాఉపశమనం లభించిందని తెలు స్తోంది. సమాచారం ప్రకారం గత నెల ఎన్ఎస్ఇ తన దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఐపిఒ ప్రక్రియను పునః ప్రారంభించింది.

దీని కోసం భారత మార్కెట్ రెగ్యులేటర్ అంటే సెబీకి నో అబ్జెక్షన్ కోసం ఎక్ఛేంజ్ మళ్లీ దరఖాస్తు చేసింది. భారతదేశపు అతిపెద్ద స్టాక్ ఎక్ఛేంజ్ ఎన్ఎస్ఇ జూన్‌త్రైమాసికంలో లాభం 39శాతం పెరిగింది.

# పెరిగిన బొగ్గు ఉత్పత్తి..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15:** ప్రస్తుత ఆర్థిక సంవత్స రంలో దేశంలో బొగ్గు ఉత్పత్తి గణనీ యంగా పెరిగినట్లు బొగ్గు మంత్రిత్వ శాఖ విడుదల చేసిన డేటాలో వెల్లడైంది. గణాంకాల ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ 12, 2024 నాటికి దేశం మొత్తం బొగ్గు ఉత్పత్తి తాత్కాలికంగా 411.62 మిలియన్ టన్నులకు చేరుకుంది. అంతకుముందు సంవత్సరం ఇదే కాలంలో ఉత్పత్తి 388.86 మిలిటన్ టన్నులు కాగా ఇప్పుడు 5.85 శాతం వృద్ధిని సాధించడం విశేషం. ప్రతికూలవాతావరణ పరిస్థితుల వల్ల మైనింగ్ కార్యకలాపాలకు తీవ్ర ఇబ్బందలు వచ్చినప్ప టికీ, వాటన్నింటిని అధిగమించి ఉత్పత్తి పెరిగిందని సంబంధిత వర్గాల అధికా రులు తెలిపారు. ముఖ్యంగా ఈ రంగం లో కోల్ ఇండియా లిమిటెడ్ ఈ వృద్ధికి కీలకంగాఉంది. దీనిఉత్పత్తి గతసంవత్సరం 302.53 మిలియన్ టన్నుల నుంచి 2.80 శాతం పెరిగి ప్రస్తుతం 311 మిలియన్ టన్ను లకు చేరుకుంది. మొత్తంగా బొగ్గు ఉత్పత్తి పెరగ డంతోపాటు, దానిపంపిణీ కూడా మెరుగ్గా ఉందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. బొగ్గు నిల్వలు కూడా గణనీయంగాపెరిగాయి. సెప్టెంబర్ 12 నాటికి బొగ్గు కంపెనీలు నిల్వచేసిన బొగ్గు 76.49 మిలియన్ టన్ను లకు పెరిగింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 49.07శాతం వృద్ధిని సూచిస్తుం ది. అదేవిధంగా దేశీయ బొగ్గు ఆధారిత థర్మల్ పవర్ ప్లాంట్లు 36.58 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలను నివేదించాయి.

## వాణిజ్యం

# ఆకాశానికి చేరనున్న వెండి ధర..



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15:** ప్రపంచ వ్యాప్తంగా గోల్డ్, సిల్వర్ విలువైన లోహాలుగా పరి గణిస్తారు. పైగా ద్రవ్యోల్బణం వంటి పరిస్థితుల్లో సంపద విలువను కాపాడు కునేందుకు లేదా హెడ్జ్ చేసేందుకు బంగారాన్ని దశాబ్దాలుగా ప్రపంచం వినియోగిస్తోంది. రానున్న కాలంలో గోల్డ్ ధరల కంటే వెండి మరింత దూకు డును ప్రదర్శించనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం గ్రాముకు వెండి ధర దాదాపు రూ.95 వద్ద కొనసాగు తోంది. అతి త్వరలోనే వెండి ధర కేజీకి రూ.లక్ష మార్కును చేరుకునేందుకు దూకుడుగా కొనసాగుతోంది. గడ చిన నెల కిందట వెండి అమాం తం భారతదేశంలో లక్షమార్కును దాటి కొనుగోలుదారుల ఆశలపై నీళ్లు జల్లిన విషయం విదితమే. అయితే ప్రస్తుతం కొనసాగుతున్న గోల్డ్, వెండి ర్యాలీ మళ్లీ అలాంటి పరిస్థితులను తిరిగి తీసుకురానుందని నిపుణులు చెబుతున్నారు. ఇదే క్రమంలో 22 క్యారెట్ల గ్రాము బంగారం ధర రూ.6865గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ గ్రాము ధర రూ.7489గా కొనసాగుతున్నాయి. వాస్తవానికి అనూహ్యంగా వెండి ధరలు గడచిన కొన్ని నెలలు గా భారీగా పెరుగుతున్నాయి. దీనికి దారితీస్తున్న కారణాలు గమనిస్తే, ఆధునిక ఎలక్ట్రానిక్స్, సోలార్ ప్యానెల్స్ తయారీ, నీటి శుద్ధి వ్యవస్థలలో వెండి ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. దీనికి తోడు అంతర్జా తీయంగానూ వెండికి డిమాండ్ పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. వెండికి ప్రపంచ పారిశ్రామిక డిమాండ్ 2033 నాటికి 46శాతం పెరుగుతుందని సిల్వర్ ఇన్‌స్టిట్యూట్ పేర్కొంది. అలాగే స్టాక్‌లో ఉన్న వెండి మొత్తం తక్కువగా ఉందని చెప్పారు. భూమిపై బంగారం కంటే వెండి నిక్షేపాలు అధికంగా ఉన్నందున పారిశ్రామిక డిమాండ్ పెరుగుతోంది. రాబోయే సంవత్సరాల్లో వెండి ధర గణనీయంగా పెరుగుతుందని అంటున్నారు.

Government of India
IFSCA

ఒకే సింగిల్ క్లిక్‌తో వినూత్న చోదక ఆవిష్కరణ:
GIFT IFSCకి IFSCA యొక్క IT గేట్‌వే



అంతర్జాతీయ ఆర్థిక సేవల కేంద్రాల అథారిటీ (IFSCA)
దాని సంబంధిత ఏకగవాక్ష IT విధాన ఆవిష్కరణను
సగర్వంగా ప్రకటిస్తోంది.
GIFT IFSC సులభతర వ్యాపార ఉజ్వల దిశలో ముందడుగు వేస్తోంది.



ఈ చారిత్రాత్మక శుభ సందర్భ వేడుక
శ్రీ నరేంద్రమోడీ
గౌ॥ భారత ప్రధాని సమక్షంలో
16 సెప్టెంబరు 2024న మధ్యాహ్నం 3.30 గంటలకు GMDC గ్రౌండ్, అహ్మదాబాద్, గుజరాత్‌లో ఆవిష్కరింపబడుతుంది.
ఘనమైన వీరి సమక్షంలో
భూపేంద్ర పటేల్
గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రి

ఏగవాక్ష IT విధాన ప్రధాన ప్రయోజనాలు:
- సులభతర వ్యాపార నిర్వహణ: ఒకే వేదికపై అనుమతులు, రిజిస్ట్రేషన్‌లు మరియు ఇచ్ఛా సంకల్పానికి సరళీకృత విధానాలు.
- సామర్థ్యం పెంపుదల: డిజిటైజేషన్ ద్వారా పారదర్శక కార్యకలాపాల అమలు మరియు త్వరిత సమయ పద్ధతులు.
- ప్రపంచ స్థాయి పోటీ ప్రవృత్తి: భారత్‌ను ప్రపంచ స్థాయిలో అగ్రగణ్య ఆర్థిక ప్రగతి కేంద్రంగా మరింత పటిష్ట పరిచే విధంగా ఏకీకృత సమగ్రతా విధానం.
- పెట్టుబడులకు సమృద్ధి ప్రోత్సాహం: ఆర్థిక సంస్థలు, స్టార్టప్‌లు మరియు అంతర్జాతీయ కంపెనీలకు పర్యావరణాభివృద్ధి.

CBC 15228/15/0007/2425
దర్శించండి : www.ifsca.go.vin
ప్రత్యక్ష ఈవెంట్‌ను ఇక్కడ చూడండి: DD NEWS

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.